

GOVERNMENT OF TAMIL NADU

నాలుగవ తరగతి

STANDARD IV

తెలుగు వాచకం

TELUGU READER

Department of School Education

Untouchability is Inhuman and a Crime

4th_Telungu_Reader_Index.indd 1 7/16/2019 4:58:57 PM

Government of Tamil Nadu

First Edition - 2019

Reprint - 2020, 2021, 2022, 2023, 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational Research and Training

© SCERT 2019

Printing & Publishing

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in

4th_Telungu_Reader_Index.indd 2 7/16/2019 4:58:57 PM

జాతీయ గీతం

జన గణ మన అధినాయక జయహే
భారత భాగ్య విధాతా
పంజాబ సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగ
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధి తరంగ.
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవ జయ గాథా
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా
జయహే జయహే జయహే
జయ జయ జయ జయహే !

– రవీంద్రనాథ్ ఠాగూర్.

జాతీయ గీతం – భావం

ప్రజల హృదయాలను పరిపాలించే భారతదేశ భాగ్యవిధాత అయిన నీకు జయం కలుగుతుంది. నీ శుభనామం పంజాబు, సింధు, గుజరాత్, మహారాష్ట్ర, ద్రావిడ, ఉత్కళ, బెంగాలు మొదలైన దేశప్రజల మనస్సులను ఉప్పొంగ చేస్తుంది.

వింధ్య, హిమాలయ పర్వతాలలో ప్రతిధ్వనిస్తోంది. యమునా, గంగా నదుల ప్రవాహంలో లీనమైంది.

నీ ఆశీర్వాదం కోసం నిన్ను కీర్తిస్తూ గానం చేస్తున్నారు. భారతదేశ భాగ్య విధాత అయిన నీకు జయం కలుగుతుంది.

నీకు జయం కలుగుగాక! జయం కలుగుగాక! జయం కలుగుగాక!



మా తెలుగు తల్లి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి ॥ మా తెలుగు తల్లికి ॥

గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి ॥ మా తెలుగు తల్లికి ॥

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచి ఉండేదాక ॥ మా తెలుగు తల్లికి ॥

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

– శంకరంబాడి సుందరాచారి

4th_Telungu_Reader_Index.indd 4 7/16/2019 4:58:58 PM

తమిళ్ తాయ్ వాళ్తు

నీరారుం కడలుడుత్త నిలమడందై కెళిలొళుగుం
సీరారుం వదనమెన త్తిగళ్ భరత ఖండమిదిల్
తెక్కణముమ్ అదిర్సిరంద ద్రావిడనల్ తిరునాడుమ్
తక్కసిరు పిరైనుదలమ్ దరిత్తనరుమ్ తిలగముమే
అత్తిలగ వాసనైపోల్ అనైత్తులగమ్ ఇన్బముర
ఎత్తిసైయుమ్ పుగళ్మనక్క ఇరుంద పెరుం తమిళణంగే!
తమిళణంగే!
ఉన్ సీరిళమై త్తిరం వియందు సెయల్ మరందు వాళ్త్తుదుమే!
వాళ్త్తుదుమే!
వాళ్త్తుదుమే!

– మనోన్మణియం. పె. సుందరం పిళ్ళై.



తమిళ్ తాయ్ వాళ్తు భావం

నీలాల కడలి మధ్య భరత ఖండమనే మహిళ ఉంది. ఆమె అతి సుందర వదన.
ఆ తల్లినొసట తీర్చిదిద్దిన కస్తూరి తిలకంలా ఉంది ద్రావిడనాడు.
ఆమె కమ్మని వలపు, తియ్యదనం, లేప్రాయం, ధీరత్వం తమిళ భాష.
అది సర్వదిశలావ్యాపించి ఉంది. అది నిత్యనూతనం, ప్రఖ్యాతం. ఆమెకు సర్వదా
విజయోస్తు! విజయోస్తు! విజయోస్తు!

కీ॥శే॥ ఆచార్య దేవెళ్ళ చిన్నికృష్ణయ్య

4th_Telungu_Reader_Index.indd 5 7/16/2019 4:58:58 PM

ముందుమాట

విద్య జ్ఞాన సముపార్జన మార్గం మాత్రమే కాదు, భవిష్యత్ జీవితానికి పునాదిని ఏర్పరచే కలల సౌధం కూడా. అలాగే పాఠ్యపుస్తకం అనేది విద్యార్థుల చేతులలో ఉండే దారి చూపే కరదీపిక మాత్రమే కాదు, తరువాతి తరాల విద్యార్థుల ఆలోచనా విధానాన్ని రూపొందించే సామర్థ్యం కలిగినది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, విద్యార్థుల రంగుల కలలను రంగరించి ఒక చిత్రలేఖనంగా చిత్రించి ఉన్నాం. దాంతో పాటు కింద ఇవ్వబడిన ఉద్దేశ్యాలను సాధించడానికి ఎంతో ప్రయత్నం చేశాం.

- అభ్యసనాన్ని కంఠస్థ దిశ నుండి మరల్చి ఉత్పాదన బాటలో పయనింపజేయడం.
- తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, చారిత్రక పునాదులు, సాహిత్యం, కళలు మొదలైన అంశాల మీద విద్యార్థులకు అవగాహన కల్పించి, అభివృద్ధిని పెంపొందించటం.
- ఆత్మవిశ్వాసంతో సాంకేతిక నైపుణ్యాల సాయంతో విద్యార్థులు నవీన ప్రపంచంలో విజయవంతంగా అభ్యసించడాన్ని నిర్ధారణచేయడం.
- జ్ఞాన సముపార్జన కేవలం పుస్తక జ్ఞానంగా మాత్రమే కాక, నిజమైన జ్ఞానాన్ని పొందే సాధనంగా పుస్తకాలు ఉపయోగపడాలి.
- ఓటమి భయాన్ని, మానసిక ఒత్తిడిని కలిగించే పరీక్షలను రూపుమాపి, అభ్యసన తియ్యదనాన్ని విద్యార్థులకు అందించడం.

పాఠ్యపుస్తకపు నూతన రూపురేఖలు, అందమైన భావాలు మరియు పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా సరికొత్త పలు నూతన పద్ధతులను అవలంభించిన ఈ నూతన పాఠ్యపుస్తకం మీ చేతులలో కదులాడుతున్నప్పుడు, గర్వం ఉప్పొంగి ఒక నవీన ప్రపంచంలో మీరు ప్రవేశిస్తారని నమ్ముతున్నాం.

4th_Telungu_Reader_Index.indd 6 7/16/2019 4:58:58 PM

విషయ సూచిక

విభాగం	పాఠ్యాంశం	పుట
1.	దేశమాత	1
2.	భూలోక కల్పతరువు – తాటి చెట్టు (సంభాషణ)	9
3.	మనిషిలో దేవుడు	16
4.	ఏమవుతుందో...	19
5.	సహకారం	22
6.	త్రిలింగాలు	30
7.	చిన్ని కృష్ణుడు	39
8.	పొడుపు కథలు	42
9.	తెలివైన గాడిద	45
10.	పల్లె చిత్రం	52
11.	శ్రీకృష్ణదేవరాయలు	61
12.	పడవలు చేద్దాం	65
13.	డా. బి.ఆర్. అంబేద్కర్	67



4th_Telungu_Reader_Index.indd 7 7/16/2019 4:58:58 PM

విషయ సూచిక

విభాగం	పాఠ్యాంశం	పుట
14.	మారిన అలవాటు	74
15.	రైతు తెలివి	83
16.	మతిమరుపు ఈగ	86
17.	ఆణిముత్యాలు	89
18.	పారిపోయిన గిన్నెలు	95
19.	బొమ్మ గుర్రం	102
20.	రంజాన్	107
21.	మా ఆటలు	109
22.	మాటల ప్రయాణం	116
23.	బాల తిమ్మరుసు	126
24.	వింతలోకం	130



4th_Telungu_Reader_Index.indd 8 7/16/2019 4:58:58 PM

1 దేశమాత

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి



1. చిత్రంలోని పిల్లలు ఏమి చేస్తున్నారు?

2. పాఠంలోని బొమ్మలు చూడండి. బొమ్మల గురించి మాట్లాడండి.

3. పాఠం చదవండి. అర్థం కాని పదాల కింద గీత గీయండి.

4th Telugu Reader Combined Book.indd 1 7/15/2019 8:31:03 PM





1. తేనెల తేటల మాటలతో
   మన దేశమాతనే కొలిచెదమా
   భావం భాగ్యం కూర్చుకొని
   సుఖజీవనయానం చేయుదమా.

॥ తేనెల ॥



2. సాగర మేఖల చుట్టుకొని
   సురగంగ చీరగా మలచుకొని
   గీతాగానం పాడుకొని
   మన దేవికి ఇవ్వాలి హారతులు

॥ తేనెల ॥

3. ఎందరో వీరుల త్యాగఫలం
   మన నేటి స్వేచ్ఛకే మూలబలం
   వారందరినీ తలచుకొని మన
   మానస వీధిని నిలుపుకొని

॥ తేనెల ॥

4th Telugu Reader Combined Book.indd 2 7/15/2019 8:31:04 PM

భావాలు

1) తియ్యని తేనెలాంటి మంచి మాటలతో మన దేశమాతను ప్రార్థన చేద్దాం (ప్రార్థిద్దాం). మంచి ప్రవర్తనతో అందరికీ ఉపకారం చేసే అదృష్టాన్ని పొంది ఆనందంగా జీవిద్దాం.

2. విశాలమైన సాగరాలను (సముద్రాలను) వడ్డాణంగా ధరించి, స్వర్గం నుంచి భూమికి దిగిన ఆకాశ గంగను చీరగా చుట్టుకొని, పవిత్రమైన భగవద్గీతను పాడుతున్న (ఆలపిస్తున్న) మన భరతమాతకు హారతులివ్వాలి.

3. ఎందరో వీరులు పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన ఫలితంగా ఈ రోజు మనం స్వతంత్ర భారతదేశంలో స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. ఆ త్యాగమూర్తులు అందరినీ మర్చిపోకూడదు. వారిని, వారి త్యాగాన్ని ఎప్పటికి మనం గుర్తుంచుకోవాలి.



అభ్యాస వేదిక

I వినండి- ఆలోచించి చెప్పండి



అ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

ఆ) గేయ కథను సొంతమాటల్లో చెప్పండి.

II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



అ) గేయంలో కింది పదాలను చదవండి. ఇలాంటి ప్రాస పదాలను మరికొన్నింటిని గుర్తించి రాయండి.

భావం భాగ్యం	చుట్టుకొని మలచుకొని			

ఆ) కింది వాక్యాలు తారుమారైనాయి. గేయం చదివి సరిచేసి రాయండి.

4th Telugu Reader Combined Book.indd 3 7/15/2019 8:31:04 PM

గీతా గానం పాడుకొని

సాగర మేఖల చుట్టుకొని

మన దేవికి ఇవ్వాలి హారతులు

సురగంగ చీరగా మలచుకొని

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. మాత	=	తల్లి
2. భాగ్యం	=	అదృష్టం
3. కొలిచెదం	=	ప్రార్థన చేద్దాం
4. జీవన యానం	=	జీవితమనే ప్రయాణం
5. సురగంగ	=	దేవలోకంలో ప్రవహించే గంగా నది
6. తేట	=	నిర్మలమైనది

ఆ) వ్యతిరేక పదాలు

1. భాగ్యం	×	అభాగ్యం
2. ఎందరు	×	కొందరు
3. సుఖం	×	దుఃఖం
4. మాత	×	పిత

ఇ) జతపరచండి:

1. భావం భాగ్యం	–	మూలధనం
2. మన దేవికి	–	కొలిచెదమా
3. ఎందరో వీరుల	–	త్యాగ ఫలం
4. దేశమాత	–	కూర్చుకొని
5. మన నేటి స్వేచ్ఛకే	–	ఇవ్వాలి హారతులు

4th Telugu Reader Combined Book.indd 4 7/15/2019 8:31:04 PM

IV కింది పదాలను చదవండి – సొంత మాటల్లో రాయండి

1. దేశమాత : ----------
2. సుఖ జీవనం : ----------
3. భాగ్యం : ----------
4. తేనెమాటలు : ----------
5. సురగంగ : ----------

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. దేశమాతను ఎలా ప్రార్థన చేయాలి?

   జ: ----------

2. భరతమాతకు ఏ విధంగా హారతులివ్వాలి? ఎందుకు?

   జ: ----------

3. భారతదేశంలో మనం ఎవరి వలన స్వేచ్ఛగా జీవించ గలుగుతున్నాం?

   జ: ----------

4. మనం ఎవరిని మరిచిపోకూడదు?

   జ: ----------

4th Telugu Reader Combined Book.indd 5 7/15/2019 8:31:04 PM

VI భాషను గురించి తెలుసుకుందాం.



అ) కింది విషయాన్ని చదవండి.

లక్ష్మి, రాజు, శ్రావణి, నరేంద్ర, ఆకాష్, రాధిక అందరూ హైదరాబాద్లో జరిగే బాలల మెళాకు వచ్చారు. వీరు నల్గొండ , గుంటూరు, హోసూరు, తిరుత్తణి, చెన్నై, కాకినాడ ఇలా రకరకాల ప్రాంతాల నుంచి వచ్చారు. అందరూ వాళ్ళ ఊళ్ళ నుంచి వచ్చేటప్పుడు రకరకాల పండ్లు తెచ్చారు. ఒకరేమో అరటి, ఆపిల్, మరొకరు బత్తాయి, సపోటా అలా ఒక్కొక్కరు ఒక్కొక్క రకం పండు తెచ్చారు. అందరూ కలసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

పై పేరాలో గీత గీసిన పదాలను గుర్తించండి. వాటిలో వ్యక్తుల పేర్లు, ఊళ్ళ పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇలా పేర్లను తెలిపే వాటిని "నామవాచకాలు" అంటారు.

ఆ) కింది వాక్యాలలోని నామవాచక పదాల కింద గీత గీయండి.

1. గోపి హైదరాబాదుకు వెళ్ళాడు.
2. కుక్క విశ్వాసం గల జంతువు.
3. గీత, రాధ, దేవిక సినిమాకు వెళ్ళారు.
4. గోదావరి నది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లలో ప్రవహిస్తుంది.
5. సీత అందమైన అమ్మాయి.
6. రమణయ్య చెరుకు పంటను పండించాడు.

VII ప్రణాళికా పని:



దేశభక్తి గీతాలను సేకరించండి.

4th Telugu Reader Combined Book.indd 6 7/15/2019 8:31:05 PM

VIII

నేనివి చేయగలనా?

1. గేయాన్ని రాగ, భావయుక్తంగా పాడగలను. (ఔను/కాదు)
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయాన్ని గురించి సొంతమాటల్లో చెప్పగలను. (ఔను/కాదు)
3. గేయ సారాంశాన్ని సొంత మాటల్లో రాయగలను. (ఔను/కాదు)
4. ఆధారాలతో గేయాన్ని పొడిగించి రాయగలను. (ఔను/కాదు)

తెలుసుకుందాం



మన భారతదేశాన్ని బ్రిటీషు వారు దాదాపు రెండు వందల సంవత్సరాలు పరిపాలించారు. ఎందరో స్వాతంత్ర్య వీరులు పోరాట ఫలితంగా మనకు 1947 ఆగష్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం లభించింది. నాటి నుండి ఆగష్టు 15ను స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

4th Telugu Reader Combined Book.indd 7 7/15/2019 8:31:05 PM

చిత్రం చూడండి రంగులు నేయండి.



4th Telugu Reader Combined Book.indd 8 7/15/2019 8:31:05 PM

2 భూలోక కల్పతరువు – తాటిచెట్టు

(సంభాషణ)

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి



1. తాటిపండ్లను ఎప్పుడైనా తిన్నారా?

2. తాళపత్ర గ్రంథాలను ఎప్పుడైనా చూశారా?

3. పూరి గుడిసెలను ఎలా కట్టుకుంటారో తెలుసా?

4th Telugu Reader Combined Book.indd 9 7/15/2019 8:31:06 PM

రావులపాలెం గ్రామంలో ఉన్న తాతయ్య రాఘవరావును చూడడానికి వచ్చాడు రామేశ్వర్. తాతా మనవులిద్దరు కలిసి వారి మామిడి తోటకు నడిచి వెళుతుంటారు. దారిలో చాలా తాటిచెట్లు కనిపిస్తాయి. రామేశ్వర్ చాలా పొడుగ్గా ఉన్న ఆ తాటిచెట్లను ఆశ్చర్యంతో చూస్తూ తాతయ్యను చాలా సందేహాలను అడుగుతాడు. మరి వాళ్ళిద్దరు ఏం మాట్లాడుకుంటున్నారో మనం తెలుసుకుందామా?

రామేశ్వర్: తాతయ్యా! ఈ చెట్లు ఎంత పొడుగ్గా పెరిగాయో కదా! వీటి పేరేమిటి తాతయ్యా?

తాతయ్య: ఈ చెట్టును తాటిచెట్టని అంటారు నాయనా!

రామేశ్వర్: అలాగా తాతయ్యా! ఈ చెట్టు ఆకులు చాలా విచిత్రంగా ఉన్నాయి. ..... చెట్టేమో చాలా పొడవుగా ఉంది, కాని ఆకులు మాత్రం కొంచెమే ఉన్నాయి ఎందుకని? ఈ చెట్టును గురించి తెలుసుకోవాలని ఉంది తాతయ్యా! నాకు చెప్పవా?

తాతయ్య: తప్పకుండా చెప్తాను బాబు! తాటిచెట్టుకు పుట్టినిల్లు మన భారతదేశం. తాటిచెట్టు దాదాపు 20 – 30 మీటర్ల ఎత్తు పెరుగుతుంది. ఈ చెట్టు ఆకులు ఎలా ఉన్నాయో చూడు!





రామేశ్వర్: అవును తాతయ్యా! వెడల్పుగా ఉన్నాయి. మడతలుమడతలుగా భలే ఉన్నాయి...!

తాతయ్య: నువ్వు చెప్పింది కరెక్టే... ఈ చెట్టు ఆకు వెడల్పుగా విసనకర్రలా ఉంటుంది. ఆకులో 60–100 మడతలు (విభాగాలు) ఉంటాయి. ఈ చెట్టు ఆకులు గుడిసెలు వేసుకోవడానికి, పందిళ్ళు వేయడానికి, చాపలు, బుట్టలు, సంచులు, విసనకర్రలు, టోపీలు, బొమ్మలు, గొడుగులు తయారుచేసుకోవడానికి ఉపయోగపడతాయి. పూర్వకాలంలో కాగితాలు ఉండేవి కావు. రామాయణ, మహాభారత కథలన్నీ ఈ తాటి ఆకుల మీదే రాసేవారు.

4th Telugu Reader Combined Book.indd 10 7/15/2019 8:31:06 PM





రామేశ్వర్: అలాగా తాతయ్య...! ఒక్క తాటి ఆకులతోనే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా?.. మరి ఈ తాటిచెట్టు కాండం దేనికైనా పనికొస్తుందా?

తాతయ్య: చాలా వాటికి పనికొస్తుంది రామేశ్వర్. తాటిచెట్టు కాండం గట్టిగా ఉండి ఇల్లు కట్టుకోవడానికి దూలాలుగా, స్తంభాలుగా ఉపయోగపడతాయి. తాటి మానును కాలువల మీద అడ్డంగా వేసి వంతెనగా ఉపయోగిస్తారు.

రామేశ్వర్: అలాగా! అరె అటు చూడు తాతయ్యా! తాటిచెట్టు నుంచి ఒక కాయ పడింది. దీన్ని తినొచ్చా?









4th Telugu Reader Combined Book.indd 11 7/15/2019 8:31:07 PM

తాతయ్య: తప్పకుండా తినొచ్చు బాబు! తాటికాయల్లో ముంజలు చాలా బాగుంటాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఎండాకాలంలో వీటిని తినడం వలన శరీరానికి కావలసిన మినరల్స్, విటమిన్స్ చక్కెరలు సమంగా లభిస్తాయి. వివిధ రకాల ట్యూమర్లు, క్యాన్సర్ కణాల అభివృద్ధిని నిరోధిస్తాయి.



రామేశ్వర్: నాకు తాటిముంజలు తినాలనుంది తాతయ్య! కొనిపెట్టవా!

తాతయ్య: తప్పకుండా కొనిపెడతాను. తాటిముంజలతో పాటు తాటిపండు కూడా చాలా బాగుంటుంది. అంతేకాదు తాటిబెల్లం, తాటికలకండ కూడా తయారు చేస్తారు. చాలా రుచిగా ఉంటాయి.

రామేశ్వర్: తాటిచెట్టు వలన మనకు ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా తాతయ్యా!

తాతయ్య: అవును నాయనా! తాటిచెట్టు ప్రయోజనాలను మరికొన్నింటిని చెబుతాను విను. తాటిచెట్టుకు పువ్వులు పడవ ఆకారంలో పూస్తాయి. ఈ పూల రెమ్మలు తియ్యటి రుచికరమైన రసంతో నిండి ఉంటాయి.ఈ రెమ్మలకు చివర గాటు పెడితే రసం కారుతుంది. ఈ రసాన్ని కుండలలో నింపి, పులియబెడితే కల్లు తయారవుతుంది. పులియబెట్టన తాజా రసాన్ని 'నీరా' అంటారు. దీనిని ఉదయాన్నే తాగితే ఒంటికి మంచిదంటారు. తాటికల్లుతో 'వెనిగర్' ని కూడా తయారు చేస్తారు. 'కోలి' తెగవారు చిన్న తాటిమొక్కలను 'కూర' చేసుకుని తింటారు.

రామేశ్వర్: తాటిచెట్టు గురించి వింటుంటె భలేగా ఉంది తాతయ్యా! నాకూ తాటిచెట్టు పెంచాలని ఉంది!!

తాతయ్య: తప్పకుండా తాటిచెట్టును అందరూ పెంచాలి. ఈ చెట్టుకు నీరు ఎక్కువ అవసరం లేదు. అవి వర్షాకాలంలో లభించే నీటిని వేర్లలో నిలవ ఉంచుకుంటాయి. అంతేకాకుండా భూగర్భ జలాలు పెరగడానికి కూడా తాటిచెట్లు ఎక్కువ ఉపయోగపడతాయి. ఇంకా ఈ తాటిచెట్లు తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను కూడా తట్టుకొని నిలబడగలవు.

రామేశ్వర్ : అబ్బ ... సన్నగా పొడుగ్గా ఉండే ఒక్క తాటి చెట్టు వల్ల ఇన్ని ప్రయోజనాలా తాతయ్యా!

4th Telugu Reader Combined Book.indd 12 7/15/2019 8:31:07 PM

తాతయ్య: అవును నాయనా! అందుకే తాటిచెట్టును "భూలోక కల్పవృక్షం" అని అన్నారు. ఒక తాటిచెట్టు నాటితే చాలు ఎన్ని లాభాలు పొందవచ్చో చూశావా! సరే .. పద మన తోట వచ్చేసింది. లోపలికి వెళ్దాం.

రామేశ్వర్: సరే తాతయ్య!



అభ్యాస వేదిక



I వినండి- ఆలోచించి చెప్పండి

అ. తాటిచెట్టు గురించి మీ అభిప్రాయం ఏమిటి?

ఆ. మీ గ్రామంలో ఎన్ని తాటిచెట్లు ఉన్నాయి? ఎప్పుడైనా లెక్క పెట్టారా?

II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



అ) పాఠాన్ని చదవండి. కింది ఖాళీలను పూరించండి.

1. తాటిచెట్టుకు పుట్టినిల్లు మన ----------
2. తాటిచెట్టు దాదాపు ---------- ఎత్తు పెరుగుతుంది.
3. రామాయణ, మహాభారత కథలన్నీ ------ రాసేవారు.
4. పులియపెట్టిన తాజా రసాన్ని ---------- అంటారు.
5. తాటిచెట్టును ---------- వృక్షమని అన్నారు.

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. కాండం = చెట్టు మధ్య భాగం
2. భూగర్భ జలాలు = భూమి అడుగున ఉండే నీరు
3. ప్రయోజనం = ఉపయోగం

4th Telugu Reader Combined Book.indd 13 7/15/2019 8:31:07 PM

ఆ) వ్యతిరేక పదాలు

1. పండు × కాయ
2. అవసరం × అనవసరం
3. ప్రయోజనం × నిష్ప్రయోజనం
4. పూర్వకాలం × ఆధునిక కాలం
5. పుట్టినిల్లు × మెట్టినిల్లు

ఆ) జతపరచండి:

1. తాటిచెట్టు ఆకు – మినరల్స్, విటమిన్స్
2. తాటిచెట్టు కాండం – వెనిగర్
3. తాటికల్లు – తాటి పువ్వులోని రసం
4. తాటిముంజలు – విసనకర్ర
5. తాటిపువ్వుల రెమ్మలు – దూలాలు, స్తంభాలు.

IV భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యాలను చదవండి, గీత గీసిన పదాలను చూడండి.

ఉదా: – లక్ష్మి తెలివైన బాలిక. ఆమె రోజూ కథల పుస్తకాలు చదువుతుంది.

మొదటి వాక్యంలో 'లక్ష్మి' నామవాచక పదం కదా! రెండవ వాక్యంలో 'ఆమె' అనే పదాన్ని లక్ష్మికి బదులుగా వాడారు. ఇలా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను "సర్వనామాలు" అంటారు.

ఆ) కింది వాక్యాలలో సర్వనామాలను గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

1. చిత్ర చక్కగా పాడుతుంది. ఆమె రోజు ఉదయం అభ్యాసం చేస్తుంది.
2. రామయ్య పొలంలో పని చేస్తున్నాడు. అతడు పొలం నుండి సాయంత్రం ఇంటికి వస్తాడు.
3. పిల్లి పాలు తాగుతుంది. అది రోజూ పాల కోసం వంటింట్లోకి వస్తుంది.
4. వేణు, కిషోర్ స్నేహితులు. వాళ్ళు కలిసిమెలిసి ఉంటారు.
5. చెన్నై మహానగరం. అక్కడ విశాలమైన రోడ్లు, భవనాలు ఉన్నాయి.

4th Telugu Reader Combined Book.indd 14 7/15/2019 8:31:07 PM

V ప్రణాళికా పని:



1. కొబ్బరిచెట్టు బొమ్మను వేసి దాని ప్రయోజనాలను తెలపండి.

VI నేనివి చేయగలనా?

1. నేను కూడా మా ఇంట్లో చెట్లను పెంచుతాను. (ఔను/ కాదు)
2. మా గ్రామంలో ఉన్న తాటిచెట్లను లెక్క పెడతాను. (ఔను/కాదు)
3. తాటిచెట్టు ప్రయోజనాలను అందరికీ చెప్పగలను. (ఔను/ కాదు)

తెలుసుకుందాం



కల్పవృక్షం

దేవతలు రాక్షసులు అమృతం కోసం సముద్రాన్ని చిలికినపుడు అమృతంతో పాటు పుట్టింది కల్పవృక్షం. కల్పవృక్షం అంటే మనం ఏ కోరిక కోరుకున్నా తీర్చే చెట్టు. ఇది దేవలోకంలో ఉంది.



4th Telugu Reader Combined Book.indd 15 7/15/2019 8:31:08 PM

3 మనిషిలో దేవుడు

కావేరీనది ఉరకలేస్తూ ప్రవహిస్తూవుంది. జోరుగాలి వల్ల ప్రవాహం ఉధృతంగావుంది. ఒక పండితుడు తప్పనిసరి పరిస్థితుల్లో అవతలి ఒడ్డుకు వెళ్ళాల్సి వచ్చింది. కాని అక్కడ ఒక చిన్న పడవ తప్ప మరేమీలేదు. ఆ పడవ నడిపేవాడి దగ్గరకి వెళ్ళి, నన్ను అవతలి ఒడ్డుకు చేరవేయగలవా? అని అడిగాడు పండితుడు. సరేనన్నాడు అతడు. పడవలో కూర్చున్నాడు పండితుడు. గడతో పడవును ముందుకు కదిల్చాడు పడవవాడు. పడవ ముందుకు సాగింది. కాసేపయ్యాక పడవవాడిని పలకరించాడు పండితుడు.

పండితుడు : నీ పేరేమి ... ?

పడవవాడు : రంగయ్య ... బాబు

పండితుడు : పెళ్లైందా?

రంగయ్య : కాలేదండి

పండితుడు : వేదశాస్త్రాలేమైనా చదువుతావా?

రంగయ్య : లేదండయ్య!

పండితుడు : పోనీ సంస్కృతమైనా నేర్చుకొన్నావా?

రంగయ్య : ఊహూ! రాదండి

పండితుడు : కనీసం చదవనైనా చదువుకొన్నావా?

రంగయ్య : లేదండి!

"ఏమిటోయ్ రంగయ్య, ఏది అడిగిననూ రాదు, లేదు, కాదు అంటున్నావు" అనగా నీకు ఏమీ తెలియదని అర్థం. అంటె 'ఈ పాటికే నీ సగం జీవితం వ్యర్థమైంది', ఇకపై

4th Telugu Reader Combined Book.indd 16 7/15/2019 8:31:08 PM



ఏమి తెలుసుకోగలవు. నన్ను చూడు, నేను సకల శాస్త్రాలు, వేదాలు ఎరుగుదును అని పకపక నవ్వాడు పండితుడు. రంగయ్యకు మనస్సు చివుక్కుమంది.

ఇంతలో గాలి మరింత జోరుగా వీచసాగి, పడవ అటూ ఇటూ ఊగసాగింది. పండితుడికి భయం వేసింది. ఒరే రంగయ్యా! పడవ నీటిలో మునిగిపోవునని భయంగా ఉంది. నీవేమిటి నిర్భీతితో ఉంటివి, నీకు భయం కలుగుట లేదా ... ? అన్నాడు పండితుడు. నవ్వుతూ లేదన్నాడు రంగయ్య. ఇంతలో హోరు గాలికి అలలు ఉధృతమై వర్షం కూడా తోడయ్యింది. పడవకు చిల్లు కూడా పడింది. రంగయ్య మాత్రం తాపీగా గడవేస్తున్నాడు. మరింత భయంతో వణికిపోయిన పండితుడు, "అయ్యా రంగయ్య! పడవకు చిల్లు పడింది, పైగా వర్షం, నాకు ఒడలు కంపించుచున్నది. నీవు మాత్రం నిర్భయుడవై వున్నావు కదయ్యా! పడవను వేగంగా నడుపుము" అన్నాడు. చిల్లు గుండా పడవలోకి నీరు ఎక్కువగా రావడం వల్ల పడవ మెల్లగా నీటిలో మునగసాగింది. "అయ్యా! పండితుడా! మీరు వేదాలు, శాస్త్రాలు ఇంకా ఎన్నో నేర్చుకున్నారు, కాని ఈత నేర్చుకోలేదా మరి" అని అడిగాడు. గజగజ వణికిపోతూ, లేదురా అన్నాడు పండితుడు.

నేల మీద ఎన్ని నేర్చుకొని ఏం లాభం నీటిలో ఉండి ఈతరానప్పుడు. ఏమి రాక నాకు సగం జీవితమే వృథా అయ్యింది, కాని అన్నీ వచ్చినా ఈతరాక మీకు మొత్తం జీవితమే నాశనమవబోతుంది అన్నాడు రంగయ్య. సగానికి పైగా నీటమునిగిన పడవలోంచి నదిలోకి దూకుతూ. పడవ మరింత నీటి మునిగింది. నీటిలో పడి ఈతరాక ప్రాణభయంతో అరుస్తూ ఒరే రంగయ్యా! నా జీవితము నీటిలో కలిసిపోతుంది. దయచేసి నన్ను ఆదుకొను అంటూ

4th Telugu Reader Combined Book.indd 17 7/15/2019 8:31:09 PM

ఏడ్చాడు పండితుడు. తనను నొప్పించినా, హేళనగా మాట్లాడినా పండితుడి పరిస్థితి చూసి జాలివేసింది రంగయ్యకు. ఎవ్వరిదైనా ప్రాణమే కదా! అనుకున్నాడు. వెంటనే నీటిలో మునిగిపోతున్న పండితుడిని పట్టుకొని ఈదుకుంటూ ఒడ్డుకు చేర్చాడు. మనిషిలో దేవుడు ఉంటాడని నిరూపించాడు.

కృతజ్ఞతతో "ప్రాణదాతా నమో నమః" అంటూ చేతులు జోడించాడు పండితుడు.



అభ్యాస వేదిక

I కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1. పండితుడు ఎక్కడికి వెళ్ళాల్సి వచ్చింది?
2. రంగయ్య దేనితో పడవను ముందుకు కదిల్చాడు?
3. ముందుగా ఎవరు ఎవరిని పలకరించారు?
4. ఈ కథలోని పాత్రలు ఏవి?

చిత్రం చూడండి రంగులు వేయండి.



4th Telugu Reader Combined Book.indd 18 7/15/2019 8:31:10 PM

4

చదవండి – ఆలోచించండి

ఏమవుతుందో...



4th Telugu Reader Combined Book.indd 19 7/15/2019 8:31:11 PM

బాలల్లారా వినండి

ఏమవుతుందో చెప్పండి.

సూర్యుడు ఉదయించకుండా

వెలుగు, వేడి ఇవ్వకుంటే

ఎలా ఉంటుందో చెప్పండి

ఏమవుతుందో చెప్పండి.





చినుకు నేల రాలకుండా

మబ్బులోనే దాగి ఉంటే

ఎలా ఉంటుందో చెప్పండి

ఏమవుతుందో చెప్పండి.

విత్తులు మొలకెత్తకుండా

భూమిలోనే దాగి ఉంటే

ఎలా ఉంటుందో చెప్పండి

ఏమవుతుందో చెప్పండి.



4th Telugu Reader Combined Book.indd 20 7/15/2019 8:31:11 PM

పంటలేవి పండకుండా

పుడమితల్లి అడ్డుకుంటే

ఎలా ఉంటుందో చెప్పండి

ఏమవుతుందో చెప్పండి.





నీరు మనకు అందకుండా

నదులే ప్రవహించకుంటే

ఎలా ఉంటుందో చెప్పండి

ఏమవుతుందో చెప్పండి.

ఇరుగుపొరుగు లేకుండా

తోడు ఎవరు లేకుంటే

ఎలా ఉంటుందో చెప్పండి

ఏమవుతుందో చెప్పండి.



4th Telugu Reader Combined Book.indd 21 7/15/2019 8:31:12 PM

5 సహకారం

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి



1. చిత్రంలోని పిల్లలు ఏం చేస్తున్నారు?

2. కుక్క కాలికి ఎందుకు కట్టు కడుతున్నారు?

3. మీరెప్పుడైనా ఇలా వేటికైనా, ఎవరికైనా సహాయం చేశారా?

4th Telugu Reader Combined Book.indd 22 7/15/2019 8:31:13 PM

1) అందమైన కుందేలు
ఆటలాడుకుందామని
ఒంటరిగా రాతినెక్కి
గంతులేయబోయింది

2) ఎగిరి జారిపడిపోయె
కాలేమో విరిగిపోయె
లబలబమని మొత్తుకుంది
కదలలేక ఏడ్చింది.

3) పిచ్చుకమ్మ చూసింది
పిల్లి కెళ్ళి చెప్పింది
పిల్లి మామ పరిగెత్తి
కొంగమ్మకు చెప్పింది

4) అందరూ పరిగెత్తుకొచ్చి
కుందేలును లేవదీసి
తన ఇంటికి చేర్చిరి
వైద్యుని పిలిపించిరి.

5) డాక్టర్ ఎద్దన్న వచ్చి
సిస్టరు చిలుకమ్మ వచ్చి
గాయాలను కడిగేసి
పసరమందు వేసిరి



4th Telugu Reader Combined Book.indd 23 7/15/2019 8:31:14 PM



6) కర్రముక్క కట్టుకట్టి
కాలి చుట్టు బట్టచుట్టి
కంగారు పడకనిరి
కదలకుండ ఉండమనిరి

7) కోడిపిల్ల కొంగ పిల్ల
కాకి పిల్ల, కొంటె కోతి
పలుకరించ వచ్చాయి
పండ్లు తెచ్చి ఇచ్చాయి.

8) కొంటె కోతి ముందుకొచ్చి
కాలు పట్టి లాగి చూసి
కలవరమే వద్దంటూ
కబుర్లెన్నో చెప్పబోయె

4th Telugu Reader Combined Book.indd 24 7/15/2019 8:31:15 PM

9) పరామర్శ ఏమోగాని
ప్రాణాలే పోయాయని
గిలగిలమని కొట్టుకొని
వలవల కుందేలు ఏడ్చె

10) ఇరుగుపొరుగు, నేస్తాలను
బంధువులను చూసి చెప్పె
మీరందరు లేకపోతె
నా గతి ఏమగునో కదా!

11) పులిరాజో, వనరాజో
నన్ను చేయు ఫలహారం
నీ సాయం వల్ల నేను
బతికి బట్ట కట్టాను.

12) ఎప్పటికీ మరువనమ్మ
మీ అందరి మమకారం
కష్టసుఖములయందు
కావాలి సహకారం.



అభ్యాస వేదిక

I

వినండి- ఆలోచించి చెప్పండి



అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

4th Telugu Reader Combined Book.indd 25 7/15/2019 8:31:15 PM

ఆ) గేయ కథను సొంతమాటల్లో చెప్పండి.

ఇ) మీ మిత్రునికి దెబ్బ తగిలితే నీవేమి చేస్తావు?



II ధారాళంగా చదవండి – అర్థం చేసుకొని చెప్పండి – రాయండి

అ) కింది ప్రాస పదాలను చదవండి.

పడిపోయె విరిగిపోయె	ఇరుగు పొరుగు	మమకారం సహకారం	గిలగిల వలవల

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. పరామర్శ = పలకరించడం
2. నేస్తాలు = స్నేహితులు
3. బంధువులు = చుట్టాలు
4. మమకారం = ప్రేమ
5. కబురు = సమాచారం

ఆ) వ్యతిరేక పదాలు

1. ముందు × వెనుక
2. అందరు × కొందరు
3. కష్టం × సుఖం
4. కదలక × మెదలక

4th Telugu Reader Combined Book.indd 26 7/15/2019 8:31:15 PM

ఇ) జతపరచండి:

1. ఎద్దు – కాలు విరిగింది
2. చిలుక – నేస్తాలు
3. ఇరుగు పొరుగు – డాక్టరు
4. కుందేలు – సిస్టరు

IV కింది పదాలను చదవండి – సొంత మాటల్లో రాయండి



1. కుందేలు: _____
2. మమకారం: _____
3. ఇరుగుపొరుగు: _____
4. కబుర్లు: _____
5. పండ్లు: _____
6. సహకారం: _____
7. ఫలహారం: _____
8. కంగారు: _____

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. ఎవరి కాలు విరిగింది? ఎందుకు?

జ: _____

2. ఎవరు కుందేలుని ఇంటికి తీసుకెళ్ళింది?

జ: _____

3. కుందేలుకు ఏ విధమైన కట్టు కట్టారు?

జ: _____

4th Telugu Reader Combined Book.indd 27 7/15/2019 8:31:15 PM

4. కుందేలును ఎవరెవరు పలకరించారు? ఏమేమి తెచ్చారు?

జ: _____

5. కష్టసుఖాలలో ఏది కావాలని కుందేలు అన్నది?

జ: _____

VI భాషను గురించి తెలుసుకుందాం.



విశేషణం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలను గమనించండి.

1. రామచిలుక అందంగా ఉంది.
2. నేను జాతరలో ఎర్రని గాజులు కొన్నాను.
3. వేప పువ్వు చేదుగా ఉంటుంది.
4. మల్లె పూలు మంచి వాసననిస్తాయి.

పై వాక్యాలలో గల అందం, ఎర్రని, చేదుగా, మంచి అనేది గుణాన్ని తెలిపే పదాలు. 'రామచిలక, గాజులు, వేప పూలు, మల్లెపూలు' అనేవి నామవాచక పదాలు. ఇలా నామవాచక గుణాలను తెలిపే పదాలను 'విశేషణాలు' అంటారు.

ఆ) కింది వాక్యాలు చదవండి. విశేషణ పదాల కింద గీత గీయండి.

1. ఏనుగు పెద్ద జంతువు
2. చక్కెర తియ్యగా ఉంటుంది
3. సీత అందమైన అమ్మాయి
4. కాటుక నల్లగా ఉంటుంది.
5. అత్తరు వాసన మంచిగా ఉంటుంది.

4th Telugu Reader Combined Book.indd 28 7/15/2019 8:31:15 PM

VII ప్రణాళికా పని:



1. గేయంలోని జంతువుల బొమ్మలను గీసి మాస్క్‌లను (ముసుగులను) తయారు చేయండి.
2. మన రాష్ట్రంలోని లేదా మీ జిల్లాలోని వివిధ దర్శనీయ స్థలాల చిత్రాలు లేదా వివరాలు సేకరించండి. వాటి గురించి చార్టుపై రాసి ప్రదర్శించండి. వాటి గురించి చెప్పండి.

VIII నేనివి చేయగలనా?

1. గేయాన్ని లయబద్ధంగా పాడగలను. అభినయించగలను.	ఔను/ కాదు
2. గేయ కథను సొంతమాటలో చెప్పగలను.	ఔను/ కాదు
3. కథలు సొంతమాటల్లో రాయగలను.	ఔను/ కాదు
4. కథకు సంభాషణలు రాసి నాటకీకరణ చేయగలను.	ఔను/ కాదు

చిత్రం చూడండి రంగులు వేయండి.



4th Telugu Reader Combined Book.indd 29 7/15/2019 8:31:16 PM

6 త్రిలింగాలు

చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



1. చిత్రం చూడండి. చిత్రంలో ఏయే ప్రదేశాలున్నాయి?

2. చిత్రంలో మీకు తెలిసిన ప్రదేశాల గురించి చెప్పండి.

3. చిత్రంలో మీకు నచ్చిన ప్రదేశం ఏది? ఎందుకు?

4th Telugu Reader Combined Book.indd 30 7/15/2019 8:31:17 PM

మన తెలుగు రాష్ట్రాలలో ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయి. వాటిలో శ్రీశైలం, దక్షారామం, కాళేశ్వరం అనేవి మూడు ప్రసిద్ధ శైవ క్షేత్రాలు. వీటిని త్రిలింగాలు అంటారు. ఈ మూడింటి మధ్య విస్తరించిన ప్రాంతాన్ని త్రిలింగదేశమని కూడా అనేవారు. వీటి గురించి తెలుసుకుందాం.

శ్రీశైల క్షేత్రం



త్రిలింగ క్షేత్రాలలో శ్రీశైలం ఒకటి. ఇది కర్నూలు జిల్లాలో ఉంది. ఈ క్షేత్రంలో భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి కొలువై ఉన్నారు. శ్రీశైలం ఊరు ప్రారంభంలోనే సాక్షి గణపతి దేవాలయం ఉంది. సాక్షి గణపతిని దర్శించుకున్న తరువాతనే మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వెళతారు.

శ్రీశైలం ప్రధాన ఆలయానికి తూర్పున త్రిపురాంతకం, దక్షిణాన సిద్ధవటం, పడమరన అలంపురం , ఉత్తరాన ఉమామహేశ్వరం అనే నాలుగు క్షేత్రాలు ముఖద్వారాలుగా ఉన్నాయి.

మల్లికార్జునస్వామికి ఎడమ వైపున పార్వతీదేవి ఆలయం, వెనుక భ్రమరాంబ ఆలయం ఉన్నాయి. భ్రమరాంబ గుడి గోడకు ఒక చిన్న రంధ్రం ఉంది. అక్కడ చెవి ఉంచి వింటే భ్రమరనాదం వినిపిస్తుంది. భ్రమరాంబాదేవి ఆలయం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటి.

ఈ క్షేత్రానికి దిగువగా రెండు కిలోమీటర్ల దూరంలో కృష్ణా నది ప్రవహిస్తుంది. ఇక్కడ దీన్ని పాతాళ గంగ అని అంటారు. దీనిపైన ఆనకట్ట నిర్మించారు. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తున్నారు. పంటలకు నీరు అందిస్తున్నారు. ఈ క్షేత్రంలో పాలధార, పంచధార అనేవి ప్రవహిస్తుంటాయి.

4th Telugu Reader Combined Book.indd 31 7/15/2019 8:31:17 PM

శ్రీశైలంలో గిరిజన సంస్కృతిని తెలిపే ప్రదర్శనశాల ఒకటి ఏర్పాటు చేశారు. ఇందులో ఆదివాసుల చరిత్రను, సంస్కృతిని తెలిపే ప్రతిమలు ఉన్నాయి.

ఈ ఆలయంలో సంక్రాంతినాడు పార్వతీ కళ్యాణం, శివరాత్రి నాడు భ్రమరాంబ కళ్యాణం, లింగోద్భవం గొప్పగా జరుపుతారు. ఇక్కడ ప్రకృతి రమణీయత యాత్రికులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

దక్షారామం

త్రిలింగాలలో దక్షారామం రెండోది. ఇది తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. ఇక్కడ భీమేశ్వరస్వామి, మాణిక్యాంబ విరాజిల్లుతున్నారు. దక్ష ప్రజాపతి ఇక్కడ యజ్ఞం చేశాడని చెప్తారు, అందుకే దీనికి "దక్షారామం" అని పేరు వచ్చిందని ప్రతీతి. దక్షారామం గురించి తెలుపుతూ శ్రీనాథుడు "భీమఖండం" అనే కావ్యం రచించాడు. దుష్యంతుడు, భరతుడు, నలుడు ఈ స్వామిని అర్చించారని ఆ కావ్యంలో ఉంది. దక్షారామాన్ని ఇప్పుడు కొందరు దాక్షారామమని, ద్రాక్షారామమని అని కూడా అంటున్నారు.



భీమేశ్వరాలయం రెండు అంతస్థులతో ఉంటుంది. ఇక్కడి శివలింగం 15 అడుగుల ఎత్తు ఉంటుంది. ఇది పాలరాతి లింగం. ఈ లింగం సగభాగం నలుపు, సగభాగం తెలుపులో ఉంటుంది. శివుడు అర్ధనారీశ్వరుడు అనటానికి దీన్ని నిదర్శనంగా చెబుతారు. గుడిలో 400 శాసనాలు ఉన్నాయి. గుడి ముందున్న చెరువును "సప్త గోదావరం" అంటారు.

కాశీ క్షేత్రం వదిలిన తరువాత వ్యాసుడు, అగస్త్యుడు అనే ఋషులు ఈ దక్షారామంలో తపస్సు చేశారని చెబుతారు. దక్షారామం పంచారామాలలో ఒకటి. గుంటూరు జిల్లా అమరావతిలోని

4th Telugu Reader Combined Book.indd 32 7/15/2019 8:31:18 PM

అమరారామం, పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని భీమారామం, ఆ జిల్లాలోని పాలకొల్లులోని క్షీరారామం, తూర్పుగోదావరి జిల్లాలోని దక్షారామం, అదే జిల్లాలోనే ఉన్న సామర్లకోటలోని కుమారారామం, వీటన్నింటినీ కలిపి "పంచారామాలు" అంటారు.

కాళేశ్వరం



త్రిలింగాలలో మూడోది కాళేశ్వరం. కాళేశ్వరం తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ఉంది. ఇది ప్రాణహిత, గోదావరి, సరస్వతి నదుల సంగమ స్థలంలో ఉన్న పవిత్ర క్షేత్రం. త్రిలింగాలలో ఒకటైన కాళేశ్వరాన్ని తెలంగాణ రాష్ట్రానికి ఒక సరిహద్దుగా భావిస్తున్నారు. గోదావరికి ఆవలి తీరంలో మహారాష్ట్ర ఉంది. ఆలయంలో ఒకే పానవట్టంపైన కాళేశ్వరలింగం, ముక్తీశ్వర లింగం ఉన్నాయి. ఈ రకంగా ఏ శివాలయంలోనూ లేదు. మొదట కాళేశ్వరుని తర్వాత ముక్తీశ్వరుని పూజించాలి. ముక్తీశ్వర లింగం పై భాగంలో నాసికా రంధ్రాలలాగా రెండు జిల్లాలు గోదావరితో అనుసంధానమై ఉన్నాయని చెబుతారు. ఈ ఆలయ శిల్పం పురాతనమైనదే గాక రమ్యమైనది కూడా. ఇక్కడ విజయగణపతి ఆలయం, వేంకటేశ్వర ఆలయం, సరస్వతీ ఆలయం, బిందుమాధవ ఆలయం, వీరభద్రేశ్వర ఆలయం మొదలైన ఆలయాలు ఉన్నాయి. దగ్గరలోని అడవిలో ఆదిముక్తీశ్వర ఆలయం ఉంది. గోదావరి ప్రాణహిత సంగమ స్థలానికి వెళ్ళే దారిలో సంగమేశ్వర ఆలయం ఉంది. ఈ క్షేత్రం కాశీ క్షేత్రాన్ని కన్నా పవిత్రమైందని పురాణాలు చెప్తున్నాయి. కరీంనగర్ జిల్లాలోని వేములవాడ,

4th Telugu Reader Combined Book.indd 33 7/15/2019 8:31:18 PM

కొండగట్టు, ధర్మపురి, మంథని వంటి పుణ్యక్షేత్రాలు కూడా ఉన్నాయి. కాళేశ్వరానికి కరీంనగర్ నుండి మంథని మీదుగా బస్సులో వెళ్ళాలి. ఇలాంటి అనేక క్షేత్రాలతో వివిధ నగరాలతో విరాజిల్లుతున్నది ఈ తెలుగునేల. ఈ నేలలో అనేక మతాల వాళ్ళు ఉన్నారు. వాళ్ళు తమ భాషా సంస్కృతులను కాపాడుకుంటున్నారు. విభిన్న మతాల ఆచార వ్యవహారాలు ఇక్కడ ఉన్నాయి. ఈ తెలుగు నేలలోని ప్రజలు అందరూ అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటున్నారు.



అభ్యాస వేదిక



I వినండి- ఆలోచించి చెప్పండి

అ) దక్షారామం, కాళేశ్వరం, శ్రీశైలం గురించి విన్నారు కదా! వీటిలో ఏదైనా ఒక క్షేత్రం గురించి మీ సొంత మాటల్లో చెప్పండి.

ఆ) మన రాష్ట్రంలో వీటి లాగా ఇంకా ఏ ఏ ప్రముఖమైన స్థలాలు, పుణ్యక్షేత్రాలు దర్శనీయ స్థలాలు ఉన్నాయి? మీకు తెలిసిన వాటిని గురించి చెప్పండి.

II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి

అ) పాఠం చదవండి పాఠం ఆధారంగా కింది పట్టికలో శ్రీశైలం దక్షారామం కాళేశ్వరం వివరాలు నమోదు చేయండి.

స్థలం	నది పేరు	దేవాలయం పేరు	చూడదగిన అంశాలు
శ్రీశైలం			
దక్షారామం			
కాళేశ్వరం			

4th Telugu Reader Combined Book.indd 34 7/15/2019 8:31:18 PM

III పదజాలం



అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. ఆలయం = గుడి
2. రంధ్రం = బెజ్జం
3. ప్రతిమ = బొమ్మ
4. ఆహ్లాదం = సంతోషం
5. నాసికం = ముక్కు

ఆ) వ్యతిరేక పదాలు:

1. ఎడమ × కుడి
2. చిన్న × పెద్ద
3. ఎగువ × దిగువ
4. తూర్పు × పడమర
5. పవిత్రం × అపవిత్రం

ఇ) జతపరచండి:

1. శ్రీశైలం – చెరువు
2. దక్షారామం – శక్తి పీఠం
3. కాళేశ్వరం – భీమేశ్వర స్వామి
4. భ్రమరాంబ ఆలయం – కాళేశ్వర లింగం
5. సప్త గోదావరం – మల్లికార్జున స్వామి

IV కింది పదాలను చదవండి – సొంత మాటల్లో రాయండి

1. క్షేత్రం: _____
2. స్థలం: _____

4th Telugu Reader Combined Book.indd 35 7/15/2019 8:31:18 PM

3. కావ్యం: _____

4. ఆలయం: _____

5. ఆనకట్ట: _____

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. త్రిలింగాలు అని వేటిని అంటారు?

జ: _____

2. త్రిలింగాలు ఎక్కడ ఉన్నాయి?

జ: _____

3. శ్రీశైలం గిరిజన ప్రదర్శనశాలలో ఏమేమి ఉన్నాయి?

జ: _____

4. పంచారామాలు అని వేటిని అంటారు?

జ: _____

5. కరీంనగర్ జిల్లాలో ఇంకా ఏ ముఖ్య క్షేత్రాలు ఉన్నాయి?

జ: _____

VI భాషను గురించి తెలుసుకుందాం.



అ) కింది విషయాన్ని చదివి అందులోని నామవాచక, సర్వనామ, విశేషణ, క్రియా పదాలను పట్టికలో రాయండి.

బంగారయ్య చేపల వ్యాపారి. విశాఖపట్నం సముద్రతీరంలో చేపలు పట్టి అమ్ముతాడు. పెద్ద పెద్ద వలలను నీటిలో వేసి చేపలను పడతారు. ఇందుకోసం ఒరిస్సా రాష్ట్రంలోని బరంపూర్‌కి వెళ్ళి

4th Telugu Reader Combined Book.indd 36 7/15/2019 8:31:18 PM

ఆరో తరగతి బాగా చదివే గంగయ్య అనే చిన్న బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడి పదివేలకు అతన్ని పనికి కుదుర్చుకున్నాడు. గంగయ్యను తన వెంట తీసుకొని విశాఖపట్నం వచ్చాడు. గంగయ్య రోజూ నీటి ఒడ్డున కూర్చొని వలను చూస్తూ ఉండేవాడు. ఒక్కోసారి రాత్రి కూడా సముద్రపు ఒడ్డునే పడుకొనేవాడు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు బంగారయ్యను కఠినంగా శిక్షించారు. గంగయ్యను బడిలో చేర్పించి అతని తల్లిదండ్రులకు తెలియజేశారు.

నామవాచకం	సర్వనామం	విశేషణం



VII ప్రాజెక్టు పని

మన రాష్ట్రంలోని లేదా మీ జిల్లాలోని వివిధ దర్శనీయ స్థలాల చిత్రాలు లేదా వివరాలు సేకరించండి. వాటి గురించి చార్టుపై రాసి ప్రదర్శించండి. వాటి గురించి చెప్పండి (జట్టు పని)

VIII నేనివి చేయగలనా?

1. త్రిలింగ క్షేత్రాల గురించి సొంతమాటల్లో చెప్పగలను.
   ఆనకట్ట కట్టడం వల్ల లాభనష్టాలను చెప్పగలను. — ఔను/ కాదు.
2. పాఠాన్ని చదివి ప్రాంతాల వివరాలను పట్టికలో రాయగలను. — ఔను/ కాదు.
3. త్రిలింగ క్షేత్రాలను గురించి సొంతమాటల్లో రాయగలను. — ఔను/ కాదు.
4. గేయాన్ని పొడిగించి రాయగలను. — ఔను/ కాదు.

4th Telugu Reader Combined Book.indd 37 7/15/2019 8:31:19 PM

తెలుసుకుందాం



భారతదేశంలో ప్రసిద్ధి చెందిన శివాలయాలలో 'పంచలింగాలు' ముఖ్యమైనవి. అవి:

1) ఆకాశలింగం (చిదంబరం)

2) పృథ్వీలింగం (కంచి)

3) వాయులింగం (శ్రీకాళహస్తి)

4) జలలింగం (తిరుచ్చి)

5) అగ్నిలింగం (తిరువణ్ణామలై)

ఇవి పంచభూతాలైన ఆకాశం, భూమి, గాలి, నీరు, నిప్పులకు ప్రతిరూపాలుగా వెలిశాయి.



చిత్రం చూడండి రంగులు వేయండి.



4th Telugu Reader Combined Book.indd 38 7/15/2019 8:31:20 PM

7 చిన్ని కృష్ణుడు



కంసుడు మహా క్రూరుడైన రాక్షసుడు. కంసుని చెల్లెలు దేవకి. ఆమెకు వసుదేవునితో వివాహం జరిగింది. దేవకి వసుదేవుల ఎనిమిదవ సంతానంగా పుట్టే బిడ్డ తనను తుదముట్టిస్తాడని తెలిసి కంసుడు దేవకి, వసుదేవులను కారాగారంలో బంధించాడు. వారికి పుట్టిన బిడ్డలందరినీ హతమార్చాడు. కంసుని కారాగారంలో బంధీలుగా ఉన్న దేవకి, వసుదేవులకు ఎనిమిదవ సంతానంగా కృష్ణుడు జన్మించాడు.

వసుదేవుడు ఆ పసివాన్ని చెరసాల నుండి తప్పించి రాత్రికి రాత్రే గోకులంలో తన స్నేహితుడైన నందగోపుడి ఇంటికి చేరుకున్నాడు. పసివాడిని నందగోపుడి భార్య యశోద పక్కన పడుకోబెట్టాడు. ఆ విషయాన్ని కంసుడు తెలుసుకున్నాడు. కారాగారంలో

4th Telugu Reader Combined Book.indd 39 7/15/2019 8:31:20 PM

దేవకి దగ్గర ఉన్నది యశోద బిడ్డ. అది తెలియని కంసుడు దేవకికి మరలా బిడ్డ జన్మించిందని తెలుసుకొని చంపబోయాడు. అంతట ఆ శిశువు "ఒరే మూర్ఖుడా! నీ పాలిట మృత్యువు మరొక చోట పెరుగుతున్నాడు" అని చెప్పి మాయమైపోయింది.

గోకులంలో యశోద దంపతులు తమ ముద్దుల పుత్రుడిని చూసి ఆనందం పట్టలేక పోయారు. అతనికి కృష్ణుడు అని పేరు పెట్టారు. నందగోపుని ఇంటి వద్దే వసుదేవుని మరో భార్యయైన రోహిణి కూడా ఉంది. ఆమె కృష్ణుడి కంటే పెద్దవాడైన బలరామునికి జన్మనిచ్చింది. ఇద్దరు పిల్లలను యశోద దంపతులు అల్లారుముద్దుగా పెంచుతున్నారు.

కంసుడికి శ్రీకృష్ణుని గురించి తెలిసింది. చిన్ని కృష్ణుని సంహరించడానికి మొదట పూతన అను రాక్షసిని పంపించాడు. ఆ రాక్షసి అందమైన గోపిక రూపంతో గోకులానికి వెళ్ళింది. కృష్ణుడు పాలుతాగే నెపంతో ఆమె ప్రాణాలు పోయేలా గట్టి దెబ్బ తీశాడు. పెద్దగా అరుస్తూ పూతన తన నిజ స్వరూపంలోకి మారి నేలపై పడి మరణించింది.

ఉయ్యాల్లో పడుకుని ఉన్న కృష్ణున్ని చంపడానికి కాకాసురుడు కాకి రూపంలో వచ్చాడు. కానీ చిన్నారి కృష్ణుడు చిరునవ్వులు చిందిస్తూ ఎడమ చేతితో ఆ కాకి గొంతును గట్టిగా పట్టుకొని గిరగిరా తిప్పి విసిరివేశాడు. అది కంసుని సభా మండపాన పడి మరణించింది.

రాక్షసుల అరాచకాలు కొనసాగుతూ ఉండే సరికి, వాటిని భరించలేక యశోద, నందగోప దంపతులు గోకులం నుంచి యమునా తీరంలోని బృందావనానికి వెళ్ళారు. ఒకరోజు బలరాముడు, మరి కొంత మంది పిల్లలు కలిసి కృష్ణుడు మట్టి తిన్నాడని యశోదకు ఫిర్యాదు చేశారు.

అతని అల్లరికి విసిగిపోయిన యశోద కోపంతో కర్ర పుచ్చుకుని వచ్చి మన్ను తిన్న విషయం గురించి కృష్ణున్ని ఆరా తీసింది.

"కావాలంటే నువ్వే చూసుకో!" అంటూ నోరు తెరిచాడు కృష్ణుడు. ఒక్కసారిగా యశోద దిగ్భ్రాంతికి గురైంది. ఆమెకు బాలకృష్ణుడి నోట్లో విశాల విశ్వమంతా వెలిగిపోతూ కనిపించింది. ఆమె కోలుకొనేలోపే కృష్ణుడు కిలకిలా నవ్వుతూ తన అల్లరి కొనసాగించడానికి అక్కడి నుండి పరిగెత్తాడు.

కృష్ణుడు వెన్నను దొంగిలించి అత్తాకోడళ్ళకు తగువు పెట్టించేవాడు .కృష్ణుడు అల్లరి పనులతో యశోదమ్మ విసిగిపోయింది. ఇలా విసుగెత్తిన యశోద ఒక రోజు అతని నడుముకి తాడు కట్టి ఒక రుబ్బురోలుకు కట్టేసింది. కానీ అంత బరువైన రోలును కూడా ఈడ్చుకుంటూ దగ్గరలో గల తోటలోకి వచ్చాడు. అలా వెళుతున్నప్పుడు రుబ్బురోలు రెండు మద్ది చెట్ల మధ్యలో ఇరుక్కుంది. ముందుకు వెళ్తూ కృష్ణుడు కొంచెం బలంగా లాగగానే ఆ రెండు చెట్లూ వేళ్ళతో సహా కూలిపోయాయి. ఆ

4th Telugu Reader Combined Book.indd 40 7/15/2019 8:31:20 PM

రెండు మద్ది చెట్లు దేవతామూర్తులుగా మారాయి. వారు శాపవిమోచన చేసిన కృష్ణునికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇలా కృష్ణుడు ముద్దు ముద్దు చిలిపి పనులతో అలరిస్తూ దైవకార్యాలను నిర్వహిస్తూ తల్లి యశోదను ధన్యురాలిని చేశాడు. తండ్రి మాటను వింటూ, మిత్రులనూ, దీనులను ఆదరిస్తూ ఆదర్శప్రాయమైన బాల్యాన్ని గడిపాడు.



అభ్యాస వేదిక



I పాఠం చదవండి. కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1. కంసుడు ఎవరు?

జ: _____

2. దేవకీ, వసుదేవులకు కృష్ణుడు ఎన్నవ సంతానం?

జ: _____

3. కృష్ణుని చంపడానికి కాకి రూపంలో వచ్చినది ఎవరు?

జ: _____

4. కృష్ణుని నోట్లో యశోదకు ఏమి కనిపించింది?

జ: _____

5. కృష్ణుడు ఎలాంటి బాల్యాన్ని గడిపాడు?

జ: _____

4th Telugu Reader Combined Book.indd 41 7/15/2019 8:31:21 PM

చదువు – ఆనందించు

8 పొడుపు కథలు

1. తెల్లటి పొలంలో, నల్లటి విత్తనాలు
చేత్తో చల్లుతారు, నోట్తో ఏరుతారు.



పొలం తెల్లగా ఉంది. విత్తనాలు నల్లగా ఉన్నాయి. నల్లటి విత్తనాలను చేతితో చల్లుతారు. నోటితో వాటిని ఏరుకుంటారు. అవి ఏవి?

2. ఒక పండు– పండుకు పన్నెండు తొనలు
తొనకు ముప్ఫై గింజలు
పదునైదు నలుపు, పదునైదు తెలుపు.



ఒక పండులో పన్నెండు భాగాలున్నాయి. ఒక్కొక్క భాగంలో ముప్ఫై గింజలున్నాయి. వాటిలో పదిహేను నల్లనివి. పదిహేను తెల్లనివి. అవి ఏవి?

3. తల నుండి పొగ చిమ్ముచుండు – భూతం కాదు.
కనులెర్రగానుండు– రాకాసి కాదు.
పాకిపోవుచుండు– పాము కాదు.

4th Telugu Reader Combined Book.indd 42 7/15/2019 8:31:22 PM



తల నుండి పొగ వస్తూ ఉంటుంది. కానీ భూతం కాదు. కన్నులు ఎర్రగా ఉంటాయి. రాక్షసుడు కాడు భూమ్మీద పాకి పోతూ ఉంటుంది. కానీ పాము కాదు. ఏమిటది?

4. కాటుక రంగు– కమలం హంగు
విప్పిన పొంగు– ముడిచిన క్రుంగు.



కాటుక లాగా నల్లని రంగు కలిగి ఉంటుంది. తామర పువ్వులాగా ఉంటుంది. విప్పితే వెడల్పు అవుతుంది ముడిస్తే చిన్నదైపోతుంది. ఏమిటది?

5. నాలుగు కాళ్ళుండు నడయాడ లేదు
చేతులు రెండుండు పనిచెయ్యలేదు
మన్నని వారొస్తే మర్యాద చేస్తుంది.
కూర్చుండ బెడుతుంది. గౌరవిస్తుంది.



4th Telugu Reader Combined Book.indd 43 7/15/2019 8:31:23 PM

నాలుగు కాళ్ళు ఉన్నాయి. కానీ తిరగలేనిది. రెండు చేతులు ఉన్నాయి కానీ పని చేయలేనిది గౌరవింపదగిన వారొస్తే కూర్చోబెట్టి మర్యాద చేస్తుంది అది ఏది?

6. నీళ్లు లేని సముద్రాలు
రాళ్ళు లేని పర్వతాలు
ఇళ్ళులేని మహా పట్టణాలు.



సముద్రాలు ఉంటాయి కానీ నీళ్ళుండవు. పర్వతాల్లో రాళ్ళుండవు. మహా పట్టణాలుంటాయి. కానీ ఇళ్ళుండవు ఆ ప్రదేశమేమిటి?

జవాబులు: –

1. తెల్లటి పొలంలో అంటే "తెల్లని కాగితం పైన" అని అర్థం. నల్లటి విత్తనాలు అంటే నల్లని సిరా చేత్తో చల్లుతారు అంటే రాస్తారు. నోటితో ఏరుతారు అంటే చదువుతారు. తెల్లటి కాగితంపై నల్లటి సిరాతో, చేత్తో రాసి, నోటితో చదవగలిగేవని తెలిసింది కదూ! (అక్షరాలు)

2. ఒక పండు అంటే సంవత్సరం. పన్నెండు తొనలు అంటే పన్నెండు నెలలు. ముప్పై గింజలు అంటే నెలకు ముప్పై రోజులు. అందులో పదిహేను నలుపు అంటే కృష్ణ పక్షం. పదిహేను తెలుపు అంటే శుక్లపక్షం. (సంవత్సరం, నెలలు, రోజులు, కృష్ణపక్షం, శుక్లపక్షం)

3. 'తల నుండి పొగ చిమ్మటం' అంటే ఇంజను నుండి పొగ రావడం, 'కన్నులెర్రగ' ఉండటం అంటే లైట్లు వెలగడం. పాములా పాకుతూ పోవడం అంటే పట్టాలపై పాకుతూ పోవడం. (రైలు బండి)

4. రంగు కాటుకలా నల్లగా ఉంటుంది. ఆకారం తామర పువ్వులా ఉంటుంది. విప్పితే విచ్చుకుంటుంది ముడిస్తే ముడుచుకుంటుంది. అదేమిటో అర్థమయ్యిందా? (గొడుగు)

5. నాలుగు కాళ్ళ ఉంటాయి. కానీ కదలదు. రెండు చేతులు కూడా ఉంటాయి. కానీ పని చెయ్యవు. అతిథులు వచ్చినప్పుడు వారిని కూర్చుండబెట్టి, మర్యాద చేసి గౌరవించడానికి పనికివస్తుంది. (కుర్చీ)

6. సముద్రాలు, పర్వతాలు, పట్టణాలు కనిపిస్తాయి. కానీ నిజానికి అక్కడ నీళ్ళుండవు, రాళ్ళుండవు, ఇళ్ళుండవు ఎక్కడ? (ప్రపంచ పటం)

4th Telugu Reader Combined Book.indd 44 7/15/2019 8:31:24 PM

9 తెలివైన గాడిద

చిత్రం చూడండి- ఆలోచించండి- మాట్లాడండి



1. పైన చిత్రంలో ఉన్న జంతువులను తెలపండి?

2. గాడిద కాలితో ఎందుకు తన్నింది?

3. పైన చిత్రాన్ని చూడగానే నీకు ఏమైనా కథ గుర్తుకువస్తోందా?

4th Telugu Reader Combined Book.indd 45 7/15/2019 8:31:25 PM

తిండి కోసమొక నక్క
అడవంతా తిరిగింది
తిరిగి తిరిగి అలసి పోయి
నీరసించి పోయింది.

గాడిదొకటి గమనించక
నక్క వద్ద కెళ్ళింది
తప్పుకునే దారిలేక
తనలో చింతించింది.



కుంటినడక నడిచింది
నక్క ముందు నిలిచింది
'చిక్కిందీ గాడిద' అని
నక్క లోన మురిసింది.

కుంటి గాడిదా నిన్నొక
పంటి కింద నమిలేస్తా
అంటూ పలికింది నక్క
ఆవురావురంటు నోరు తెరిచి

"నక్క గారూ, నక్క గారూ
చిక్కు ఒక్కటి ఉందండి"
అని గాడిద పలికింది
చిక్కు ఏమిటంది నక్క

4th Telugu Reader Combined Book.indd 46 7/15/2019 8:31:25 PM

వెనుక కాలిలో దిగింది
ఇనుపమేకు లోతుగా
“ నన్ను తినే వేళలోన
గుచ్చుకుంటే బాధ కదా!”



కనుక కాస్త ఆగండి
ఇనుపమేకు తీయండి
“సరే” అంటూ మురిసి నక్క
మేకు తీయబోయింది.

వెనక కాలిలో నక్క
వెతికి వెతికి చూసింది
‘ఇదే అదను’ అని గాడిద
కాలు చాచి తన్నింది.

దభేలుమని ఎగిరిపడి
లబోదిబో మంది నక్క
‘ఇదే నీకు శాస్తి’ అంది
గర్వంగా గాడిద.

4th Telugu Reader Combined Book.indd 47 7/15/2019 8:31:25 PM



అభ్యాస వేదిక

I వినండి- ఆలోచించి చెప్పండి



అ) కథలో తెలివైనది ఎవరు?

ఆ) నక్క మనస్సులో ఏమని సంతోషించింది?

ఇ) కథలో నీకు నచ్చిన జంతువు ఏది?

II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



అ) గాడిద ఏ విధంగా తప్పించుకుందో ఇంకొక లాగా నీతి వచ్చేటట్టు మీ సొంత మాటల్లో చెప్పండి.

ఆ) అపాయ సమయంలో ఉపాయంతో ఆలోచించి బయటపడగల ఇంకా కొన్ని కథలను సొంతంగా రాయండి.

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1.	చింత	=	బాధ
2.	మురిసింది	=	సంతోషపడింది
3.	చిక్కు	=	సమస్య
4.	అదును	=	సరైన సమయం
5.	శాస్తి	=	శిక్ష

4th Telugu Reader Combined Book.indd 48 7/15/2019 8:31:26 PM

ఆ) వ్యతిరేక పదాలు

1. ముందు × వెనుక
2. లోన × బయట
3. కింద × పైన

ఇ) జతపరచండి:

1. నక్క – గడ్డి
2. ఆవు – దుంపలు
3. ఏనుగు – బరువు
4. గాడిద – మాంసం

IV కింది పదాలను చదవండి – సొంత మాటల్లో రాయండి

1. అడవి : ----------
2. గర్వం : ----------
3. శాస్తి : ----------
4. చిక్కు : ----------
5. అదను : ----------
6. లబోదిబో : ----------

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. నక్క దేని కోసం తిరిగింది?

జ: ----------

2. గాడిద ఎవరి దగ్గర కెళ్ళింది?

జ: ----------

4th Telugu Reader Combined Book.indd 49 7/15/2019 8:31:26 PM

3. గాడిద ఎలా నడిచింది?

జ: _____

4. గాడిద వెనుక కాలిలో ఏమి దిగిందని చెప్పింది?

జ: _____

5. ఈ కథ వల్ల మీరు ఏమి నీతి తెలుసుకున్నారు?

జ: _____

VI భాషను గురించి తెలుసుకుందాం.



1. కర్త
2. కర్మ
3. క్రియ

అ) కింది వాక్యాలను చదవండి గమనించండి.

ఉదా:- రాముడు (కర్త) రావణుని (కర్మ) చంపాడు (క్రియ)

కర్త: పని చేసేవాడు- రాముడు

కర్మ: ఫలితాన్ని అనుభవించేవాడు- రావణుడు

క్రియ: పనిని తెలిపేది- చంపాడు.

ఆ) కింది వాక్యాలను చదవండి వాటిలోని కర్త, కర్మ, క్రియలను గుర్తించి పట్టికను పూరించండి.

1. పింగళి వెంకయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
2. కవిత గేయాన్ని రాసింది.
3. కృష్ణ మామిడి పండ్లు తెచ్చాడు.
4. రంజిత నాట్యం చేసింది.

4th Telugu Reader Combined Book.indd 50 7/15/2019 8:31:26 PM

5. ఆవు పాలు ఇస్తుంది.

6. సూర్యుడు వెలుగును ఇస్తాడు.

	కర్త	కర్మ	క్రియ
1.			
2.			
3.			
4.			
5.			
6.			

VII ప్రణాళికా పని:



తెలివైన గాడిద లాంటి నీతి కథలను కొన్ని సేకరించి తరగతి గదిలో ప్రదర్శించండి.

VIII నేనివి చేయగలనా?

1. నేను ఆపదలో చిక్కుకుంటే తెలివిగా తప్పించుకోగలను (ఔను/కాదు).
2. నేను గాడిద, కుక్క, నక్క లాంటి జంతువులను చూసినపుడు భయపడను. (ఔను/ కాదు)
3. నేను కూడా ఇలాంటి గేయాలను రాయగలను (ఔను/ కాదు).

4th Telugu Reader Combined Book.indd 51 7/15/2019 8:31:26 PM

10 పల్లె చిత్రం

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి



1. బొమ్మలో ఏమేమి కనిపిస్తున్నాయి?

2. బాతులు సరోవరంలో ఏం చేస్తున్నాయి?

3. పల్లె వాతావరణం చూడటానికి ఎలా ఉంది?

4th Telugu Reader Combined Book.indd 52 7/15/2019 8:31:27 PM

సక్రూకు ఎనిమిదేండ్లు ఉంటాయి. వాళ్ళు ఉండేది కొండ ప్రాంతంలోని ఒక గిరిజన ప్రాంతం. సక్రూ వాళ్ళ అమ్మానాన్న అడవిలో దొరికే పండ్లు, కాయలు, చింతపండు, విస్తళ్ళు కుట్టడానికి ఆకులు, కుంకుడు కాయల ఏరుకొచ్చే వారు. వాటిని ఊరి సంతలో అమ్ముకునేవారు. సక్రూ కూడా అప్పుడప్పుడు సరదాగా వాళ్ళ అమ్మానాన్నలతో బాటు అడవిలోకి వెళ్ళేవాడు .

అడవిలోకి వెళుతున్నప్పుడు దారిపొడవునా పెద్ద పెద్ద చెట్లు, తీగలు, పొదలు, రాళ్ళు కనిపించేవి. వాటిని ఆశ్చర్యంగా, ఆనందంగా చూసేవాడు సక్రూ. అలా నడిచి వెళుతుంటే అడవంతా తనను పలకరిస్తున్నట్లు అనిపించేది. పక్షుల అరుపులు, పిట్టల కూతలు, కప్పల బెకబెకలు, కీచురాళ్ళు శబ్దాలు వింత గొల్పేవి. కోయిల కూ... అని కూస్తుంటే సక్రూ కూడా కూ...కూ... అని బదులు పలికే వాడు. కోకిల మళ్ళీ కూస్తే అందుకు రెట్టింపు గొంతుతో సక్రూ బదులిచ్చేవాడు. ఇలా అడవంతా తిరుగుతూ సక్రూ ఆనందించేవాడు.

ఒకరోజు సక్రూ, వాళ్ళ అమ్మా నాన్న అడవిలో వెళుతున్నారు. పెద్ద వర్షం మొదలైంది. సక్రూ వాళ్ళ అమ్మానాన్న అందరూ ఒక కొండ దగ్గరకు పరుగెత్తారు. కొండ దగ్గర ఒక గుహ ఉంది. అందరూ ఆ గుహలోకి వెళ్ళారు. సక్రూ ఆ గుహను ఎప్పుడూ చూడలేదు. గుహలో గోడల మీద రకరకాల బొమ్మలు గీసి ఉన్నాయి. అందులో నాట్యం చేస్తున్న స్త్రీల బొమ్మలు, జంతువులను వేటాడుతున్న మనుషుల బొమ్మలు, పిల్లలు,పెద్దలు కలిసి కూర్చున్న బొమ్మలు ఇలా చాలా చిత్రాలు గోడల మీద వేసి ఉన్నాయి. సక్రూ, ఆ చిత్రాల వైపు అలా కళ్ళప్పగించి చూస్తుండి పోయాడు. సక్రూకు ఆ చిత్రాలు ఆశ్చర్యం కలిగించాయి. ఆసక్తిగా కూడా అనిపించాయి. ప్రతి చిత్రాన్ని పరిశీలనగా చూశాడు. ఏదో అద్భుతాన్ని చూస్తున్నట్లు వింతగా చూస్తున్నాడు. " ఏమిరా అట్లా సూత్తున్నావు" అని సక్రూను అడిగింది వాళ్లమ్మ. "అమ్మా! ఈ బొమ్మలు ఎవరు గీశారు? భలేగా ఉన్నాయే" అన్నాడు. "ఏమోరా! చాలా కాలం కిందటి నుండే ఉన్నాయి" అంది అమ్మ.

"వీటిని ఎలా గీసుంటారే! అని అడిగాడు సక్రూ. "బొగ్గుతోనో, సుద్దతోనో గీసుంటారు" అంది అమ్మ. ఇంతలో వర్షం తగ్గింది. సక్రూ వాళ్ళు ఇంటికి తిరిగి వచ్చారు.



4th Telugu Reader Combined Book.indd 53 7/15/2019 8:31:28 PM



సక్రూ ఆ రాత్రి వేడి వేడి బువ్వ తిని పడుకున్నాడు. పడుకున్నాడున్న మాటే గాని సక్రూకు ఉదయం తాను చూసిన బొమ్మలే కళ్ళ ముందే కదలాడుతున్నట్లున్నాయి. నిద్ర పట్టడం లేదు. వెంటనే లేచి కూర్చున్నాడు. పొయ్యి పక్కన ఉన్న బొగ్గు తీసుకున్నాడు. గుహలో తాను చూసిన బొమ్మలను గుర్తు చేసుకున్నాడు. నేల మీద బొమ్మలు గీయ సాగాడు. కన్ను, ముక్కు సరిగ్గా గీయలేదనిపించింది. చెరిపేశాడు. మళ్ళీ గీశాడు. తాను గుహలో చూసిన బొమ్మలన్నీ గీశాడు. అవి చూసుకున్న సక్రూకు చాలా ఆనందం కలిగింది. పడుకొని హాయిగా నిద్రపోయాడు. పొద్దున్నే లేచిన సక్రూ వాళ్ళ అమ్మ నేల మీద ఉన్న బొమ్మలను చూసి ఆశ్చర్యపోయింది. సక్రూను లేపింది. వాళ్ళ నాన్నను పిలిచింది. "చూడయ్యా! మనోడు గుహలో ఉన్న బొమ్మలన్నీ ఎట్టా గీశాడో చూడు" అంది. "అవునే సిత్రంగా ఉంది. ఎంత బాగా గీశాడో! ఇట్టా సూశాడో లేదో అట్టా పట్టేశాడు. నిజంగా బాగా వేశావురా! అని పొగిడాడు సక్రూ వాళ్ళ నాన్న. "నా బాబే! నా బంగారు కొండా! నాదిస్టే తగిలేలా ఉందిరా" అంటూ సంబరపడిపోయింది తల్లి. సక్రూకు చాలా గర్వంగా, సంతోషంగా అనిపించింది.

ఇక ఆ రోజు మొదలు సక్రూ అడవిలో తాను చూసిన చెట్లు, లతలు, కొండలు, వాగులు, జలపాతాలు గీయసాగాడు. పక్షులు, జంతువులు, ఇంట్లో వస్తువులు ఇలా వేటిని చూస్తే వాటిని చిత్రాలుగా గీసేవాడు. ఇవన్నీ కూడా సుద్దముక్కతోనో, బొగ్గు ముక్కతోనో లేకపోతే మట్టిలో పుల్లతోనో గీసేవాడు. సక్రూ నేలమీదే కాదు ఇంటి గోడల పైన గీసేవాడు.

4th Telugu Reader Combined Book.indd 54 7/15/2019 8:31:28 PM



“ కొన్ని రోజుల తర్వాత ఈ చిత్రాలకు రంగులు వేస్తే ఎలా ఉంటుందా?” అని ఆలోచించాడు. ఆలోచన వచ్చిందే తడవు ఎర్రమట్టి, పసుపు ,కుంకుమ, ముగ్గు వీటితో రంగులు అద్దాడు. ఆ చిత్రాలు ఇంకా కళకళలాడి పోయాయి. రంగులకు కూడా రకరకాల ఆకులు, కాయలు, దుంపలు వాడేవాడు. స్నేహితులంతా చుట్టూ చేరి సక్రూ గీసిన బొమ్మలను ఆసక్తిగా చూసేవారు.

ఆ ఊరికి వనజ టీచర్ కొత్తగా వచ్చింది. ఆమె ఒక రోజు సక్రూ ఇంటికి వచ్చింది. సక్రూ గీసిన బొమ్మలను చూసి ఆశ్చర్యపోయింది. “అరే! నువ్వు ఇంత బాగా బొమ్మలు గీశావు! ఎక్కడ నేర్చుకున్నావు?” అని అడిగింది. సక్రూ నవ్వుతూ “ఎక్కడా నేర్చుకోలేదు. నేనే చూసి వేస్తున్నాను. అదిగో అక్కడ దూరంగా కొండ దగ్గర పెద్ద గుహ ఉంది. ఆ గుహలో గోడల మీద బొమ్మలు చూశాను. నాకూ బొమ్మలు గీయాలనిపించింది. ఇదిగో! ఇలా చూసినవన్నీ గీస్తున్నా టీచర్! అన్నాడు.

“నువ్వు చాలా బాగా గీస్తున్నావ్, నాతో కూడా రా! నా దగ్గర తెల్ల కాగితాలు, చార్టులు, పెన్సిల్, రబ్బరు, రంగు పెన్సిళ్ళు ఉన్నాయి. ఇస్తాను. వాటితో బొమ్మలు వేయడం సాధన చెయ్యి. నువ్వు గొప్ప చిత్రకారుడిని అవుతావు” అంది టీచర్.

అలాగే టీచర్! సక్రూ కళ్ళు ఆనందంతో మెరిసాయి. టీచర్‌తో వెళ్ళి సక్రూ చిత్రాలు వేయడానికి కావలసినవన్నీ తెచ్చుకున్నాడు.

4th Telugu Reader Combined Book.indd 55 7/15/2019 8:31:28 PM

ఆ రోజు నుండి సక్రూ జీవితమే మారిపోయింది. సక్రూ దృష్టి మనుషుల మీదకు మళ్ళింది. మనిషి ముఖకవళికలు గమనించేవాడు, గీసేవాడు. క్రమంగా అతనికి మనుషుల రూపురేఖలు అందరివీ ఒకేలా ఉండవనే విషయం అర్థమయింది. మెల్లగా మనిషి ముఖాలలో వివిధ హావభావాలు అంటే కోపంతో ఉన్న ముఖాలు, నవ్వుతో ఉన్న ముఖాలు, ఆనందంగా ఉండే ముఖాలు, ఏడుపు ముఖాలు ఇలా రకరకాల ముఖాలు గీశాడు. ఇంకా మనుషుల ఆకారాలను పొట్టిగా, పొడవుగా, లావుగా, సన్నగా, అందంగా భయంకరమైన రాక్షసుడుగా ఇలా ఊహించి గీయడం ప్రారంభించాడు. అన్నీ వనజ టీచర్‌కు చూపించేవాడు.

ఒకరోజు వనజ టీచర్ "సక్రూ! పట్నంలో చిత్రకారులకు పోటీ పెడుతున్నారు. నువ్వు నీకు నచ్చిన చిత్రం వేసి ఇవ్వు. నేను పోటీకి పంపుతాను" అన్నది. సక్రూ ఇంటికి వచ్చి ఆలోచించాడు. అందరూ మెచ్చుకునేలా తను ఓ చిత్రం గీయాలి అనుకున్నాడు. వెంటనే తన చిత్రం గీయడం మొదలుపెట్టాడు. కొండలు వేశాడు. వాగులు వేశాడు. తన వాళ్ళ వస్త్రధారణ, తన వాళ్ళు ఉపయోగించే పాత్రలు, వస్తువులు, ఇల్లు ఆ చిత్రంలో గీశాడు. తన చుట్టూ ఉన్న ప్రపంచం అంతా కళ్ళకు కట్టినట్టుగా చిత్రం వచ్చింది. తీసుకెళ్ళి టీచర్‌కు చూపించాడు. సక్రూ గీసిన చిత్రం చూసి వనజ టీచర్ ఆశ్చర్యపోయింది. "చాలా బాగా గీశావు. శభాష్ సక్రూ!" అంటూ ఆనందంగా పొగిడింది. "నువ్వు భవిష్యత్తులో గొప్ప చిత్రకారుడివి అవుతావు అంది.

సక్రూ గీసిన చిత్రాన్ని పోటీకి పంపింది వనజ టీచర్. ఆ సంవత్సరం జరిగిన చిత్రాల పోటీతో సక్రూ గీసిన చిత్రానికి ప్రథమ బహుమతి వచ్చింది. సక్రూ గీసిన చిత్రం, అతని ఫోటో అన్ని వార్తా పత్రికల్లో ప్రచురించారు. అది చూసుకున్న సక్రూ ఆనందానికి అవధులు లేవు. సక్రూ తల్లిదండ్రులు సంబరపడిపోయారు.



I వినండి- ఆలోచించి చెప్పండి



అ) సక్రూకు అడవిలో ఏమేమి కనిపించాయి? అడవిలో ఇంకా ఏమేమి ఉంటాయో చెప్పండి?

ఆ) సక్రూ బొమ్మలు గీయడం ఎలా నేర్చుకున్నాడు? ఎవరైనా ఏదైనా పనిని ఎలా నేర్చుకుంటారు?

4th Telugu Reader Combined Book.indd 56 7/15/2019 8:31:28 PM

II ధారాళంగా చదవండి – అర్థం చేసుకొని చెప్పండి – రాయండి



(అ) కింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా దేని తర్వాత ఏం జరిగిందో అంకెలతో సూచించండి.

1. చిత్రలేఖనం పోటీలో బహుమతి వచ్చింది. ( )
2. సక్రూ ఇంటి గోడల మీద బొమ్మలు గీశాడు. ( )
3. బొమ్మల కేసీ కళ్ళప్పగించి చూశాడు. ( )
4. సక్రూ ఒకరోజు అడవిలోని గుహలోకి వెళ్లాడు. ( )
5. పల్లె చిత్రం గీశాడు. ( )
6. మనుషుల ముఖాలు గీయటం ప్రారంభించాడు. ( )
7. బొమ్మలకు రంగులు అద్దటం కూడా చేశాడు. ( )

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం

1. కొండ	=	గిరి
2. బువ్వ	=	అన్నం
3. సాధన	=	అభ్యాసం
4. దృష్టి	=	చూపు
5. చిత్రాలు	=	బొమ్మలు

ఆ) వ్యతిరేక పదాలు

1. రాత్రి	×	పగలు
2. ఉదయం	×	సాయంత్రం
3. పిల్లలు	×	పెద్దలు
4. ఆసక్తి	×	విరక్తి
5. నిజం	×	అబద్ధం

4th Telugu Reader Combined Book.indd 57 7/15/2019 8:31:28 PM

ఇ) జతపరచండి:

1. సక్రూ	–	గుహలు
2. బొమ్మలు	–	టీచరు
3. రాక్షసుడు	–	చిత్రకారుడు
4. వనజ	–	భయంకరుడు

IV కింది పదాలను చదవండి – సొంత మాటల్లో రాయండి

1. అడవి : ----------
2. నాట్యం : ----------
3. ఉదయం : ----------
4. బంగారు : ----------
5. గుహ : ----------

V కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. సక్రూ వాళ్ళ అమ్మ నాన్న ఏమి అమ్ముకొని బతికేవారు?

   జ: ---------- ----------

2. అడవిలో వెళుతున్న సక్రూను ఏవేవి పలకరించాయి?

   జ: ---------- ----------

3. సక్రూ గుహలో ఏం చూశాడు?

   జ: ---------- ----------

4. సక్రూకు ఎందుకు నిద్ర పట్టలేదు?

   జ: ---------- ----------

4th Telugu Reader Combined Book.indd 58 7/15/2019 8:31:29 PM

5. సక్రూ బొమ్మలు గీయడం ఎలా నేర్చుకున్నాడు?

జ: ---------- ----------

VI భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యాలను గమనించండి. క్రియా పదాలకు ముందు విశేషణం చేర్చి రాయండి.

ఉదా॥ లత పాట పాడింది.

లత పాట చక్కగా పాడింది.

1. ఈశ్వర్ పరిగెత్తాడు.

---

2. అభిజ్ఞ నాట్యం చేసింది.

---

3. వహీనా బొమ్మలు గీసింది.

---

4. సింహం గర్జించింది.

VII ప్రణాళికా పని:



వార్తాపత్రికలు చూడండి. మీకు ఆసక్తి కలిగించే ప్రకృతికి సంబంధించిన చిత్రాలు సేకరించండి. వాటిని గురించి మాట్లాడండి

4th Telugu Reader Combined Book.indd 59 7/15/2019 8:31:29 PM

VIII నేనివి చేయగలనా?

1. పల్లె చిత్రం కథను సొంతమాటలో చెప్పగలను.	ఔను/ కాదు
2. సక్రూలో నచ్చిన గుణాల గురించి చెప్పగలను.	ఔను/ కాదు
3.. కథలను దారాళంగా చదవగలను. దేని తరువాత ఏమి జరిగిందో చెప్పగలను.	ఔను/ కాదు
4. సక్రూ గురించి సొంతమాటల్లో రాయగలను.	ఔను/ కాదు
5. సూచనలకు తగిన చిత్రాన్ని గీసి, రంగులు వేసి దాని గురించి రాయగలను.	ఔను/ కాదు

4th Telugu Reader Combined Book.indd 60 7/15/2019 8:31:30 PM

11 శ్రీకృష్ణదేవరాయలు



ఆంధ్రభోజుడుగా పేరు పొందిన ప్రముఖ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు. (క్రీ.శ.1487-1530) విజయనగర పాలకుల్లో శ్రీకృష్ణదేవరాయలు సుప్రసిద్ధుడు. రాయల పరిపాలనా కాలం (క్రీ.శ.1509 నుండి1530 వరకు). ఆ కాలంలో ప్రపంచంలోని ఎన్నో నగరాల కంటే విజయనగరమే అందమైనది, సంపన్నమైంది, పెద్దది విజయనగరమే అని పాశ్చాత్య చరిత్రకారుల అభిప్రాయం.

విజయనగర సామ్రాజ్యాన్ని మూడు వంశాలు పాలించాయి. మొదటిది సంగమ వంశం. రాజ్య స్థాపకులు హరిహరరాయలు, బుక్క రాయలు ఆ వంశంలో చివరి రాజు విరూపాక్షరాయలు అతని తరువాత సాళువ వంశం విజయనగరాన్ని పరిపాలించింది.

సాళువ వంశస్థాపకుడు సాళువ నరసింహరాయలు (క్రీ.శ.1490-1503) అతని తర్వాత ఇమ్మడి నరసింహరాయలు కొద్ది కాలం (క్రీ.శ.1503-1506) పరిపాలించాడు. విజయనగరాన్ని పరిపాలించిన మూడవ వంశం తుళువ వంశం. ఈ వంశంలో తుళువ నరస నాయకుని కుమారులైన 1) వీరనరసింహరాయలు 2) శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పాలించారు. శ్రీకృష్ణదేవరాయలు అత్యంత ప్రసిద్ధ విజయనగర సామ్రాజ్య చక్రవర్తి. సాళువ నరసనాయకుడి వద్ద మహాదండనాయకుడుగా పనిచేసిన తుళువ నరసనాయకుని మూడవ కుమారుడు శ్రీకృష్ణదేవరాయలు. నరసనాయకుడు పెనుకొండలో ఉండగా, రెండవ భార్య నాగలాంబకు జన్మించాడు కృష్ణదేవరాయలు. ఈయన పాలనలో విజయనగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకున్నది. రాయలను తెలుగు మరియు కన్నడ ప్రజలను పరిపాలించిన గొప్ప

4th Telugu Reader Combined Book.indd 61 7/15/2019 8:31:30 PM



చక్రవర్తులలో ఒకడిగా అభిమానిస్తారు. సాహిత్యంలో ఈయన ఆంధ్రభోజుడుగా మరియు కన్నడ రాజ్య రమారమణగా కీర్తించబడినాడు. రాయలకు ప్రధాన మంత్రి తిమ్మరుసు. శ్రీకృష్ణదేవరాయలు సింహాసనం అధిష్ఠించడానికి తిమ్మరుసు చాలా దోహదపడినాడు. కృష్ణరాయలు తిమ్మరుసును పితృసమానునిగా గౌరవించి "అప్పాజీ" (తండ్రిగారు) అని పిలిచేవారు. రాయలు, తుళువ నరసనాయకుని రెండవ భార్య అయిన నాగలాంబ (తెలుగు ఆడపడుచు) కుమారుడు. ఇతను ఇరవై సంవత్సరాల వయసులో ఫిబ్రవరి 4, 1509న విజయనగర రత్నసింహాసనాన్ని అధిష్ఠించాడు.

రాయలు విజయనగరాధీశులందరిలోకి చాలా గొప్పవాడు. గొప్ప రాజనీతిజ్ఞుడు, సైన్యాధికారి, భుజబల సంపన్నుడు, ఆర్థిక వేత్త, మత సహనం కలవాడు, వ్యూహ నిపుణుడు, పట్టిన పట్టు విడువని వాడు. కవి పోషకుడు, రాజ్య నిర్మాత మొదలగు సుగుణాలు కలవాడు. ఇతను దక్షిణ భారతదేశం మొత్తం ఆక్రమించాడు. ఉదయాన్నే లేచి వ్యాయామం, కుస్తీ, గుర్రపు స్వారీ, కత్తి సాము మొదలైనవి చేయడం వల్ల చక్కని కండలు తిరిగిన దేహ సౌష్ఠవాన్ని పొందాడు. సైనిక విద్యలలో ఆరితేరిన రాయలు ముఖ్యంగా గుర్రాన్ని నడపడంలో, కత్తి సాములో ఎంతో నేర్పు ప్రదర్శించేవాడు.

సాహిత్య పోషణ:-

కృష్ణదేవరాయలు స్వయంగా కవిపండితుడు కూడా కావడంతో ఇతనికి "సాహితీ సమరాంగణ సార్వభౌముడు" అని బిరుదు కలదు. ఈయన స్వయంగా సంస్కృతంలో జాంబవతీ కళ్యాణము, మదాలసా చరితం, రసమంజరి తదితర గ్రంథాలను, తెలుగులో ఆముక్తమాల్యద లేక గోదాదేవి కథ

4th Telugu Reader Combined Book.indd 62 7/15/2019 8:31:31 PM

అనే గ్రంథాన్ని రచించాడు. రాయల ఆస్థానానికి భువనవిజయంలో అల్లసాని పెద్దన, నంది తిమ్మన, దూర్జటి, మాదయ్యగారి మల్లన (కందుకూరి రుద్రకవి), అయ్యలరాజు రామభద్రుడు, పింగళి సూరన, రామరాజభూషణుడు (భట్టుమూర్తి), తెనాలి రామకృష్ణుడు అనే ఎనిమిది మంది కవులు ఉండేవారని ప్రతీతి. వీరు "అష్టదిగ్గజములు"గా ప్రఖ్యాతి పొందారు.

వర్తకం- వ్యాపారం:-

విదేశీ వ్యాపారం వల్ల ఆదాయం పెరుగుతుందని గ్రహించారు రాయలు. విజయనగర సామ్రాజ్యంలో తళ్ళికోట వంటి రేవు పట్టణాలు 300 పైగా ఉండేవని తెలుస్తోంది. రాజధానిలో వ్యాపారం విస్తృతంగా సాగేది. పర్షియా, అరేబియాల నుంచి గుర్రాలు, సింహళం, బర్మాల నుండి సుగంధ ద్రవ్యాలు వచ్చేవి. నూలు బట్టలు, అద్దకాలు, నీలి మొదలైన రంగులు, బియ్యం, పంచదార, కొబ్బరి, టేకు, చందనం, మిరియాలు, లవంగాలు, అల్లం ప్రధానంగా ఎగుమతి అయ్యేవి. వస్తు మార్పిడి స్థానంలో ద్రవ్య చలామణి పెరిగింది.

మతం:-

రాయలకు మత దురభిమానం లేదు. అతడు వైష్ణవుడైన ఇతర మతాలను సహించాడు, ఆదరించాడు. మతాల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడటానికి ఎన్ని చెయ్యాలో అన్నీ చేశాడు. ముస్లిములను తన సైన్యంలోనికి తీసుకున్నాడు. ప్రార్థనాదులకు సౌకర్యాలు కల్పించాడు.

రాయల చరమదశ:-

కృష్ణరాయల జీవితంలో క్రీ.శ.1523 నుండి కృష్ణ పక్షం మొదలైంది. అతనికి తిమ్మరుసుతో అభిప్రాయ భేదాలు వచ్చాయి. సుస్థిర సామ్రాజ్యాన్ని స్థాపించాలనుకున్న రాయలు తిమ్మరుసు వద్దంటున్నా ఆరేండ్ల వయసున్న తన కొడుకు తిరుమలరాయలకు పట్టం కట్టాడు. క్రీ.శ. 1524లో తిరుమలరాయలు మరణించాడు.

రాజ్య వారసత్వ సమస్య రాయలను కలత పెట్టింది. తన అనంతరం సింహాసనాన్ని అధిష్ఠించడానికి అర్హులెవరో నిర్ణయించవలసిన అవసరం ఏర్పడింది. చాలా రోజులు ఆలోచించి తన తర్వాత సింహాసనాన్ని ఎక్కదగినవాడు సవతి తల్లి కుమారుడు అచ్యుత దేవరాయలే అని నిర్ణయించాడు. ఆ సమయంలో అచ్యుత దేవరాయలు చంద్రగిరిలో ఉన్నాడు. అతనిని విజయనగరానికి రమ్మని రాయలు ఆజ్ఞాపించాడు. అచ్యుతదేవరాయలు విజయనగరం చేరకముందే రాయల ఆరోగ్యం క్షీణించింది. చెల్లప్ప అనే బ్రాహ్మణుని ప్రధానమంత్రి పదవిలో నియమించి ,అచ్యుతదేవరాయలు రాజధానికి వచ్చేంత వరకు రాజ్యాన్ని పరులవశం కాకుండా కాపాడమనీ, అతనికి రాజ్యాన్ని అప్పగించమని రాయలు మరణించాడు.

4th Telugu Reader Combined Book.indd 63 7/15/2019 8:31:31 PM



అభ్యాస వేదిక

I

పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. విజయనగర సామ్రాజ్యాన్ని ఎవరు స్థాపించారు?

జ: ---------- ----------

2. కృష్ణదేవరాయల బాల్యాన్ని గుర్చి రాయండి.

జ: ---------- ----------

---------- ----------

3. రాయల కళాపోషణను తెలియజేయండి.

జ: ---------- ----------

---------- ----------

4. రాయల చరమదశ ఏవిధంగా గడిచింది?

జ: ---------- ----------

---------- ----------

4th Telugu Reader Combined Book.indd 64 7/15/2019 8:31:31 PM

12

చదువు – ఆనందించు

పడవలు చేద్దాం

రారండోయ్ రారండి ... పిల్లల్లారా రారండి

మబ్బులనెక్కి వస్తున్నా – పడవలు చేయగ రారండి!!



సముద్రాలను నింపుకొని

మేఘాలల్లో దాచుకుని

చిటపట చినుకుల రూపంలో

మురిపెంగానే వస్తున్నా!

ఆనందాలే హద్దులుగా

ఆడుకుందాం రారండోయ్!!

కుండపోతగా కురుస్తూ

వాగులు వంకలు దాటుతూ

చెరువులు కుంటలు నింపుతూ

మీ ఇళ్ళ ముంగిట కొస్తున్నా!

సంతోషంగా గంతులు వేస్తూ

చిందులు వేయగ రారండోయ్!!



వస్తువులన్నీ తేవడానికి

బజారునంతా చుట్టేద్దాం

డబ్బులు దాచిన హుండీలనూ

బద్దలుకొట్టి తీసుకువద్దాం!

4th Telugu Reader Combined Book.indd 65 7/15/2019 8:31:32 PM

ఊళ్లో ఉన్న పిల్లలందరూ
పరుగు పరుగునా రారండోయ్!!



ఎరుపు, పసుపు, నీలం, పచ్చ
మెరుపు కాగితాలన్నిటితో
భలే భలేగా పడవలు చేస్తూ
వర్ణశోభితం చేసేద్దాం!
కలసి మెలసి మీరంతా
సందడి చేయగ రారండోయ్!!

వానల్లోనూ తడిసిన వెరవక
చెత్తలోనా ఇరికిన బెదరక
చెదరని బాల్యపు గుర్తులకోసం
నావకు నడకను నేర్పిద్దాం!
ఆలోచనలకు పదును పెడుతూ
అందరూ ఒక్కటై రారండోయ్!!



నాతరమా నీతరమా అని
సోమరితనాన్ని దరిరానీకు
కష్టంలోనే ఫలితముందనీ
కలసి ముందుకు నడుద్దాం!!
రారండోయ్ రారండోయ్.... పిల్లల్లారా రారండోయ్.

4th Telugu Reader Combined Book.indd 66 7/15/2019 8:31:33 PM

13 డా. బి.ఆర్. అంబేడ్కర్

చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



1. చిత్రంలోని గొప్ప వ్యక్తి ఎవరో చెప్పండి.
2. భారత రాజ్యాంగానికి అంబేడ్కర్ చేసిన సేవలను తెలపండి.
3. పాఠం చదవండి. అర్థంగాని పదాలు కింద గీత గీయండి.

4th Telugu Reader Combined Book.indd 67 7/15/2019 8:31:34 PM

దళితవాడలో పుట్టి
పేదరికంలో పెరిగి
బడిలో చివరన
గుడికి దూరంగా

కులతత్వపు అడ్డుగీతలు
కోటి ప్రశ్నలు లేవనెత్తగ
ఎటు చూసినా అజ్ఞానం
చుట్టూరా అంధకారం

బాధలు– ఈసడింపులు
బానిస బ్రతుకుల విముక్తి కోసం
దేశాలెన్నో తిరిగి తిరిగి
శాస్త్రాలెన్నో చదివి చదివి

మానవత్వపు విలువలు పెంచి
మతతత్వానికి హద్దులు చెరిపి
నీవు కూర్చిన రాజ్యాంగం
జాతి జనుల కరదీపం

దీనులకు నిరుపేదలకు
బతుకునిచ్చిన అంబేడ్కర్
ఋణపడ్డది నీకు భారత జాతి

4th Telugu Reader Combined Book.indd 68 7/15/2019 8:31:34 PM

సారాంశం:-

డాక్టర్ అంబేడ్కర్ దళిత వర్గంలో (14.4.1891) జన్మించారు. పేదరికంలో పెరిగారు. బడిలో అతన్ని చివరన కూర్చోబెట్టేవారు. గుడికి రానిచ్చేవారు కాదు. అందుకు భారతదేశ సంఘంలోని కులతత్వమే కారణం. ఆ చాదస్తపు సమాజపు పోకడలను మార్చడానికి ఆయన ఎదురుతిరిగి ఈసడింపులకు గురి అయ్యారు. దేశాలెన్నో తిరిగారు. శాస్త్రాలెన్నో చదివారు. మానవత్వపు విలువలు పెంచే రచనలెన్నో చేశారు. మన 'రాజ్యాంగం' రూపులు దిద్దారు. భారత జాతీయులకు కరదీపికగా, దీనులకు, నిరుపేదలకు బ్రతుకు మార్గం చూపించిన మహా వ్యక్తిగా పేరు పొందారు. భారత జాతి యావత్తూ ఆయనకు ఋణపడి ఉన్నది



అభ్యాస వేదిక:

I వినండి, ఆలోచించి చెప్పండి.



అ) పై కవితను రాసింది ఎవరు?

ఆ) అంబేడ్కర్ సమాజానికి చేసిన సేవ ఎట్టిది?

ఇ) కులతత్వాన్ని నీవు అంగీకరిస్తావా? ప్రతిఘటిస్తావా?

II ధారాళంగా చదవండి అర్థం చేసుకుని చెప్పండి రాయండి:



అ) గేయంలో కింది పదాలను చదవండి. ఇలాంటి పదాలను మరికొన్నింటిని గుర్తించి గీత గీయండి.

1) కరదీపం

2) హద్దులు

3) విముక్తి

4) ఋణం

4th Telugu Reader Combined Book.indd 69 7/15/2019 8:31:34 PM

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. విముక్తి = విడుదల
2. అంధకారం = చీకటి
3. కరదీపం = దివిటీ
4. అజ్ఞానం = తెలివిలేమి

ఆ) వ్యతిరేక పదాలు

1. చివర × మొదట
2. బాధ × సంతోషం
3. దూరం × దగ్గర
4. ప్రశ్న × జవాబు

ఇ) జతపరచండి:

1. మానవత్వం - 14-4-1891
2. అంబేడ్కర్ - విడుదల
3. విముక్తి - మంచి లక్షణాలు
4. మహావ్యక్తి - గొప్ప మనిషి

IV కింది పదాలను చదవండి - సొంత మాటల్లో రాయండి

1. పేదరికం : ----------
2. అంధకారం : ----------
3. కులతత్వం : ----------
4. అడ్డుగీత : ----------
5. ఈసడింపు : ----------
6. బానిస : ----------

4th Telugu Reader Combined Book.indd 70 7/15/2019 8:31:34 PM

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. అంబేడ్కర్‌ను బాధించిన సంఘటనలు ఏవేవి?

జ: _____

2. అంబేడ్కర్ మానవ జాతికి చేసిన సేవలు ఎలాంటివి?

జ: _____

3. అంబేడ్కర్ పుట్టుక మరియు విద్యాభ్యాసం ఎలాంటిది?

జ: _____

4. అంబేడ్కర్ సాధించిన ఉత్తమ కార్యాలు రాయండి?

జ: _____

VI భాషను గురించి తెలుసుకుందాం.



కాలాలు – భూతకాలం

అ) కింది వాక్యాలను చదవండి. గమనించండి.

1. సంయుక్త పాట పాడింది.
2. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి విహార యాత్రకు వెళ్ళారు.
3. ఆదిత్య నిన్న హైదరాబాదు వెళ్లాడు.
4. నక్క సింహం దగ్గరకు వెళ్ళింది.
5. రైతు చెరకు పంట వేశాడు.

పై వాక్యాలలో పాడింది ,వెళ్ళారు ,వెళ్ళాడు ,వెళ్ళింది, వేశాడు. ఈ పదాలు జరిగిపోయిన పనిని గురించి తెలుపుతున్నాయి కదా! ఇలా జరిగి పోయిన పనిని తెలిపే పదాలను, భూతకాలపు పదాలని జరిగిపోయిన కాలాన్ని 'భూతకాలం' అని అంటారు.

4th Telugu Reader Combined Book.indd 71 7/15/2019 8:31:34 PM

ఆ) కింది వాక్యాలను చదవండి. భూతకాలాన్ని తెలిపే పదాల్ని గుర్తించి రాయండి.

1. పక్షులు వినువీధిలో ఎగురుతున్నాయి.
2. రవీంద్రనాథ్ ఠాగూర్ నోబల్ బహుమతి పొందడం ద్వారా విశ్వవిఖ్యాతి పొందారు.
3. ఎందరో వీరులు తమ ప్రాణాలు ధారపోసి మనకు స్వాతంత్రం సంపాదించి పెట్టారు.
4. భగీరథుడు గంగను భూమి మీదకు తేవడం ద్వారా కీర్తిని పొందాడు.
5. సుధా చంద్రన్ నాట్యం చేసింది.

VII ప్రణాళికా పని:

అ) సూచనల ఆధారంగా గళ్ళు పూరించండి.

1. వెన్నెలనిచ్చే మామ
2. కారాన్ని ఇచ్చే కాయ
3. కొక్కొరొక్కో అనేది
4. అందరూ వేడుకగా చేసుకొనేది
5. వారానికి రోజులు



VIII నేనివి చేయగలనా?

1. గేయాన్ని రాగంతో పాడగలను. ఔను/కాదు.
2. అంబేడ్కర్ జీవిత విశేషాలను సొంత మాటల్లో చెప్పగలను. ఔను/కాదు.
3. గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. ఔను/కాదు.
4. గేయాన్ని పొడిగించగలను. ఔను/కాదు.

4th Telugu Reader Combined Book.indd 72 7/15/2019 8:31:35 PM

తెలుసుకుందాం



అంబేడ్కర్ పూర్తిపేరు “భీంరావ్‌రాంజీ అంబేడ్కర్”. మన భారతదేశ రాజ్యాంగ రచనలో ఈయన ముఖ్యపాత్ర వహించాడు. ప్రజలందరూ కులమత భేదాలు లేకుండా సమానత్వంతో జీవించాలని కలలుగన్నాడు.



చిత్రం చూడండి రంగులు వేయండి.



4th Telugu Reader Combined Book.indd 73 7/15/2019 8:31:35 PM

14 మారిన అలవాటు

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి.



1. చిత్రాలు పరిశీలించండి. ఏ చిత్రం ఏ భావాన్ని తెలియజేస్తున్నది.
2. చిత్రాల్లో రకరకాల భావాలున్నాయి కదా! ఎలా ఉంటే బాగుంటుంది.
3. మీరు ఎలా ఉండాలని అనుకుంటున్నారు? ఎందుకు?

4th Telugu Reader Combined Book.indd 74 7/15/2019 8:31:36 PM



మనందరికీ కొన్ని మంచి అలవాట్లు ఉంటాయి. కొన్ని మంచి అలవాట్లు ఉండవు. మంచి అలవాట్లను అందరూ మెచ్చుకుంటారు. ఏదైనా చెడు అలవాటు ఉంటే అందరూ దాన్ని గురించే మాట్లాడుతారు. ఈ చెడు అలవాట్లను మార్చుకోవడం కష్టమేమీ కాదు. ఈ కథను చదివి తెలుసుకోండి.

“అందరూ రండీ... ఆనందించండి.”

“గోపి గారి ముఖంలో సీమటపాకాయ చిటపటలు. భూచక్రాల చరచరలు, చిచ్చుబుడ్ల తుస్....బుస్...లు”

సమయం: ఎప్పుడైనా, స్థలం: 4వ తరగతి గది.”

ఇలా నల్లబల్లపై ఎవరో రాశారు. తరగతిలోకి వెళుతున్న గోపి దాన్ని చూడలేదు అతడెప్పుడూ అటూ ఇటూ చూడడు తాను చేస్తున్న పనిపైననే ఏకాగ్రతగా ఉంటాడు.

“ఒరేయ్! గోపి ఆగరా ఆగు. ఇది చూశావా?” వెనుక నుండి వస్తున్న ‘సత్తి’ అన్నాడు. గోపీని పిలిచాడు. బోర్డు మీద రాసిన ప్రకటన చూపించాడు.

గోపి చూశాడు. విస్తుబోయాడు, ఉడికిపోయాడు. ఉన్నట్లుండి ఊగిపోయాడు. పళ్ళు కొరుక్కున్నాడు.

4th Telugu Reader Combined Book.indd 75 7/15/2019 8:31:37 PM

అసలు ఇంతకూ ఆ ప్రకటన ఎవరు రాశారు? గోపి అంటే గిట్టనివాళ్ళు రాశారు. గోపి అంటే అసలు ఎందుకు గిట్టదబ్బా?

గోపి – అదే గోపాలరావు – మంచి అబ్బాయి. తరగతిలో అందరికంటే మిన్నగా ఉంటాడు. తరగతిలో ఏమిటిలెండి! అసలు ఆ బళ్ళోనే అతడు మిన్న అనుకోవచ్చు.

కథలు చెబుతాడు. కథలు రాస్తాడు. నాటకాలు వేస్తాడు.... పాటలు పాడతాడు. ఆటలు కూడా బాగా ఆడతాడు.

అతని రచనలు పాఠశాల పత్రికలో వస్తాయి. ఒకటి రెండు కథలు ఓ పిల్లల పత్రికలో కూడా అచ్చయ్యాయిలెండి. అందుకని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి దగ్గర నుంచి, అందరు ఉపాధ్యాయులూ... అతడంటే మక్కువ చూపుతారు.

అందుకనే మరి! గోపి అంటే కొందరికి గిట్టదు. ఆ గిట్టని వాళ్ళే అతన్ని ఉడికించాలని ఎప్పుడూ ఏదో ఒకటి చేస్తూ ఉంటారు.

అటువంటివాటిలో ఈ ప్రకటన ఒకటి. గోపి ఎలా ఉడుక్కుంటాడు? అని మీకు కూడా తెలుసుకోవాలని ఉంది కదా!



గోపి నాలుగో తరగతి చదువుతున్నాడు. అతని మంచితనం గూర్చి పెద్దగా చెప్పుకుంటున్నాం కదా! కాని అతనిలో కొన్ని దురలవాట్లు కూడా ఉన్నాయి.

ఇంతకీ ఆ "దురలవాట్లు" ఏమిటనుకుంటున్నారు?

అదే ముఖం చిటపటలాడించడం, కళ్ళు చికిలించటం, చెవులు రిక్కబొడవటం, అప్పుడప్పుడూ చిరచిరలాడటం ఇవండీ! అసలు ముఖ్యమైన దురలవాట్లు.

అప్పుడు చూడాలి అతని ముఖాన్ని! దానిలోని అందవికారాన్ని! 'ఈ పద్ధతి మంచిది కాదని' వాళ్ళ నాన్న ఎన్నో సార్లు చెప్పాడు. వాళ్ళమ్మ కూడా గోపి ముఖాన్ని చిటపటలాడించినప్పుడల్లా .... కేకలు వేస్తూనే ఉంటుంది.

4th Telugu Reader Combined Book.indd 76 7/15/2019 8:31:38 PM



"ఒరేయ్ ముఖం అలా పెట్టడం మంచిది కాదురా! కాస్త మంచిగా ఉంచుకోరా! అని.

"ఆయ్" అంటాడు గోపి.

తన పద్ధతి మాత్రం మార్చుకోడు.

ఆ ప్రకటన చదివిన గోపి... గబగబా తరగతి గదిలోకి వెళ్ళాడు. ప్రకటన అక్షరాలు గుర్తుపట్టి అది ఎవరు రాశారో ఊహించుకున్నాడు.

"తప్పకుండా అది 'యాదిగాడు' – అంటే యాదగిరి పనే!" అని అనుకున్నాడు.

యాదగిరి తరగతిలో తన మిత్రబృందంతో మధ్యన కూర్చొని ఉన్నాడు. కూర్చున్నవాడల్లా గోపీని చూసి వెకిలిగా నవ్వాడు. చాటుగా వెక్కిరించాడు. అతనితోపాటు మిత్ర బృందం కూడా వంత పాడింది.

అప్పటికి ఇంకా ఉపాధ్యాయుడు రాలేదు.

అందుకనే వాళ్ళకు అప్పుడు 'ఆటవిడుపు'లాగా ఉంది. ఉన్నట్లుండి మిత్రబృందం గొల్లుమన్నది.

గోపి తమాయించుకున్నాడు. పుస్తకం ఒకటి తీసుకుని చదువుకోవడం మొదలు పెట్టాడు.

ఇంతలో ఉపాధ్యాయుడు వచ్చారు. గోపీని గమనించారు. ఏమైంది అని అడిగారు. గోపి ఏమీ మాట్లాడలేదు. "గోపీ! ఎవరో ఏదో అన్నారని అలా ఉడుక్కోవద్దు. నీలోని బలహీనతను ఆసరాగా చేసుకుని వాళ్ళు నిన్ను ఉడికించాలని చూస్తున్నారు కదా! నీవు నీ అలవాటును మార్చుకో. ఎవరైనా కావాలని మనల్ని రెచ్చగొట్టినా మనం కోపం తెచ్చుకోకూడదు, ఉడుక్కోగూడదు" అని ఉపాధ్యాయుడు గోపీతో అనునయంగా చెప్పారు. గోపీకి మాత్రం మనసంతా అదోలా ఉంది. బడి అయిపోయింది.

గోపి నేరుగా ఇంటికి వెళ్ళాడు.

ఆ రోజు అతని మనస్సంతా అదోలా ఉన్నది.

వాళ్ళ అమ్మ "అరే గోపి! అంగడికి పోయి...." అని అన్నదో లేదో ... గోపి ఎగిరిపడ్డాడు " పెద్ద" కోపం వచ్చేసింది.

"ఎప్పుడూ నేనే తేవాలా? ఇప్పుడు నేను చదువుకోవాలి" అని అన్నాడు.

4th Telugu Reader Combined Book.indd 77 7/15/2019 8:31:40 PM

వాళ్ళ అమ్మ ఊరుకోలేదు. కోపగించుకుంది. గోపి అంతకంటే గొప్పగా కోపగించుకున్నాడు. చిటపటలాడాడు, చిరచిరలాడాడు. చెవులు రిక్కించాడు. కళ్ళు చికిలించాడు. ముఖం చిట్లించాడు.

అలా శివమెత్తిన గోపీకి బడి గోడమీది ప్రకటన జ్ఞాపకం వచ్చింది.

ఎదురుగా గోడ మీద అద్దం ఉంటే దాని వైపు దృష్టి మళ్ళించాడు. అద్దంలో అందంగా కనిపించాల్సిన తన ముఖం కోపం వల్ల అందవికారంగా కనిపించింది. కళ్ళు చికిలించికుపోయి 'గుడ్లగూబ' కళ్ళలా తయారయ్యాయి. ముక్కు నిక్కబొడుచుకుని 'గద్ద ముక్కులా' తయారైంది. తన ముఖం తనకే అసహ్యంగా కనిపించింది.



"అయ్యో!" తన ముఖం ఇలా ఉందేమిటి? అనుకున్నాడు. ముఖంలో నవ్వు తెప్పించుకుని అద్దంలో చూశాడు. ఇప్పుడు అందంగా కనిపించింది.

'ఇందాకటి తన ముఖానికీ... ఇప్పటి తన ముఖానికీ ఎంత తేడా!' అనుకున్నాడు.

'ఇందుకేనన్న మాట! ముఖాన్ని చిటపటలాడించిన్నప్పుడు తన గురించి అందరూ అనుకునేది' అని అనుకున్నాడు.

'అందుకే గదా! యాదిగాడి ముఠా నన్ను అవహేళన చేసింది. బడి గోడ మీద ప్రకటన రాసింది' అనుకున్నాడు గోపి. ఉపాధ్యాయుని మాటలు కూడా జ్ఞాపకమొచ్చాయి. బాగా ఆలోచించాడు. ఇక నుండి ముఖాన్ని చిటపటలాడించకూడదు. ప్రశాంతంగా ఉండాలి తనకున్న దురలవాటును మార్చుకోవాలని నిర్ధారించుకున్నాడు.

అమ్మ చెప్పిన పని వెంటనే చేశాడు. అతనిలోని మార్పుకి ఆమె ఆశ్చర్యపోయింది. మరుసటి రోజు గోపి బడికి వెళ్ళాడు! చాలామంది తన వంక వింతగా చూడటం గమనించాడు.

అతనికి ఉడుకుమోత్తనం వచ్చింది. తన అలవాటు అస్త్రం ప్రయోగించబోయాడు. దాంట్లోని వికృతాకారం, ఎగతాళి చేస్తున్నట్లు కనిపించింది. ఊరుకున్నాడు.

4th Telugu Reader Combined Book.indd 78 7/15/2019 8:31:40 PM

ప్రశాంతంగా చిరునవ్వులు కురిపిస్తూ ఉండిపోయాడు. ఆ రోజంతా అదేలాగా ప్రవర్తించాడు.

చాలామంది 'గోపి' ముఖంలో సీమటపాకాయల కోసం ఆశగా చూశారు. వారికి నిరాశ ఎదురైంది.

గోపి మాత్రం ఆ 'దురలవాటు'ను మళ్ళీ ప్రదర్శించలేదు. యాదగిరి బృందం ఎంత ప్రయత్నించినా వారి పప్పులు ఉడకలేదు. దాంతో వాళ్ళు తోకముడిచారు.

ఇప్పుడు గోపి హాయిగా ఉన్నాడు. ఆనాటి నుంచి తన దురలవాటును పూర్తిగా మార్చుకున్నాడు. ఇలా తన దురలవాటును మానుకోవడానికి కారణమైన యాదగిరి బృందానికి, ఉపాధ్యాయుడికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.



అభ్యాస వేదిక



I వినండి- ఆలోచించి చెప్పండి

అ) 'ప్రకటన' అంటే ఏమిటి? మీరు ఎప్పుడైనా ప్రకటనలు విన్నారా? ఎక్కడ విన్నారు? ఏ ఏ ప్రకటనలు విన్నారో చెప్పండి.

ఆ) ప్రకటన చూసిన గోపీకి కోపం వచ్చింది కదా! మీకు ఏయే సందర్భాలలో కోపం వస్తుంది? అప్పుడు మీరేం చేస్తారు?

ఇ) మీ తరగతిలో ఎప్పుడూ నవ్వుతూ ఆనందంగా ఉండే వాళ్ళు ఎవరు? చిరచిరలాడుతూ కోపంతో ఉండే వాళ్ళు ఎవరు?



II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి

అ) పాఠం చదవండి. గోపీకి సంబంధించిన పదాల కింద గీత గీయండి. ఆ పదాలతో వాక్యాలను రాయండి.

ఉదా :- ఏకాగ్రత : గోపికి తాను చేస్తున్న పనిపై ఏకాగ్రత ఉంటుంది.

1. ----------

2. ----------

4th Telugu Reader Combined Book.indd 79 7/15/2019 8:31:41 PM

3. ----------

4. ----------

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం

1. బృందం = సమూహం
2. దురలవాట్లు = చెడు అలవాట్లు
3. ప్రకటన = వెల్లడి చేయు
4. జ్ఞాపకం = తెలియజేయునది
5. కృతజ్ఞతలు = చేసిన మేలు (గుర్తుంచుకోవడం)
6. అవహేళన = ఎగతాళి

ఆ) వ్యతిరేక పదాలు

1. దురలవాట్లు × మంచి అలవాట్లు
2. మరుసటి రోజు × ముందు రోజు
3. మిత్రుడు × శత్రువు
4. మంచి × చెడు

ఇ) జతపరచండి

1. కళ్ళు - కొరుకు
2. ముఖం - రిక్కించు
3. చెవులు - చిట్లించు
4. పళ్ళు - చికిలించు

4th Telugu Reader Combined Book.indd 80 7/15/2019 8:31:41 PM

IV భాషను గురించి తెలుసుకుందాం



కాలాలు – వర్తమాన కాలం

అ) కింది వాక్యాలను చదవండి. గమనించండి.

1. సౌమ్య పాఠం చదువుతూ ఉన్నది.
2. విరాట్ క్రికెట్ ఆడుతున్నాడు.
3. వైష్ణవి బొమ్మలు గీస్తూ ఉన్నది.
4. అరుణ మొక్కలకు నీళ్ళు పోస్తున్నది.
5. అమ్మ వంట చేస్తూ ఉన్నది.

పై వాక్యాలలో చదువుతూ ఉన్నది, ఆడుతున్నాడు, గీస్తూ ఉన్నది, నీళ్ళు పోస్తున్నది, వంట చేస్తూ ఉన్నది మొదలగు పదాలు జరుగుతున్న పనిని తెలుపుతున్నాయి కదా! ఇలా జరుగుతున్న పనిని తెలిపే పదాలను, జరుగుతున్న కాలాన్ని 'వర్తమాన కాలం' అని అంటారు.

ఆ) కింది వాక్యాలను చదవండి. వర్తమాన కాలాన్ని తెలిపే పదాల్ని గుర్తించి రాయండి.

1. రైతులు పొలం దున్నుతూ ఉన్నారు.
2. పిల్లలు చెట్టు పైకెక్కి కాయలు కోస్తున్నారు.
3. భక్తులు గుడిలో పూజలు చేస్తున్నారు.
4. రవి పరీక్షలు రాస్తున్నాడు.
5. జాతీయజెండా గాలికి రెపరెపలాడుతూ ఎగురుతోంది.

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. గోపికి ఉన్న మంచి అలవాట్లు ఏవి? దురలవాట్లు ఏవి?

జ: _____

2. గోపి అద్దంలో తన ముఖం చూసుకున్నప్పుడు ఎలా కనిపించింది?

జ: _____

4th Telugu Reader Combined Book.indd 81 7/15/2019 8:31:41 PM

3. గోపి తన దురలవాటు మానుకోవడానికి కారణం ఏమై ఉంటుంది?

జ: ----------



VI ప్రణాళికా పని:

పాఠశాల గ్రంథాలయంలోని కథల పుస్తకాలు తీసుకోండి. గోపి లాంటి పిల్లలను గురించి ఒక కథ/ గేయం/ పాట చదవండి. దాన్ని గురించి మీ డైరీలో రాయండి. చదివి వినిపించండి.

VII నేనివి చేయగలనా?

1. నా గురించి నేను సొంతమాటల్లో చెప్పగలను. ఔను/ కాదు
2. పాఠాన్ని ధారాళంగా చదవగలను. ఔను/ కాదు
3.. నేను పాటించే మంచి అలవాట్లను గుర్తించగలను. ఔను/ కాదు

చిత్రం చూడండి రంగులు వేయండి.



4th Telugu Reader Combined Book.indd 82 7/15/2019 8:31:42 PM

15 రైతు తెలివి

రెక్కాడితే కానీ డొక్కాడని పేదరైతు రామయ్య, ఎప్పటిలాగే తన చేనులో వేరుశెనగ పంట వేసేందుకు వెళ్ళాడు. ఇంతలోనే ఒక తల పొగరు ఎలుగుబంటి వచ్చి 'ఈ చేను నాది ఇక్కడ పంట వేస్తే పంటను నాశనం చేస్తాను, కాదని వేస్తే చంపుతాను' అంటూ చిందులు వేసింది.



రామయ్యకు దాన్ని చూడగానే గుండెల్లో గుబులు ఉన్నా, గుండె దిటవు చేసుకుని, "ఓ ఎలుగుబంటీ! ఈ పంటను నన్ను వేసుకోనిస్తే చక్కగా పంట పైభాగం అంతా నీకే ఇచ్చేస్తాను" అన్నాడు రామయ్య. తలతిక్క ఎలుగుబంటికి 'కీలెరిగి వాత' ఎలా పెట్టాలో రామయ్యకు తెలుసు.

కష్టపడకుండా 'కడుపే కైలాసం– ఇల్లే వైకుంఠంగా' గడిపేద్దామనుకొంది ఎలుగుబంటి. వెంటనే రామయ్యతో ఒప్పందానికి తలూపింది.

రామయ్య బాగా ఆలోచించి వేరుశెనగ పంట వేశాడు. పంట చక్కగా పండింది. పంట కోసం 'కాలుగాలిన పిల్లిలా' తిరుగుతున్న ఎలుగుబంటి పంట కోత సమయానికి వచ్చింది. రామయ్య వేరుశెనగ పంట పై భాగాన్ని కోసి ఎలుగుబంటికి ఇచ్చాడు. తెలివితక్కువ ఎలుగుబంటి పై రొట్టను పట్టుకెళ్ళింది.

రామయ్య వేరుశెనక్కాయల్ని తవ్వుకొని బస్తాలకెత్తుకొని పట్టుకెళ్ళాడు. ఎలుగుబంటి 'తిక్క కుదిరిందని' సంతోషించాడు. ఎలుగుబంటి ఆ పైరును నోట్లో పెట్టుకుని కొరికింది.

4th Telugu Reader Combined Book.indd 83 7/15/2019 8:31:44 PM

'ఛీ' పసరు వాసన అంటూ పారేసింది. రైతు తన 'కళ్ళలో దుమ్ము' కొట్టాడని ఎలుగుబంటి కడుపు మండింది. పరుగున రైతు దగ్గరకు వచ్చింది. మోసం చేసావంటూ 'నిప్పులు కక్కింది'.

రామయ్య ఎలుగుబంటిని శాంత పరుస్తూ "ఈసారి పంటలో ఏ భాగం కావాలో కోరుకో అదే ఇస్తాను" అన్నాడు. ఎలుగుబంటి రామయ్యతో "ఈసారి పైభాగం నీది, కింది భాగం నాది" అంటూ హెచ్చరించింది. రామయ్య సరేనన్నాడు.

రామయ్య ఈసారి వరి పంట వేశాడు. పంట కోతకు వచ్చింది 'గోతి కాడ నక్కలా' ఎలుగుబంటి రానే వచ్చింది. రామయ్య వరి పై భాగం పైరును తాను కోసుకొని దుబ్బుల్ని ఎలుగుబంటికి ఇచ్చాడు.

ఎలుగుబంటి దుబ్బుల్ని తీసుకుని వెళ్ళింది. పరపరా దుబ్బుల్ని నమ్మలింది. 'ఛీ పాడు గడ్డి' అంటూ దుబ్బుల్ని విసిరికొట్టింది.

ఎలుగుబంటి 'ఆటకట్టు' అయ్యిందనుకొన్న రామయ్య తాను తెచ్చుకున్న వరి ధాన్యాన్ని బియ్యంగా దంచుకొని పేలాలు, అటుకులు, బియ్యంతో రకరకాల పదార్థాలు చేసుకొని నోరారా తింటున్నాడు.

కోపంతో గుండెలు బాదుకుంటూ ఎలుగుబంటి వచ్చింది. పళ్ళు కొరుకుతూ రైతును దుర్భాషలాడింది. "సగం పంట ఇస్తానని అరచేతిలో వైకుంఠం చూపిస్తావా? చిల్లిగవ్వ విలువ చేయని పాడు దుబ్బుల్ని నాకు ఇస్తావా? అంటూ 'ఒంటి కాలి మీద లేచింది'.

రామయ్య దాన్ని శాంత పరుస్తూ "నీవు అడిగిన ప్రకారమే కదా! ఇచ్చాను. ఒప్పందం ప్రకారమే నీ భాగం పట్టుకెళ్ళావు" అంటూ నచ్చజెప్పబోయాడు.

రైతు మాటతో ఎలుగుబంటికి 'అరికాలి మంట నెత్తికెక్కింది'. ఈసారి కానీ మోసపోకూడదనుకుంది. "ఇదిగో చూడు ఈసారి పై పైరూ, కిందిభాగమూ నాదే! మధ్యలో భాగమే నీది. అర్థమయ్యిందా? అంది ఎలుగుబంటి. తన తెలివి ముందు రైతు 'పప్పులుడకవు' అనుకొంది.



4th Telugu Reader Combined Book.indd 84 7/15/2019 8:31:45 PM

ఎలుగుబంటి షరతుకు రామయ్య ఒప్పేసుకున్నాడు. ఈసారి రామయ్య చెరకు పంట వేశాడు. పంటకోత సమయానికి ఆవురావురుమంటూ ఎలుగుబంటి వచ్చింది. రామయ్య ఎలుగుబంటి చెప్పిన షరతు ప్రకారం చెరుకు పైభాగంలో ఉన్న రొట్టనీ, కింది దుబ్బుల్నీ కోసేసి దానికి ఇచ్చేశాడు. పళ్ళికిలించుకుంటూ ఎలుగుబంటి పట్టుకెళ్ళింది.

రామయ్య చెరుకు గడల్ని పట్టుకెళ్ళి బెల్లం చేసుకొన్నాడు. దానితో చక్కగా లడ్డూ, బూంది, జిలేబీలు, బెల్లం గారెలు చేసుకొని తింటున్నాడు.

ఎలుగుబంటి 'నిప్పు తొక్కిన కోతిలా' గెంతులేస్తూ వచ్చింది. 'అన్నం అడిగితే సున్నం పెట్టినట్లు' చేస్తావా? దమ్మిడీకి కొరగాని పచ్చిరొట్ట, మట్టి దుబ్బులూ ఇస్తావా? అంటూ మండి పడింది.

రైతు దాన్ని సమాధానపరుస్తూ "నువ్వు చెప్పినట్లే కదా చేశాను! మళ్లీ నన్ను అంటావేం?" అంటూ ప్రశ్నించాడు. 'పొమ్మనలేక పొగ పెట్టడం' అంటే ఇదే! నిన్ను నమ్ముకొని కూర్చుంటే 'కళ్ళలో కారం కొడతావా?' అంటూ కోపంతో మండిపడింది.

ఈసారి పంటలో ఏ భాగం ఇవ్వాలో చెప్పు అంటూ ఎలుగుబంటిని అడిగాడు రామయ్య. 'బలం ఉన్నవాడిదే రాజ్యం' అనుకున్నాను. వద్దు బాబోయి వద్దు! నీతో వ్యవసాయం అంటే 'కొరివితో తల గోక్కోవడమే' అంటూ ఎలుగుబంటి 'తోక ముడుచుకుని' అడవిలోకి వెళ్ళిపోయింది.



అభ్యాస వేదిక



I పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1. ఎలుగుబంటి రామయ్యని చూసి ఏమన్నది?

   జ: _____

2. రామయ్య వేసిన మొదటి పంట ఏది?

   జ: _____

3. రామయ్య వేసిన రెండవ పంట ఏది?

   జ: _____

4. ఎలుగుబంటి ఎందుకు పంట వద్దనుకొని వెళ్లిపోయింది?

   జ: _____

4th Telugu Reader Combined Book.indd 85 7/15/2019 8:31:45 PM

16

చదువు – ఆనందించు

మతిమరుపు ఈగ

అనగనగా ఓ ఈగ ఓ రోజున ఆ ఈగ ఇల్లలుకుతూ తన పేరే మరిచిపోయింది. “నా పేరే మరిచిపోతే ఎట్లా? నా పేరు ఏమిటి?” అని ఆలోచిస్తూ పెరట్లోకి పోయింది. చెంగున ఎగిరే ఓ లేగదూడ ఎదురైంది. ఈగ దాన్ని ఆపి .....



“ఛెంగున ఎగిరే లేగమ్మా!

నా పేరేమిటో చెప్పమ్మా!” అని అడిగింది.

ఈ మాటకు లేగదూడ –

“నీ పేరా! నాకేం తెలుసు? మా అమ్మను అడిగి చూడు”

అంటూ ఛెంగున ఎగిరి వెళ్ళిపోయింది.



ఈగ ఎగురుతూ ఆవు ముందు వాలింది.

ఆవుతో బతిమిలాడుతూ ఇట్లా అన్నది.

ఛెంగున ఎగిరే లేగమ్మా!

లేగను కన్నా ఆవమ్మా

నా పేరేమిటో చెప్పమ్మా!

ఆ మాటకు ఆవు తెల్లబోతూ, “నీ పేరా! నాకేం తెలుసు? అయినా నన్ను మేపే ఆ మల్లన్నను అడిగి చూడు!” అంటూ తల తిప్పుతూ తన తోవలో తాను వెళ్ళిపోయింది.



“ఛెంగున ఎగిరే లేగమ్మా!

లేగను కన్నా ఆవమ్మా!

ఆవును మేపే మల్లన్నా

నా పేరేమిటో చెప్పన్నా”!

4th Telugu Reader Combined Book.indd 86 7/15/2019 8:31:46 PM

అని జాలిగా అడిగింది.



మల్లన్న కొంచెం సేపు ఆలోచించి

“నీ పేరా! నాకేం తెలుసు? ఆ నీడనిచ్చే

చెట్టును అడుగు!”

అని సలహా ఇచ్చాడు.

ఈగ దబదబా ఎగిరింది. చెట్టు ముందర వాలింది.

“ఛెంగున ఎగిరే లేగమ్మా!



లేగను కన్నా ఆవమ్మా!

ఆవును మేపే మల్లన్నా

నీడనిచ్చే చెట్టమ్మా

నా పేరేమిటో చెప్పమ్మా”!

అని చెట్టు చుట్టూ తిరిగి బేలగా అడిగింది.

ఆ మాటకు చెట్టు “ నీ పేరా! నాకేం తెలుసు?

నా నీడన పడుకున్న ఆ గుర్రాన్ని అడిగి చూడు”

అని సలహా ఇచ్చింది.

ఈగ అక్కడనే ఉన్న గుర్రాన్ని చూసి



“ఛెంగున ఎగిరే లేగమ్మా!

లేగను కన్నా ఆవమ్మా!

ఆవును మేపే మల్లన్నా

నీడనిచ్చే చెట్టమ్మా!

చెట్టుకిందా ఓ గుర్రమా!

నా పేరేమిటో చెప్పమ్మా”!

అని అడిగింది.

4th Telugu Reader Combined Book.indd 87 7/15/2019 8:31:47 PM

ఆ మాటకు గుర్రం ఈగను ఎగాదిగా చూసి

"నీ పేరా! నాకేం తెలుసు?

నా కడుపులో ఉన్న పిల్లను అడిగి చూడు!"

అన్నది వెక్కిరింపుగా. ఈగ వెంటనే

"ఛెంగున ఎగిరే లేగమ్మా!

లేగను కన్నా ఆవమ్మా!

ఆవును మేపే మల్లన్నా

నీడనిచ్చే చెట్టమ్మా!

చెట్టుకిందా ఓ గుర్రమా!

గుర్రం కడుపులో పిల్లమ్మా!

నా పేరేమిటో చెప్పమ్మా"! చెప్పమ్మా!

అని నోరారా అడిగింది.

అడగంగానే కడుపులోని గుర్రం పిల్ల "ఇహిహి.....

నీ పేరా ..... ఈగ కదూ?

ఇహిహీ .... " అంటూ నవ్వింది.

ఈగ "హమ్మయ్య" అనుకుంటూ –

"అవును ఈగ కదా! నా పేరు ఈగ కదా!

నా పేరు ఇంక యాదిమరువ

ఈగంటె ఈగనా

ఊరు వాడా ఏలనా?"

అంటూ గిర్రున తిరిగి ఇంట్లోకి తుర్రుమని

పోయింది. ఎందుకో తెలుసా?

సగంలో ఆపేసిన ఇల్లు అలకటానికి.



4th Telugu Reader Combined Book.indd 88 7/15/2019 8:31:48 PM

17 ఆణిముత్యాలు

1. గంగిగోవు పాలు గరిటెడైనను చాలు!
   కడివెడైన నేమి ఖరము పాలు?
   ప్రీతిగల్గు కూడు పట్టెడైనను చాలు
   విశ్వదాభిరామ వినురవేమ!

2. ఎలుగుతోలు తెచ్చి ఏడాది వుతికినా
   నలుపు నలుపేగాని తెలుపు కాదు
   కొయ్య బొమ్మను తెచ్చి కొట్టినా పలుకునా?
   విశ్వదాభిరామ వినురవేమ!

3. బలవంతుడు నాకేమని
   పలువురతో నిగ్రహించి పలుకుట మేలా?
   బలవంతమైన సర్పము
   చలిచీమల చేత జిక్కి చావదె సుమతీ!

4. ఎప్పుడు సంపద కలిగిన
   నప్పుడే బంధువులు వత్తురది యెట్లన్నన్
   తెప్పలుగ చెరువు నిండిన
   కప్పలు పదివేలు చేరు కదరా సుమతీ!

4th Telugu Reader Combined Book.indd 89 7/15/2019 8:31:48 PM

భావాలు: –

1. ఓ వేమా! మంచి ఆవు పాలు కొంచెమైనను మేలు, తాగి తృప్తి పడవచ్చు. కాని కడవ నిండా గాడిద పాలు తాగగలమా? అంటే అవి మనకు ఉపయోగపడవు. అలాగే ప్రేమతో పెట్టిన భోజనం కొద్దిగా అయినా చాలు. కడుపారా, మనసారా తినగలం.

2. ఓ వేమా! నల్లగా ఉండే ఎలుగుబంటి చర్మాన్ని సంవత్సరంపాటు ఉతికినా దాని నలుపు పోయి తెల్లగా మారదు. అలాగే ప్రాణం లేని కొయ్య బొమ్మను ఎంత కొట్టినా అది ఉలకదు, పలకదు. ఇలాంటి పనులు చేయడం తెలివి తక్కువతనం.

3. మాకు కొండంత బలం ఉంది. ఈ ప్రపంచంలో మాకు సరిసాటి ఎవ్వరూ లేరన్న ధీమాతో కొందరు గర్వంగా మాట్లాడుతుంటారు. కాని ఆ మాట నిజం కాదు. అది వొట్టి నీటిమూట. అనగా నిలబడదు. పాము ఎంతో బలమైనది కావచ్చు. కాని వేలకొద్దీ చీమలు చుట్టుముట్టితే ఆ పాము ఏం చేస్తుంది? చచ్చిపోతుంది, అంతే. గర్వం ఎవరికీ ఏ మాత్రమూ పనికిరాదు.

4. చెరువు నిండా నీళ్ళు నిండితే అది కళకళలాడుతూ ఉంటుంది. అప్పుడు వేలకొద్దీ కప్పలు వచ్చి చెరువు లో పడతాయి. అట్లే మనం సిరి సంపదలతో ఆనందంగా ఉంటే ఎక్కడెక్కడి వాళ్ళూ వచ్చి మన ఇంట్లో మకాం వేస్తారు. మనం ధనం పోగొట్టుకొంటే, అప్పుడు అందరూ మనల్ని విడిచి పెట్టి పోతారు. అంటే ఈ ప్రపంచంలో ధనానికే విలువ, మర్యాదనూ.



అభ్యాస వేదిక

I వినండి– ఆలోచించి చెప్పండి



అ) పాఠంలోని పద్యాలను రాగయుక్తంగా పాడి, వాటి తాత్పర్యం చెప్పండి.

ఆ) మీకు తెలిసిన నీతి పద్యాలను చదివి, భావాన్ని చెప్పండి.

II ధారాళంగా చదవండి – అర్థం చేసుకొని చెప్పండి – రాయండి

అ) పద్యాలు చదవండి. కింది అర్థాలు వచ్చే పదాలు ఏ పద్యాలలో ఉన్నవో గుర్తించండి. ఆ పదాలు రాయండి.

4th Telugu Reader Combined Book.indd 90 7/15/2019 8:31:49 PM

1. ఖరము

2. సర్పము

3. సంపద



ఆ) కింది పద్యాన్ని పూరించండి.

బలవంతుడు ----------

---------- చావదె సుమతీ!

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. భూమీసులు = భూమిని పరిపాలించే వారు (రాజులు)
2. కల్లలు = అబద్ధాలు
3. నిక్కం = నిజం
4. తథ్యం = సత్యం
5. హేమం = బంగారం

ఆ) వ్యతిరేక పదాలు:

1. మంచి × చెడు
2. నలుపు × తెలుపు
3. సంతోషం × దుఃఖం
4. కీడు × మేలు

ఇ) జతపరచండి:

1. విశ్వదాభిరామ – సంపద
2. ఎలుగు తోలు – నలుపు

4th Telugu Reader Combined Book.indd 91 7/15/2019 8:31:49 PM

3. సర్పం – బలవంతుడు

4. బంధువులు – వినుర వేమ

IV కింది పదాలను చదవండి – సొంత మాటల్లో రాయండి



1. ఖరం ----------

2. ఎలుగు తోలు ----------

3. పలువురు ----------

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. ఏ పాలు మనకు ఉపయోగపడవు?

జ: ----------

2. ఎలాంటి పనులను చేయడం తెలివి తక్కువతనం అవుతుంది?

జ: ----------

3. గర్వం పనికిరాదు– ఎందుకు?

జ: ----------

4. ఎందుకు బంధువులు మనల్ని విడిచి పెట్టి పోతారు?

జ: ----------

VI భాషను గురించి తెలుసుకుందాం.



కాలాలు – భవిష్యత్‌కాలం

అ) కింది వాక్యాలను చదవండి – గమనించండి.

1. అమ్మ రేపు కొత్త బట్టలు కొని ఇస్తుంది.

2. భాస్కర్ బస్సులో ఢిల్లీ వెళతాడు.

4th Telugu Reader Combined Book.indd 92 7/15/2019 8:31:49 PM

3. రేపు నేను గాలిపటాన్ని ఎగరేస్తాను.

4. స్వాతి సినిమాకు వెళుతుంది.

5. రాముడు సెలవు పెట్టకుండా బడికి వెళతాడు.

పై వాక్యాలలో ఇస్తుంది, వెళతాను, ఎగరేస్తాను, వెళుతుంది, వెళతాడు వంటి పదాలు జరగబోయే కాలాన్ని తెలుపుతున్నాయి. ఇలా జరగబోయే పనిని తెలిపే పదాలని, జరగబోయే కాలాన్ని 'భవిష్యత్ కాలం' అని అంటారు.

ఆ) కింది వాక్యాలను చదవండి – భవిష్యత్ కాలాన్ని తెలిపే పదాల్ని గుర్తించి రాయండి.

1. విత్తనం వేస్తేనే మొలకలు వస్తాయి.

2. చెన్నైకి నవంబర్ నెలలో వర్షాలు వస్తాయి.

3. అతిగా తింటే ఊబకాయం వస్తుంది.

4. విష్ణు అమ్మానాన్నలతో కలిసి తిరుపతి వెళతాడు.

5. బడి తెరవగానే ఉచితంగా పుస్తకాలు ఇస్తారు.

VII ప్రణాళికా పని:



నీతిని బోధించే పద్యాలను సేకరించండి, రాయండి. తరగతి గదిలో పాడండి.

VIII నేనివి చేయగలనా?

1. పద్యాలను రాగయుక్తంగా, భావయుక్తంగా పాడగలను. (ఔను/కాదు).

2. భావానికి తగ్గ పద్య పాదాలను రాయగలను. పద్యాన్ని పూరించగలను. (ఔను/ కాదు)

3. నీతిని బోధించే పద్య భావాలను సొంతమాటల్లో రాయగలను. (ఔను/ కాదు)

4. పద్యాల ఆధారంగా చేయాల్సిన, చేయకూడని పనులను పట్టిక రూపంలో తయారు చేయగలను. ఔను/ కాదు .

4th Telugu Reader Combined Book.indd 93 7/15/2019 8:31:50 PM

తెలుసుకుందాం



శతకం అంటే నూట ఎనిమిది పద్యాలు కలిగిన ప్రక్రియ. తెలుగులో వేమనశతకం, 'సుమతీశతకం' భాస్కర శతకం, దాశరథీ శతకం ప్రసిద్ధి చెందిన శతకాలు.



4th Telugu Reader Combined Book.indd 94 7/15/2019 8:31:50 PM

18 పారిపోయిన గిన్నెలు

చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



1. కూరగాయలు ఎందుకు ఎగిరిపోతున్నాయి?
2. కూరగాయలు "నీకు తగిన శాస్తి" జరిగిందని ఎందుకు అంటున్నాయి?
3. కూరగాయలు అమ్మేవాడు కూరగాయలతో ఏం మాట్లాడుతున్నాడు?

4th Telugu Reader Combined Book.indd 95 7/15/2019 8:31:51 PM



విజయనగర రాజ్యంలో వరహాలయ్య అనే వ్యాపారి ఉండేవాడు. ప్రజలు తమ అవసరాల కోసం అతని దగ్గర అప్పు తీసుకునేవారు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడంలో కాస్త ఆలస్యమైతే బలవంతంగా ఎక్కువ డబ్బులు వసూలు చేసేవాడు. మరో ఆధారం లేక ఇబ్బంది కలిగినప్పటికీ ప్రజలు అతన్నే ఆశ్రయించేవారు. ఈ విషయం రాయలవారి ఆస్థానంలో ఉన్న తెనాలి రామకృష్ణుడికి తెలిసింది. ఎలాగైనా వరహాలయ్యకు బుద్ధి చెప్పాలనుకున్నాడు.

ఒకరోజు రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళి "మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది. అన్నం వండడానికి ఒక పెద్ద గిన్నె కావాలి" అని అడిగాడు. అందుకు వరహాలయ్య "రెండు బంగారు నాణేలు ఇస్తేనే అరువుగా గిన్నె ఇస్తాను" అన్నాడు. రామకృష్ణుడు సరేనని ముందుగానే రెండు బంగారు నాణేలు చెల్లించి గిన్నెలు తీసుకెళ్ళాడు.

రెండు రోజుల తరువాత రామకృష్ణుడు తాను తీసుకువెళ్ళిన గిన్నెతో పాటు మరో గిన్నెను కూడా వరహాలయ్యకు ఇచ్చాడు. "నువ్వు ఇచ్చిన గిన్నెకు నిన్న రాత్రి ఈ గిన్నె పుట్టింది" అని చెప్పాడు. రామకృష్ణుడు ఇంత అమాయకుడా? అని వరహాలయ్య సంబరపడిపోయాడు. అతనెటువంటి వాడైతేనేం నాకు మాత్రం భలే లాభం అనుకున్నాడు.

4th Telugu Reader Combined Book.indd 96 7/15/2019 8:31:52 PM

వారం రోజుల తరువాత రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళాడు. "రేపు మా అమ్మగారి పేరు మీద అన్నదానం చేయాలనుకుంటున్నాను. నాకు కొన్ని గిన్నెలు కావాలి. ఇదివరకటిలాగే అద్దె చెల్లిస్తాను" అన్నాడు.

అందుకు వరహాలయ్య "కొన్ని కాదు, నా దగ్గర ఉన్న అన్ని గిన్నెలు ఇస్తాను" అన్నాడు సంతోషంగా. ఇంట్లో ఉన్న గిన్నెలన్నీ బండి మీద వేసి రామకృష్ణుడి ఇంటికి పంపాడు. ఈసారి తనకు ఎంత లాభం కలుగుతుందో అని ఆశగా ఎదురు చూడసాగాడు వరహాలయ్య.

పది రోజులు గడిచిపోయాయి. రామకృష్ణుడు గిన్నెలు తిరిగి ఇవ్వలేదు. చివరకు వరహాలయ్యే అతని ఇంటికి వెళ్ళి గిన్నెలను గురించి అడిగాడు. అప్పుడు రామకృష్ణుడు "నువ్వు ఇచ్చిన గిన్నెలు నిన్న రాత్రి పారి పోయాయి" అని చెప్పాడు. "గిన్నెలు పారిపోవడం ఏమిటి? అంతా మోసం!" అంటూ అరిచాడు వరహాలయ్య. నేరుగా రాజుగారి దగ్గరకు వెళ్ళి రామకృష్ణుడు మీద ఫిర్యాదు చేశాడు.

రాజుగారు రామకృష్ణున్ని పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరహాలయ్య గురించి కూడా వివరాలు సేకరించారు.



4th Telugu Reader Combined Book.indd 97 7/15/2019 8:31:53 PM

వరహాలయ్యతో నీ గిన్నెకు మరో గిన్నె పుట్టడం నిజమైనప్పుడు, గిన్నెలు పారిపోవడం కూడా నిజమేగా! అన్నాడు రాజు.

వరహాలయ్య సిగ్గుతో తలదించుకున్నాడు. తనకు బుద్ధి చెప్పడానికే రామకృష్ణుడు ఇలా చేశాడని అర్థం చేసుకున్నాడు. అప్పటి నుంచి వరహాలయ్య నీతిగా జీవించాడు.



అభ్యాస వేదిక



I వినండి- ఆలోచించి చెప్పండి

అ) "పారిపోయిన గిన్నెలు" అని పాఠం పేరు విన్నప్పుడు మీకు ఏమనిపించింది?

ఆ) కథలో మీకు నవ్వు తెప్పించిన సన్నివేశం ఏది? మీకు ఏయే సందర్భాలలో నవ్వు వచ్చిందో చెప్పండి?

ఇ) వరహాలయ్య డబ్బు కోసం ఆశ పడ్డాడు కదా! మరి మీరు దేనికైనా ఆశపడ్డారా? ఎప్పుడు?

II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



అ) కింది వాక్యాలు చదవండి. ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.

1. అంతా మోసం!

_____

2. మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది.

_____

3. గిన్నెల పారిపోవడం ఏమిటి?

_____

4th Telugu Reader Combined Book.indd 98 7/15/2019 8:31:53 PM

4. ఎంత లాభం కలుగుతుందో!

_____

5. గిన్నెలు పారిపోవడం కూడా నిజమేగా!

_____

ఆ) కింద చూపిన విధంగా, ఇచ్చిన పదాల చివరి అక్షరంతో మొదలయ్యే పదాలు చెప్పండి, రాయండి.

ఉదా:- వ్యాపారం - రంగు - గునపం - పండుగ - గడప - పడగ

1. దురాశ _____

2. నీతి _____

3. మోసం _____

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం.

1. వారం రోజులు = ఏడు రోజులు
2. ఫిర్యాదు = విన్నపం, మొర
3. సిగ్గు = లజ్జ
4. నీతి = న్యాయం
5. సంతోషం = హర్షం

ఆ) వ్యతిరేక పదాలు:-

1. ఆధారం × నిరాధారం
2. లాభం × నష్టం
3. నిన్న × రేపు
4. నీతి × అవినీతి
5. రాత్రి × పగలు

4th Telugu Reader Combined Book.indd 99 7/15/2019 8:31:53 PM

ఇ) జతపరచండి:-

1. వరహాలయ్య	-	అమాయకుడు
2. అమ్మ గారి పేరు మీద	-	పుట్టింది
3. గిన్నెలు	-	వ్యాపారి
4. రామకృష్ణుడు	-	అన్నదానం
5. చిన్న గిన్నె	-	పారిపోయాయి.



IV భాషను గురించి తెలుసుకుందాం.

అ) కింది పట్టిక ఆధారంగా వాక్యాలు రాయండి. అవి ఏ కాలానికి చెందినవో రాయండి.

శ్రీధర్	బజారుకు	పోయింది
స్వాతి	సర్కస్‌కు	పోయింది
అతడు	ఊరికి	పోతాడు
ఆమె	సినిమాకు	పోతుంది
రాజు	హైదరాబాద్‌కు	పోతున్నారు
సలీమా	బడికి	పోతున్నది

ఆ) కింది వాక్యాలను చదవండి. అవి ఏ కాలాన్ని తెలియజేస్తున్నాయో రాయండి.

1. వహీదా, రజని కూరగాయలు కొన్నారు. ----------
2. శ్రీనివాస్ పుస్తకం చదువుతూ ఉన్నాడు. ----------
3. నిఖిల్, నితీశ్ క్రికెట్ పోటీలకు వెళతారు ----------
4. పిల్లి గిన్నెలోని పాలు తాగుతూ ఉంది. ----------
5. అతడు కవిత్వం రాస్తూ ఉన్నాడు. ----------
6. జేమ్స్ గుర్రం మీద స్వారీ చేయాలనుకున్నాడు. ----------

4th Telugu Reader Combined Book.indd 100 7/15/2019 8:31:53 PM

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. రామకృష్ణుడు రాజుగారితో వరహాలయ్య గురించి ఏమి చెప్పి ఉంటాడు?

జ: _____

2. వరహాలయ్య అనుకున్నట్లు రామకృష్ణుడు అమాయకుడేనా? వివరించండి.

జ: _____

3. రాజుగారు వరహాలయ్యతో ఏమన్నాడు?

జ: _____

4. రామకృష్ణుని స్థానంలో నీవే ఉంటే వరహాలయ్యకు ఎలా బుద్ధి చెబుతావు?

జ: _____

VI ప్రణాళికా పని:



మీ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలలో తెనాలి రామకృష్ణుడి కథలు పుస్తకం తీసుకోండి, చదవండి. వాటిని రాసి ప్రదర్శించండి.

VII నేనివి చేయగలనా?

1. కథను సొంతమాటల్లో చెప్పగలను.	ఔను/ కాదు
2. కథను ధారాళంగా చదవగలను.	ఔను/ కాదు
3. కథను సొంతమాటలో రాయగలను.	ఔను/ కాదు

4th Telugu Reader Combined Book.indd 101 7/15/2019 8:31:54 PM

19 బొమ్మ గుర్రం

మీరు రకరకాల బొమ్మలతో ఆడుకుంటారు కదా! కొన్ని బొమ్మలను కొంటారు. కొన్ని మీరే తయారు చేసుకుంటారు. అలాగే రామికి కూడా బొమ్మలంటే చాలా ఇష్టం. తానే ఒక బొమ్మను తయారు చేసుకున్నది. రామికి ఇష్టమైన ఆ బొమ్మే కావాలని ఇంకొక పాప అడిగింది.

తరువాత ఏమైందో పాఠం చదవండి.



అనగనగా రామి అనే ఒక చిన్న బంజారా బాలిక ఉండేది. రామి వాళ్ళ అమ్మా, నాన్న రోడ్డుపక్కనే జీవించేవారు. వాళ్ళకు ఒక లోహపు బండి ఉండేది. ఆ బండి మీద అందమైన బొమ్మలు పెట్టి అమ్మేవారు.

4th Telugu Reader Combined Book.indd 102 7/15/2019 8:31:55 PM

రామి వాళ్ళ నాన్న పొడుగ్గా ఉండేవాడు. ఆయనకి పెద్ద పెద్ద మీసాలుండేవి, తలపాగా చుట్టుకొనే వాడు. రామివాళ్ళ అమ్మేమో కుచ్చెళ్ళున్న పరికిణీ వేసుకొనేది. గలగలలాడే ఎన్నో వెండి నగలు పెట్టుకునేది. ఆమె నడుస్తూంటే అవన్నీ సన్నగా శబ్దం చేసేవి, రామి కూడా, అమ్మలాగానే ఒక చిన్న పరికిణీ వేసుకునేది.

రామి తండ్రి సుత్తులు, పట్టుకార్ల లాంటి సామాన్లు తయారుచేసి అమ్మేవాడు. రామి తల్లి బొమ్మ గుర్రాలు తయారుచేసేది. ఆమె వాటిని రంగురంగుల గుడ్డముక్కలతో కుట్టేది. చిన్న చిన్న అద్దాలు, రిబ్బన్లతో వాటిని అలంకరించేది. ఇలా తయారుచేసిన గుర్రాలను ఆమె రోడ్డు పక్కగా వరుసగా ఉంచేది. ఆ దారి వెంట వెళ్ళేవారంతా ఆ గుర్రాల్ని చూసేవారు. కొంతమంది తమ ఇళ్ళలో అందంగా పెట్టుకోవడానికి, కొంతమంది తమ పిల్లలు ఆడుకోవడానికి వాటిని కొనేవారు.



రామికి ఆ బొమ్మ గుర్రాలంటే ఎంతో ఇష్టం. మెరిసే పూసల కళ్ళూ, మొనతేలిన చెవులూ, వీపు మీద అందమైన జీన్లు ఉన్న ఆ గుర్రాలతో ఆడుకోవాలనిపించేది.

కాని వాళ్లమ్మ ఆ గుర్రాల్ని ముట్టుకోనిచ్చేది కాదు. "అవి నువ్వు ఆడుకునేందుకు కాదు" అనేది.

"నువ్వు వాటితో ఆడితే అవి మాసిపోతాయి. అవి మాస్తే నేను వాటిని అమ్మ లేను.

4th Telugu Reader Combined Book.indd 103 7/15/2019 8:31:57 PM

అమ్మకపోతే మనకు డబ్బులు రావు. మరి మనం తినడానికి బియ్యం, పప్పు, కూరగాయలు ఎలా కొనుక్కుంటాం చెప్పు" అనేది.

ఒక బొంగరం, ఒక గుడ్డ బొమ్మ తప్ప రామి దగ్గర బొమ్మలేం ఉండేవి కావు. ఆ గుర్రాలతో ఆడుకోవాలని ఆమెకుండేది.

కూతురు మనసెరిగిన తల్లి "కావాలంటే నువ్వే ఒక చిన్న బొమ్మ గుర్రం చేసుకోవచ్చు" అంది. అమ్మ అనడమే తడవుగా రామి ఎగిరి గంతేసి పని మొదలు పెట్టింది. రామి తయారుచేసిన గుర్రం కాళ్ళు వంకరగానూ, తల ఒక పక్కకి వంగిపోయి మొహం కూడా అదో రకంగానూ వచ్చాయి.

అయితేనేం? రామికి ఆ గుర్రమంటే ప్రాణం. తనే చేసుకున్న ఈ బొమ్మ గుర్రం పూర్తిగా తన సొంతం! రామికి ఆ గుర్రంతోనే ప్రపంచం. రామి ఆ బొమ్మ గుర్రాన్ని దౌడు తీయించేది. తను గుర్రం మీద స్వారీ చేస్తున్నట్లు ఊహించుకొనేది. దొంగల్ని తరుముతున్నట్లూ .... పందెంలో పాల్గొన్నట్లూ ..... ఊహించుకునేది.



వాళ్ళమ్మ చేసిన గుర్రాలన్నీ రోడ్డు పక్కగా ఒక వరుసలో పెట్టి ఉంచి రామి తన గుర్రాన్ని కూడా వాటి పక్కన నుంచో పెట్టేది "వీళ్లంతా నీకు అన్నయ్యలు, వాళ్ళతో కబుర్లు చెప్పు" అని ఆడుకునేది.

4th Telugu Reader Combined Book.indd 104 7/15/2019 8:31:58 PM

ఒక రోజు రామి బొమ్మ గుర్రంతో ఆడుకుంటున్నది. ఇంతలో అటుగా ఒకామె వచ్చింది. ఆమెతో ఒక చిన్న పిల్ల కూడా ఉంది. రామి అంతే ఉన్న ఆ పాప చేతిలో ఒక బొమ్మ ఉంది.

రామి ఆ బొమ్మ వంక ఆశగా చూసింది. అది ఎంత బాగుందో! దానికి మెరిసే జుట్టు ఉంది. మూసి తెరిచే కళ్ళున్నాయి, బూట్లు, అందమైన గౌనూ వేసుకొంది.

"అమ్మా! నాకు గుర్రం కావాలి" రామికి ఆ పాప అనడం వినిపించింది.

"అలాగే, కొందాం", అంది వాళ్ళమ్మ. "ఈ గుర్రాల వెల ఎంత?" అడిగింది.

"ఒక్కొక్కటి వందేసి రూపాయలండి" రామి తల్లి చెప్పింది.

"అయితే ఒకటి ఇవ్వు", ఆమె అంది. రామి తల్లి ఒక మంచి గుర్రాన్ని పైకి తీసింది.

"అది కాదు," ఆ పాప తల అడ్డంగా తిప్పింది. "నాకు ఆ చిన్న గుర్రం కావాలి" అని రామి గుర్రాన్ని చూపించింది.

"అది అమ్మకానికి కాదమ్మా," రామి తల్లి చెప్పింది.

"అది సరిగ్గా రాలేదు. మిగతా వాటిల్లోంచి నీకేది కావాలంటే అది తీసుకో ఇది బాగుంది కదూ!" ఒకదాన్ని చూపింది.

"ఊహు", పాప ఒప్పుకోలేదు. "ఇదేం బాగా లేదు, నాకదే కావాలి!" అంది.

ఆ చిన్న గుర్రమే ఎందుకు నచ్చిందో వాళ్ళమ్మకి అర్థం కాలేదు.

"నాకదే కావాలి దాని మొహం బాగుంది", పాప పేచీ పెట్టింది.

"దాని తల వంకరగా ఉందమ్మా, వీటిలోంచి ఇంకేదన్నా తీసుకో" అని రామి తల్లి నచ్చజెప్పింది.

"నాకదే కావాలి, ఇంకేదీ వద్దూ!" పాప ఏడుపు మొదలు పెట్టింది.

"నీకు ఎక్కువ డబ్బు ఇస్తాను, మా పాపకి అ బుల్లి గుర్రాన్నే ఇవ్వు" ఆమె తల్లి అంది.

"సరే అయితే" రామి తల్లి ఒప్పేసుకుంది. "నీక్కావాలంటే ఇంకోటి చేసుకుందువులే. కాదంటే నేను చేసిన వాటిలోంచి ఒకటి తీసుకో" రామి చెవిలో నెమ్మదిగా చెప్పింది.

ఇదిగో! అంటూ రామి గుర్రాన్ని ఆ పాపకిచ్చేసింది. రామి కళ్ళలో నీరు చిమ్మింది. అమ్మ చేసిన పెద్ద గుర్రం ఆమెకి అక్కర్లేదు. తను చేసుకున్న చిన్న గుర్రమే తనకు కావాలి. "నీ దగ్గరంత మంచి బొమ్మ ఉండగా నా గుర్రమే నీకు కావాల్సి వచ్చిందా!" అని ఆ పాపని అడగాలనిపించింది. కానీ పైకి ఏమీ అనలేదు. తల అటు తిప్పేసుకుని కళ్ళు తుడుచుకుంది.

4th Telugu Reader Combined Book.indd 105 7/15/2019 8:31:58 PM

ఇంతలో వెనుకనుంచి తన చేతిలో ఏదో పెట్టినట్లు అనిపించి కిందికి చూసింది. అది బొమ్మ – అందమైన బొమ్మ! "ఏడవకు", అందాల పాప! "నువ్వు నా బొమ్మ తీసుకో", రామి వైపు చిరునవ్వుతో చూస్తూ నెమ్మదిగా చెప్పింది. "నిజంగా నీ గుర్రం బాగుంది" అని చెప్పింది.

రామి తన చేతిలో ఉన్న బొమ్మ వైపు తదేకంగా చూసింది. బొమ్మ బాగుంది. "గుర్రం బొమ్మ ఎప్పుడైనా చేసుకోవచ్చు" కన్నీళ్ళు శుభ్రంగా తుడిచేసుకొని పాప వైపు చూసి రామి కూడా నవ్వింది. టాటా చెప్పింది. ఇద్దరూ సంతోషంగా ఉన్నారు.



అభ్యాస వేదిక

I పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.

1. రామి వాళ్ళమ్మ వేటిని తయారు చేసేది?

జ: _____

2. రామికి ఇష్టమైనవి ఏవి?

జ: _____

3. రామి తయారుచేసిన గుర్రం ఎలా ఉంది?

జ: _____

4. గుర్రాల వెల ఎంత?

జ: _____

5. చిన్న పాప రామికి ఏమి ఇచ్చింది?

జ: _____

4th Telugu Reader Combined Book.indd 106 7/15/2019 8:31:59 PM

20

చదువు – ఆనందించు

రంజాన్



ముస్లిములు జరుపుకొనే పండుగల్లో 'రంజాన్' ఒకటి. ఈ పండుగను "ఈద్" అని "ఈద్– ఉల్– ఫితర్" అని వ్యవహరిస్తారు.

ఈ పండుగ ఫసలీ కాలమానం ప్రకారం నెల మొదటి రోజు నుండి ప్రారంభమవుతుంది. ఆరోజు రాత్రి చంద్రుడి దర్శనం చేసుకొన్నప్పటి నుండి ముప్పై రోజులు ఈ పండుగ జరుపుకొంటారు. ముస్లిములందరు ఈ నెల రోజులు మహమ్మద్ ప్రవక్త బోధనలను పఠిస్తారు.

4th Telugu Reader Combined Book.indd 107 7/15/2019 8:32:00 PM

పగలు కనీసం ఒక్క చుక్క మంచి నీరైనా ముట్టగూడదనే నియమం పాటిస్తారు. చాలా వరకు ఈ నెలలోనే 'జకాత్' ఇస్తారు. సంవత్సరానికి ఒకసారి తమ ఆస్తి సంపదలపై ఓ లెక్క ప్రకారం పేదలకు చేసే దానధర్మాలనే 'జకాత్' అంటారు. పవిత్రమైన జీవన విధానంతో అత్యంత నిష్ఠతో, భక్తితో వారంతా నెలరోజులు ఉపవాసాలు ఉంటారు. ప్రతిరోజు మసీదుకు వెళ్ళి కనీసం ఐదు పర్యాయాలు నమాజు చేస్తారు. వీటితోపాటు ప్రత్యేక నమాజ్ "తరావిహ్" కూడా చేస్తారు. మసీదుకు వెళ్ళలేని వారు ఇండ్ల వద్దనే భక్తిశ్రద్ధలతో నమాజ్ చేస్తారు. ఈ రంజాన్ మాసంలోనే పవిత్ర గ్రంథం "ఖురాన్" అవతరించిందని మహమ్మదీయుల విశ్వాసం.

రంజాన్ మాసంలో తెల్లవారుజామున నాలుగు గంటలకే నిద్రలేస్తారు. కాలకృత్యాలు తీర్చుకొంటారు. సూర్యోదయానికి సుమారు గంటన్నర ముందే భోజనాలు చేస్తారు. ఇలా చేసే ఉపవాస ప్రారంభాన్ని "సహెరి" అని అంటారు. పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత ఉపవాసం విడిచి, నమాజ్ చేస్తారు. ఉపవాసం విడవడాన్ని "ఇఫ్తార్" అంటారు.

రంజాన్ నెల తర్వాత 'షవ్వాల్' నెల ప్రారంభమవుతుంది. ఆ నెల మొదటి రోజు చంద్రదర్శనం చేసుకుంటారు. మరునాడు పెద్ద ఎత్తున పండగ చేసుకుంటారు. ఉపవాస దీక్షలు విరమిస్తారు. ఇంటిల్లిపాదీ కొత్తబట్టలు ధరిస్తారు. అత్తరులు పూసుకుంటారు. "ఈద్‌గాహ్"కు వెళ్ళి సామూహిక ప్రార్థనలు చేస్తారు. నమాజ్ చదివిన తరువాత ఒకరికొకరు "ఈద్ ముబారక్" అని శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగనం చేసుకుంటారు. ఆ తరువాత సేమియా పాయసంతో కూడిన విందును ఇంటిల్లిపాదీ కలిసి ఆరగిస్తారు. మిత్రులను, బంధువులను కూడా ఈ విందుకు ఆహ్వానిస్తారు. పేదలకు దానధర్మాలు విరివిగా చేస్తారు.

మహమ్మదీయ సోదరులతో పాటు ఇతర మతాలవారు కూడా ఈ పండుగలో భాగస్వాములవుతారు. మహమ్మదీయ మిత్రులకు వారు పండుగ రోజుల్లో "ఇఫ్తార్" విందులిస్తారు. పండుగనాడు ముస్లిం మిత్రుల గృహాల్లో జరిగే విందులకు హాజరవుతారు. వారికి తమ శుభాకాంక్షలు తెలిపి ఆలింగనం చేసుకుంటారు. రంజాన్ పండుగ పవిత్రతకు, క్రమశిక్షణకు మరియు మతసామరస్యానికి ప్రతీక. ఇది నెల రోజుల పండుగ.

4th Telugu Reader Combined Book.indd 108 7/15/2019 8:32:01 PM

21 మా ఆటలు

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి



1. చిత్రంలో ఏమేమి ఉన్నాయి? అవి ఏమి చేస్తున్నాయి?

2. చిత్రంలో జంతువులు ఏమేమి ఆటలు ఆడుతున్నాయి?

3. మీరు ఇవే ఆటలు ఆడతారా? ఇంకా ఏవేవి ఆడతారు?

4th Telugu Reader Combined Book.indd 109 7/15/2019 8:32:02 PM

భలె భలె భలె భలె బాలలమండి
భలేగ ఆటలు ఆడెదమండి

చెట్లు చేమలు ఎక్కేస్తాం
కోతికొమ్మచ్చులు ఆడేస్తాం
చెమ్మా చెక్కా చిర్రాగోనె
చెడుగుడు ఆటలు ఆడేస్తాం!



బొంగరాలు భలే తిప్పేస్తాం
బొమ్మరిళ్ళనే కట్టేస్తాం
పరుగుపందెం, పచ్చీసాట
పతంగులను మేం ఎగరేస్తాం!



బంతీ బ్యాటూ పట్టేస్తాం
సిక్సర్లు, ఫోర్లు కొట్టేస్తాం
రాజు-రాణి, దొంగ-పోలీస్,
దాగుడుమూతలు ఆడేస్తాం!

అష్టాచెమ్మా ఆడేస్తాం
బస్సు, రైలు నడిపేస్తాం
కళ్ళగంతలు, కప్పగంతులు
ఒప్పులకుప్ప ఆడేస్తాం!



దూకుళ్ళాటలో దూకేస్తాం
కుంటుళ్ళాటలో ముందొస్తాం
దస్తీలాట, కుస్తీలాట
దిగుడుపుల్ల ఆడేస్తాం!

4th Telugu Reader Combined Book.indd 110 7/15/2019 8:32:02 PM

గోళీలతో గురిపెట్టేస్తాం
బొమ్మా బొరుసు వేసేస్తాం
తాకుళ్ళాట, తొక్కుడుబిళ్ళ
ముక్కుగిల్లుడు ఆడేస్తాం!



ఊడలు ఊయల లూగేస్తాం
ఊహల్లో మేం విహరిస్తాం
గవ్వలాటలు, గుజ్జెనగూళ్ళు
వామనగుంటలు ఆడేస్తాం!

కత్తిపడవలు చేసేస్తాం
వాగులు వంకలు విహరిస్తాం
వేలిముద్రలతో చిత్రాలూ
మట్టితో బొమ్మలు చేసేస్తాం!



సమతా మమతలు పంచేస్తాం
సమభావంతో మెలిగేస్తాం
నేస్తాలతో మేం సర్దుకుపోతూ
చెలిమిని చక్కగ చేసేస్తాం!

అభినందిస్తే ఆనందిస్తాం
ప్రేమను పంచితే స్వాగతిస్తాం
స్వేచ్ఛను మాకు మీరిస్తే
చంద్రమండలమే చుట్టొస్తాం!

4th Telugu Reader Combined Book.indd 111 7/15/2019 8:32:03 PM



అభ్యాస వేదిక



I వినండి- ఆలోచించి చెప్పండి

అ) చిత్రం చూడండి. ఎవరు ఏం చేస్తున్నారో చెప్పండి?

ఆ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

ఇ) మీకు ఇష్టమైన ఆటలు ఏవి? అవి ఎలా ఆడతారో చెప్పండి.

ఈ) ఈ గేయంలో ఏ ఏ ఆటలు ఆడేస్తామని పిల్లలు చెబుతున్నారు?



II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి

అ) గేయం చదవండి. "ఎక్కేస్తాం, ఆడేస్తాం" వంటి పదాలు ఇంకా ఏవేవి ఉన్నాయో చదవండి. రాయండి.

1.------ 3.------ 5.------ 7.------ 9.------

2.------ 4.------ 6.------ 8.------ 10.------

ఆ) గేయం చదివి కింది వాక్యాలను సరిచేసి రాయండి.

కత్తిపడవలు విహరిస్తాం ----------

వాగులు వంకలు చేసేస్తాం ----------

వేలిముద్రతో చేసేస్తాం ----------

మట్టితో బొమ్మలూ చిత్రాలూ ----------

ఇ) గేయం చదవండి. కింది పదాలను జతపరచి వాక్యాలుగా రాయండి.

1. గోళీలతో - ఎగరేస్తాం
2. చెట్లుచేమలు - పట్టేస్తాం

4th Telugu Reader Combined Book.indd 112 7/15/2019 8:32:04 PM

3. కత్తిపడవలు – గురిపెట్టేస్తాం

4. చంద్రమండలమే – ఎక్కేస్తాం

5. బ్యాటు బంతి – చేసేస్తాం

6. పతంగులను మేం – చుట్టొస్తాం

ఉదా॥ గోళీలతో గురిపెట్టేస్తాం

1.----------

2.----------

3.----------

4.----------

5.----------

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం

1). చెలిమి = స్నేహం

2) అభినందించు = పొగడు

3) ఆనందం = సంతోషం

4) మమత = అభిమానం

ఆ) వ్యతిరేక పదాలను తెలుసుకుందాం

1) బొమ్మ × బొరుసు

2) ఆట × పాట

3) రాజు × రాణి

ఇ) జతపరచండి

1). బ్యాటు, బంతి – బాలికల ఆటలు

2). వామనగుంటలు, తొక్కుడు బిళ్ళ – పాటల ఆట

3). బొంగరాలు, పతంగులు – క్రికెట్ ఆట

4). బస్సు, రైలు – వాహనాల ఆట

5). అంత్యాక్షరి – బాలుర ఆటలు

4th Telugu Reader Combined Book.indd 113 7/15/2019 8:32:04 PM

IV కింది పదాలను చదవండి - సొంత మాటల్లో రాయండి



1). అష్టాచమ్మా ----------

2). పరుగుపందెం ----------

3). దాగుడుమూతలు ----------

4). సమభావం ----------

5). అభినందనం ----------

6). కుస్తీలాట ----------

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. పిల్లలు ఆడే కొన్ని గ్రామీణ ఆటలను పేర్కొనండి.

జ: ----------

2. పిల్లలు ఏ విధమైన చెలిమిని కోరుకుంటారు?

జ: ----------

3. స్వేచ్ఛను ఇస్తే దేనిని చుట్టి రాగలమని పిల్లల అభిప్రాయం?

జ: ----------

VI భాషను గురించి తెలుసుకుందాం.



అ) కింది పదాలను పరిశీలించండి. నామవాచక పదాలకు సరిపోయే సర్వనామ పదాలను గుర్తించండి. జతపరచండి.

4th Telugu Reader Combined Book.indd 114 7/15/2019 8:32:04 PM

గోపాల్	అవి
సుల్తానా	అది
కాకి	వారు
నక్క, కుక్క, తాబేలు	ఆమె
రవి, రహీం, సునీల్	అతడు

ఆ) కింది పట్టికలోని పదాలు చదవండి. ఖాళీలలో సరిపోయే చోట రాయండి.

అది	ఈయన	వారు	అతడు	ఆమె	అవి	ఆయన

1. సుమిత్ర వంట బాగా చేస్తుంది. ---------- పాటలు కూడా బాగా పాడుతుంది.
2. పోతన భాగవతం రాశాడు. ---------- సహజ పండితుడు.
3. సింహం గర్జిస్తుంది. ---------- అడవిలో ఉంటుంది.

VII ప్రణాళికా పని:



అ) వేలిముద్రలతో బొమ్మలు వేసి ఆల్బం తయారుచేయండి.

ఆ) మీ స్నేహితులు ఆటలపోటీలో గెలిస్తే వాళ్ళను ఎలా అభినందిస్తారు? ఓడిపోతే ఏం చెబుతారు?

VIII నేనివి చేయగలనా?

1. గేయాన్ని రాగంతో పాడగలను. (ఔను/కాదు).
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. సొంతమాటల్లో చెప్పగలను. (ఔను/ కాదు)
3. ఇష్టమైన ఆటలను గురించి రాయగలను. (ఔను/ కాదు)
4. కాగితాలతో బొమ్మలు వేయగలను. వేలిముద్రలతో బొమ్మలు గీయగలను. (ఔను/ కాదు)

4th Telugu Reader Combined Book.indd 115 7/15/2019 8:32:04 PM

22 మాటల ప్రయాణం

చిత్రం చూడండి – ఆలోచించండి – మాట్లాడండి



1. చిత్రం చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.
2. చిత్రంలోని పక్షి కాళ్ళతో ఏం పట్టుకుంది? అందులో ఏముంటుందని మీరు ఊహిస్తున్నారు?
3. పక్షి దాన్ని తీసుకొని ఏం చేస్తుంది? ఎక్కడికి వెళుతుందని మీరు అనుకుంటున్నారు?

4th Telugu Reader Combined Book.indd 116 7/15/2019 8:32:06 PM



మనల్ని ఎవరైనా ఏదైనా విషయాన్ని పక్క వీధిలో వాళ్ళకు చెప్పిరమ్మంటే వెంటనే వెళ్ళి చెప్పివస్తాం. ఇలా మన మాటలు ఎదుటివాళ్ళకు తెలుస్తాయి. చాలా దూరంగా ఉన్న మనవాళ్ళకు మన మాటలు ఎలా చేరుతాయో ఈ పాఠం ద్వారా తెలుసుకుంటారు.

"ట్రింగ్ ... ట్రింగ్ .. " అని సైకిల్ గంట మోగింది. ఆ వెంటనే "పోస్ట్" అని అరుపు వినిపించింది. డేవిడ్ తలుపు తీసి పోస్ట్‌మ్యాన్ ఇచ్చిన ఉత్తరాన్ని తీసుకున్నాడు. "నాన్నగారూ! మనకు ఉత్తరం వచ్చింది" అంటూ పిలిచాడు డేవిడ్. "అలాగా! ఇంతకూ ఆ ఉత్తరం మనదేనా చూడు" అన్నాడు వాళ్ళ నాన్న రాబర్ట్. డేవిడ్ ఉత్తరం మీద గల చిరునామా చూసి "మనదే నాన్నగారూ!" అన్నాడు. "ఎవరు రాశారు?" అడిగాడు నాన్న. వెంటనే ఉత్తరం వెనుక ఎడమ వైపు కింది భాగంలో ఉన్న చిరునామా చూసి ఆనందంగా "మేరీ అక్కయ్య రాసింది నాన్నా!" అన్నాడు డేవిడ్. మేరీ పేరు విని అమ్మ హాల్లోకి వచ్చింది.

"అక్కయ్య, ఏం రాసిందో చదువు. అక్కడ కాలేజీలో ఎలా ఉందో ఏమో!" ఆత్రంగా అడిగింది అమ్మ లీనా. డేవిడ్ చదివి వినిపించాడు. ఉత్తరాన్ని ధారాళంగా చదివి కూతురు విశేషాలు చెప్పిన తన కొడుకును చూసి తల్లి లీనా మురిసిపోయింది.

"నాన్నగారూ! అక్కయ్య ఉత్తరం రాసింది కదా! మనం కూడా బదులు రాయాలా?" అని డేవిడ్

4th Telugu Reader Combined Book.indd 117 7/15/2019 8:32:07 PM

అడిగాడు.

"తప్పకుండా రాయాలి. వెళ్ళి నా టేబుల్ డెస్క్‌లో ఉన్న పోస్టుకార్డు, పెన్ను తీసుకురా" అన్నాడు. డేవిడ్ వెంటనే తెచ్చి ఇచ్చాడు.

"నా చేతికిచ్చావేంటి? నువ్వే రాయాలి" అన్నాడు నాన్న. "నేనా! .... ఉత్తరం ఎలా రాయాలో నాకు తెలియదు" అన్నాడు డేవిడ్.

"తెలియదంటే ఎలా! అక్కయ్య రాసిన ఉత్తరం చూడు. ముందు వైపు కుడిభాగంలో ఏమి రాసింది?" అన్నాడు నాన్న.

డేవిడ్ చూసి, "ఆ అర్థమయింది. ముందుగా తేదీ, దాని కింద మన ఊరు పేరు రాయాలి" అన్నాడు.



"తరువాత చూడు! అక్కయ్య, పూజ్యులైన అమ్మానాన్నలకు అని రాసింది కదా! మేము పెద్దవాళ్ళం కాబట్టి అలా రాసింది. ఐతే పెద్దవాళ్ళం రాసేటప్పుడు ప్రియమైన మేరీకి లేదా చిరంజీవి మేరీకి అని సంబోధిస్తూ రాయాలి. తరువాత మన క్షేమ సమాచారాలు తెలుపుతూ, అక్కయ్య క్షేమ సమాచారాలు అడగాలి. రాయాలనుకున్న విషయం మధ్యలో రాయాలి. చివరిలో ఉత్తరం వెనుక భాగంలో ఎడమ వైపు మన పేరు, చిరునామా రాయాలి. కుడివైపు అక్కయ్య పేరు, చిరునామా రాయాలి."

4th Telugu Reader Combined Book.indd 118 7/15/2019 8:32:07 PM

తేది : 10.07.2019

చెన్నై

ప్రియమైన మేరీకి,

అమ్మానాన్నా, ఆశీర్వదిస్తూ రాస్తున్నది, మేము క్షేమం. నువ్వు క్షేమమని తలుస్తాం.

నువ్వు బాగా చదువుతున్నట్లు తెలిసి సంతోషించాం. నీ ఆరోగ్యం జాగ్రత్త. సెలవుల్లో ఇక్కడ జరిగే జాతరకు నువ్వు మీ స్నేహితురాళ్ళను తప్పకుండా తీసుకురా. జాతరతోపాటు మన ఊరి చుట్టు ప్రక్కల ఉన్న తోటలను చూపిద్దాం. ఇక్కడి నుంచి కైలాసకోన జలపాతం వెళ్ళి చూసి వద్దాం. తమ్ముడు బాగా చదువుతున్నాడు. వ్యవసాయం పనులు బాగానే జరుగుతున్నాయి.

ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో బాగా చదవాలని అందరూ అంటున్నారు. తప్పని సరిగా అన్నీ అర్థమయ్యేలా చదువుకోవాలి. అవసరమైతే మీ అధ్యాపకులను అడిగి తెలుసుకో. మీ మిత్రులందరినీ అడిగినట్లు చెప్పు.

నీ ప్రియమైన

అమ్మానాన్న.



"సరే నాన్నా! నాకు పూర్తిగా అర్థమయింది. మీరు రాసినట్లుగా నేను రాసి మీకు చూపిస్తాను. మీరు ఏమి రాయాలో చెప్పండి చాలు" అన్నాడు డేవిడ్. రాబర్టే డేవిడ్‌కు ఏమి రాయాలో చెప్పాడు.

4th Telugu Reader Combined Book.indd 119 7/15/2019 8:32:07 PM

డేవిడ్ ఉత్తరం రాసి నాన్నకు చూపించాడు. "వెరీగుడ్! బాగా రాశావు" అని మెచ్చుకున్నాడు నాన్న. "వెళ్ళి ఉత్తరాన్ని మన పోస్టాఫీసు ముందున్న పోస్ట్‌బాక్స్‌లో వేసిరా!" అన్నాడు. "సరే నాన్నా!" అని పరుగున వెళ్ళాడు డేవిడ్.

ఉత్తరం పోస్టుబాక్సులో వేసిన తరువాత డేవిడ్‌కు పోస్టాఫీసులో ఏం జరుగుతుంది? ఉత్తరాలు ఎలా చేరుతాయి? అని తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది. వెంటనే అక్కడే ఉన్న పోస్ట్‌మ్యాన్‌ను కలిసి నమస్కరించాడు. ఆయన పేరు ఇక్బాల్. "పోస్టుబాక్సులో నేను వేసిన ఉత్తరం మా అక్కయ్యకు ఎలా చేరుతుంది"? అని ఆయన్ని అడిగాడు. డేవిడ్ అడిగిన విధానం పోస్టుమ్యాన్‌కు ముచ్చట కలిగింది.

"పోస్ట్‌కార్డు మీద మీ అక్కయ్య చిరునామా, పిన్‌కోడ్ రాశావా?" అని పోస్టుమ్యాన్ అడిగాడు.



"ఆ రాశామండి. అయినా పిన్‌కోడ్ ఎందుకు రాయాలి?" అని డేవిడ్ అడిగాడు.

"మంచి ప్రశ్న, పిన్ (PIN) అంటే "పోస్టల్ ఇండెక్స్ నంబరు". ఆ అంకెల సంఖ్యలో ఎడమ నుండి కుడికి మొదటి అంకె రాష్ట్రాన్ని, రెండో – మూడో అంకెలు జిల్లాను, చివరి మూడంకెలు తపాలా కార్యాలయాన్ని సూచిస్తాయి. పిన్‌కోడ్ ఆధారంగా మా దగ్గరకు వచ్చిన ఉత్తరాలను ప్రాంతాలవారీగా విభజించి మూటలు కట్టి బస్సులు, రైళ్ళు, ఓడలు, విమానాల ద్వారా ఆయా ప్రాంతాలకు పంపిస్తాం. అలా చేరిన ఉత్తరాలను పోస్ట్‌మ్యాన్‌ల ద్వారా వారి వారి చిరునామాలకు చేరవేస్తాం. మీ అక్కయ్యకు రాసిన ఉత్తరం కూడా అలాగే చేరుతుంది. పిన్‌కోడ్ వేయడం వల్ల ఉత్తరాలు ఖచ్చితంగా చేరవలసినవారికి చేరుతాయి.

"పూర్వం ఇన్ని ప్రయాణసాధనాలు లేవు కదా! ఉత్తరాలు ఎలా పంపేవారు?"

"పూర్వం ఉత్తరాలను పావురాల ద్వారా, దూతల ద్వారా, రౌతుల ద్వారా పంపేవారు."

"పోస్టాఫీసుల నుండి కేవలం ఉత్తరాలే పంపుతారా?" అని డేవిడ్ అడిగాడు.

"ఉత్తరాలే కాదు మనిఆర్డర్‌లు, రిజిష్టర్ పోస్టులు, స్పీడ్ పోస్టులు, పార్సిళ్ళు, ఎస్సెమ్మెస్‌లు, గ్రీటింగ్ కార్డులు కూడా పంపవచ్చు. కానీ ఇప్పుడు ఉత్తరాలు రాసేవారి సంఖ్య బాగా తగ్గిపోయింది" అన్నాడు.

4th Telugu Reader Combined Book.indd 120 7/15/2019 8:32:08 PM

"ఎందుకు తగ్గింది"

"ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్ల ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ రావడం వల్ల, కంప్యూటర్ పరిజ్ఞానం పెరగడం వల్ల పంపించాల్సిన సమాచారాన్ని SMS , ఎస్సెమ్మెస్‌లు –యిళ్ళ (e-Mail) ద్వారా రెప్పపాటు కాలంలో ఎదుటివారికి చేరవేస్తున్నారు.

"మరి అలాగైతే పోస్టాఫీసులకు ప్రాధాన్యం తగ్గిపోతుంది కదా!"

"అంతమాత్రాన పోస్టల్ వ్యవస్థ ప్రాధాన్యం ఏమీ తగ్గలేదు. ఎన్ని సాంకేతిక సాధనాలు వచ్చినా వాటిని తపాలా వ్యవస్థ కూడా సమర్థంగా వినియోగించుకుంటోంది. టెలిగ్రాంలతో పాటు ఇ.ఎం.ఎస్. (EMS) వంటి వాటిని ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ దరఖాస్తుల కాలం వచ్చినా సరే పోటీ పరీక్షల దరఖాస్తులను పంపించడం ఇప్పటికీ మా ద్వారానే జరుగుతుంది.

ఇలా ప్రారంభంలో కేవలం ఉత్తరాల బట్వాడాకే పరిమితమైన తపాలా వ్యవస్థ ఆధునికమైన పోకడలను ఆకళింపు చేసుకొని, అదనపు హంగులతో, సౌకర్యాలతో ప్రజలకు మరింత చేరువుగా తన స్థానాన్ని, తన ప్రత్యేకతను నిలుపుకుంటోంది.

"మన తపాలా వ్యవస్థ చాలా పెద్దదట కదా! నిజమేనా?"

"నిజమే! మన తపాలా వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్దది. దాదాపు లక్షాయాభైవేల పై చిలుకు పోస్టాఫీసులతో సేవలందిస్తోంది. అంతేకాదు ఇది చాలా చవకైనది కూడా. కేవలం యాభైపైసల కార్డుతో దేశంలో ఎక్కడికైనా సమాచారం పంపించవచ్చు. కవర్ల బరువును బట్టి స్టాంపులు అతికిస్తే చాలు."

"పోస్టాఫీసులు ఇంకా ఏం సేవలు అందిస్తున్నాయి?"

"సేవింగ్ అకౌంట్లు, రికరింగ్ డిపాజిట్లు, ఫిక్సెడ్ డిపాజిట్లు, సంచయిక నిధుల ద్వారా డబ్బు పొదుపు చేసుకోవచ్చు. జీవితభీమా పాలసీలను పొందే సౌకర్యం కూడా ఉంది.

దేశ సరిహద్దులో దేశరక్షణలో ఉండే జవాన్లు పంపే మనీఆర్డర్లు, ఉత్తరాలను వారిళ్ళకు వెళ్ళి ఇచ్చినప్పుడు వారి ముఖంలో కనిపించే ఆనందం చూస్తే మా అలసట అంతా మాయం అవుతుంది. కొందరికి బహుమతులు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ నియామక పత్రాలు వస్తాయి. అలాంటప్పుడు వారు మమ్మల్ని కూడా కుటుంబ సభ్యులుగా భావించి మిఠాయిలు పంచుతారు. ఇంతకన్నా సంతోషం మాకేం ఉంటుంది.

"మీకు ధన్యవాదాలు! ఎన్నో విషయాలు చెప్పారు. మీరు సమాజానికి చేస్తున్న సేవలు గురించి ఇప్పుడే నా స్నేహితుడు రోహిత్‌కు ఉత్తరం రాస్తాను."

అని చెప్పి డేవిడ్ ఇంటికి వెళ్ళి తపాలా వ్యవస్థ సేవలను వివరిస్తూ రోహిత్‌కు ఉత్తరం రాశాడు.

4th Telugu Reader Combined Book.indd 121 7/15/2019 8:32:08 PM



అభ్యాస వేదిక

I వినండి- ఆలోచించి చెప్పండి



అ) తపాలా కార్యాలయం ద్వారా మనం ఎలాంటి సేవలు పొందుతున్నామో చెప్పండి.

ఆ) సమాచారం ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతానికి ఎన్ని రకాలుగా చేరవేయవచ్చు?

ఇ) ఉత్తరాలు రాసేవారి సంఖ్య బాగా తగ్గడానికి కారణాలు చెప్పండి.

II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



అ) పోస్టుమ్యాన్‌ను డేవిడ్ అడిగిన ప్రశ్నలు, ఆయన చెప్పిన జవాబులు రాయండి. ఆ వాక్యాలు లేదా పేరా ఎదురుగా డేవిడ్, పోస్ట్‌మ్యాన్ల పేర్లు రాయండి.

ఆ) కింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా సరిచేసి, సరియైన వాక్యాలు రాయండి.

1. పిన్‌కోడ్‌లో మొదటి అంకె దేశాన్ని సూచిస్తుంది.

2. భారతదేశంలో వెయ్యి పోస్టాఫీసులున్నాయి.

3. దూరప్రాంతాలకు వెళ్ళే ఉత్తరాలను సైకిళ్ళ మీద పంపుతారు.

4. పూర్వం ఉత్తరాలను రైళ్ళు, విమానాలు, ఓడలు, బస్సుల ద్వారా పంపేవారు.

5. పోస్టాఫీసు ద్వారా ఈమెయిల్, ఎస్ఎంఎస్‌లు పంపవచ్చు.

6. పోస్టాఫీసు ద్వారా ఎక్కువ సమాచారం పంపాలంటే పోస్టుకార్డులో రాయాలి.

4th Telugu Reader Combined Book.indd 122 7/15/2019 8:32:08 PM

III పదజాలం

అ) కింది పదాలకు అర్థాలను తెలుసుకుందాం

1. ఉత్తరం = జాబు
2. ఆనందం = సంతోషం
3. రౌతు = గుర్రపు స్వారీ చేయువారు
4. దరఖాస్తు = విన్నపం

ఆ) కింది పదాలకు వ్యతిరేక పదాలను తెలుసుకుందాం

1. సంతోషం × దుఃఖం
2. పెద్దది × చిన్నది
3. చేరువ × దూరం
4. సౌకర్యం × అసౌకర్యం
5. ప్రాచీనం × ఆధునికం

IV కింది పదాలను చదవండి - సొంత మాటల్లో రాయండి

1. ఉత్తరం ----------
2. సెల్‌ఫోన్ ----------
3. కంప్యూటర్ ----------
4. వార్తాపత్రిక ----------
5. పుస్తకాలు ----------

4th Telugu Reader Combined Book.indd 123 7/15/2019 8:32:08 PM

V పాఠం చదవండి కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. పిన్‌కోడ్ అంటే ఏమిటి? పిన్‌కోడ్‌లో అంకెలు వేటిని గురించి తెలుపుతాయి?

జ: _____

2. ఉత్తరం రాసేటప్పుడు పెద్దవారిని ఎలా సంబోధిస్తారు?

జ: _____

3. పొదుపు చేయడానికి పోస్టాఫీసులో గల సౌకర్యాలు ఏమిటి?

జ: _____

4. పోస్ట్‌మ్యాన్‌లు ఏ ఏ సందర్భాలలో శ్రమ, అలసట మరచిపోయి ఆనందం పొందుతారు.

జ: _____

5. నాన్న మేరీకి రాసిన ఉత్తరంలో ఏమి రాశాడు?

జ: _____

VI భాషను గురించి తెలుసుకుందాం.



అ) కింది పేరా చదవండి. గీతగీసిన పదాలలో ఏవి ఏకవచనాలో, ఏవి బహువచనాలో గుర్తించి రాయండి.

ఒక అడవిలో కొన్ని జంతువులు ఆశ్చర్యకరంగా ప్రవర్తించేవట. ఆ అడవిలో నీళ్ళు తాగడానికి నాలుగు రకాల అడవి జంతువులు వేళ తప్పకుండా వస్తూ ఉండేవి. లేళ్ళు మూడేసి రోజులకొకసారి, చమరీమృగాలు ఐదేసి రోజులకొకసారి మధ్యాహ్నం నడినెత్తిన సూర్యుడున్నప్పుడు ఆ సరస్సుకు వచ్చేవి. ఖడ్గమృగాలు ఏడేసి రోజులకొకసారి, ఏనుగులు తొమ్మిదేసి రోజులకొకసారి అదే వేళకు వచ్చేవి. అవి అన్నీ కలసి ఒకచోట గుమిగూడి భయంలేకుండా నీళ్ళు తాగుతూ ఉంటే, ఏనుగులు తొండాలతో నీళ్ళుపీల్చి సరదాకి ఇతర జంతువుల మీద చిమ్ముతూ ఉంటే ఆ దృశ్యం చూడ ముచ్చటగా ఉండేది.

4th Telugu Reader Combined Book.indd 124 7/15/2019 8:32:09 PM

VII ప్రణాళికా పని:

మీ బంధువుల పేర్లు, వాళ్ళ చిరునామాలు సేకరించండి. పట్టికను తయారుచేయండి. ప్రదర్శించండి.



VIII నేనివి చేయగలనా?

1. తపాలా కార్యాలయం ద్వారా మనం పొందే సేవల గురించి చెప్పగలను. ఔను / కాదు
2. పాఠాన్ని ధారాళంగా చదవగలను. ప్రశ్నలకు జవాబులు రాయగలను. ఔను / కాదు.
3. తపాలా వ్యవస్థను గురించి, మనం పొందే సేవల గురించి సొంతమాటల్లో రాయగలను. ఔను /కాదు.
4. పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులకు ఉత్తరం రాయగలను. ఔను / కాదు.

తెలుసుకుందాం



భారతదేశంలో తపాలాకార్యాలయం 1774లో కలకత్తాలో బ్రిటీషువారు ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగిన మన తపాలా వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్దదిగా విస్తరించింది. ప్రస్తుతం మనదేశంలో 1,54,866 తపాలా కార్యాలయాలు పనిచేస్తున్నాయి.



4th Telugu Reader Combined Book.indd 125 7/15/2019 8:32:09 PM

23 బాల తిమ్మరుసు



తెలివితేటలకు పెద్దవాళ్ళు, చిన్నవాళ్ళు అనే తేడాలేదు. చిన్న పిల్లలు తమ మేధాశక్తితో పెద్దవాళ్ళను ఆశ్చర్యపరిచే ప్రతిభను ప్రదర్శిస్తుంటారు. ఇలా ఒక బాలుడు తన తెలివితేటలతో ఎంత గొప్ప పదవి పొందాడో ఈ కథను చదివి తెలుసుకొంటారు.

ఒకరోజు గురువుగారి దగ్గరకు ఇద్దరు రాజభటులు వచ్చారు. వారి చేతిలో ఒకరాతి పలక ఉంది. ఆ పలక మీద ఒక గీత ఉంది. రాజ భటులు గురువుగారికి పలకను చూపించి



"ఆర్యా! మేం విజయనగర సామ్రాజ్యాధీసులైన శ్రీశ్రీశ్రీ వీరసింహరాయల వారి సేవకులం. మహారాజుగారి ఆజ్ఞానుసారం మహామంత్రి పదవికి తగిన బుద్ధిమంతుడూ, సమర్థుడూ అయిన వ్యక్తికోసం ఊరూరా తిరుగుతున్నాం. కాని, ఎక్కడా మాకు అటువంటి వ్యక్తి కనిపించలేదు. తమరిని కూడా దర్శించి పోదామని ఇలా వచ్చాం" అన్నారు.

అప్పుడు గురువుగారు "ఆశ్చర్యంగా ఉన్నదే! ఇంత వరకూ మీ ప్రయత్నం సఫలం కాలేదా? అయితే మహామంత్రి పదవికి అధిక వయస్సు, విశేషానుభవం వంటి నియమాలు ఏమైనా ఉన్నాయా! అని అడిగారు.

రాజభటులు "మహాశయా! మంత్రి కావడానికి వయస్సు, అనుభవం, అందంచందం, చదువూ సంధ్యలతో నిమిత్తం లేదు.

4th Telugu Reader Combined Book.indd 126 7/15/2019 8:32:11 PM

బుద్ధికుశలత ఉంటే చాలు. అందుకే మహారాజుగారు ఒక పరీక్ష పెట్టారు. ఇదిగో చూడండి. ఈ పలక మీద ఉన్న గీతను ఎవరైతే తాకకుండా, చెరపకుండా చిన్న గీతగా చేయగలరో వారిని వెంటనే వెంటపెట్టుకొని రమ్మని రాజాజ్ఞ" అని విన్నవించారు.

అందుకు గురువుగారు ఆశ్చర్యపోతూ "ఇది చాలా విచిత్రంగా ఉన్నదే! ఇదెలా సాధ్యం? ఉన్న గీతను తాకకుండా. చెరపకుండా చిన్నది చేయాలంటే ఏ మంత్రమో, తంత్రమో, మహేంద్రజాలమో కావాలి. అంతేకాని సామాన్యులకు వీలయ్యే విషయం కాదది" అని నీళ్ళునమిలారు.

ఆ సంభాషణ అంతా ఆసక్తిగా ఆలకిస్తున్న ఒక బాలుడు ఒక్కసారిగా లేచి నిలబడ్డాడు. "గురువర్యా! ఆ పలక ఇలా ఇవ్వండి ఒక్కమారు చూస్తాను" అన్నాడు. గురువుగారు చిరాకుపడుతూ "నీ కెందుకురా ఇది? కొమ్ములు తిరిగినవాళ్ళకే ఇది సాధ్యం కాలేదు. ఇక నీకేం తెలుస్తుంది? అయినా ఏం పోయిందిలే, చూడు" అంటూ పలకను అతని చేతికిచ్చాడు. పిల్లలంతా కళ్ళార్పకుండా ఆ బాలునివైపే చూస్తున్నారు.



బాలుడు పలకమీద ఉన్న గీతను పరీక్షగా చూశాడు. వెంటనే ఒక బలపం తీసుకొని ఆ గీత కింద మరొక పెద్ద గీత గీశాడు. దాన్ని చూపిస్తూ "చూశారా? గురువుగారూ! గీతను చెరపకుండా పెద్ద గీతను చిన్నదాన్ని చేశాను. నేను గీసిన ఆ పెద్ద గీతముందు ఇది చిన్నదేగా!" అన్నాడు ఆ బాలుడు. గురువుగారు శిష్యుడి మేధాశక్తికీ, కుశాగ్రబుద్ధికీ, సమయస్ఫూర్తికీ ఎంతో సంతోషించారు. రాజభటులు ఆ బాలమేధావిని గుర్రం మీద కూర్చుండబెట్టుకొని సగౌరవంగా రాజసభకు తీసుకువెళ్ళారు.

విజయనగర సార్వభౌముడైన వీరనరసింహరాయలు కొలువు తీరి ఉన్నారు. రాజ భటులు ఆ బాలుని

4th Telugu Reader Combined Book.indd 127 7/15/2019 8:32:12 PM

ప్రభువుకు చూపించి "మహారాజా! తమరు పెట్టిన పరీక్షలో నెగ్గినవాడు ఈ బాలుడే" అని పలకను అందించారు.

మహారాజు ఆశ్చర్యంతో "ఈ ముక్కుపచ్చలారని ముద్దుబాలుడు ఎంత ప్రతిభావంతుడు! నాకు ఇటువంటి బుద్ధిమంతుడే మహామంత్రిగా కావాలి" అని మనసారా కోరుకున్నాడు. అనంతరం ఆయన ఆ బాలున్ని చూస్తూ "నీ ప్రతిభ అనన్య సామాన్యం. ఇదిగో ఈ బంగారు ఉంగరాన్ని ఈ ఉన్నత రత్నపీఠం మీద పెడుతున్నాను. నీవు నిలబడిన చోటు నుండి ఇక్కడిదాకా ఉన్న పట్టు తివాచీపై పాదం పెట్టకుండా వచ్చి ఉంగరం తీసుకోవాలి. బయలుదేరిన చోటుకి తిరిగి వెళ్ళాలి. అలా చేయగలిగితే సువర్ణాంగుళీయకమే మీకు అధికార చిహ్నంగా భాసిస్తుంది." అని పలికాడు.

ఆ బాలుడు చిరునవ్వుతో "చిత్తం ప్రభూ! అలాగే ప్రయత్నిస్తాను," అంటూ అంత పెద్ద తివాచీపై నడవకుండా ఎలా వెళ్ళాలా అని ఒక్కక్షణం ఆలోచించాడు. సభ్యులందరూ కుతూహలంగా ఆ బాలుడినే తిలకిస్తున్నారు. ఆ బాలుడు వెంటనే పట్టు తివాచీని పట్టుకొని నెమ్మదిగా చుట్టుకుంటూ ముందుకు నడచి వెళ్ళాడు. రత్నపీఠం మీద తళతళా మెరిసిపోతున్న బంగారు ఉంగరాన్ని అందుకున్నాడు. తిరిగి తివాచీని విప్పి పరుచుకుంటూ యథాస్థానానికి వచ్చాడు. సభాసదులందరూ ఆ బాలుని ధీయుక్తికీ, సమయస్ఫూర్తికీ జేజేలు పలుకుతూ కరతాళ ధ్వనులు చేశారు. ఆ బాలమేధావే తిమ్మరుసు. తిమ్మరుసు వినయపూర్వకంగా వీరనరసింహరాయల వైపు చూశాడు. మహారాజు మహానందంతో అతన్ని ఆలింగనం చేసుకొని అమాత్యపీఠాన్ని అలంకరింపజేశాడు. "మహామేధానిధీ ఈ క్షణం నుంచి విజయనగర సామ్రాజ్యానికి మహామాత్యులు మీరే. అన్ని విషయాలలో మాకు మార్గదర్శకులై, అమాత్యలోకానికి ఆదర్శప్రాయులై వర్ధిల్లండి" అన్నాడు. వెంటనే గుబాళిస్తున్న గులాబీల దండను తిమ్మరుసు మెడలో వేశాడు. వీరనరసింహరాయలు "మహామంత్రి తిమ్మరుసుకు జై" అన్న పదాలతో మహాసభ మారుమ్రోగింది.



అభ్యాస వేదిక

V కింది ప్రశ్నలకు జవాబులను రాయండి.



1. రాజభటులు గురువుగారితో ఏమని చెప్పారు?

జ: _____

4th Telugu Reader Combined Book.indd 128 7/15/2019 8:32:12 PM

2. మహారాజు పెట్టిన పరీక్షలో తిమ్మరుసు ఎలా నెగ్గాడు?

జ: _____

3. ఉంగరం పరీక్షలో తిమ్మరుసు నెగ్గిన తరువాత మహారాజు తిమ్మరుసును ఉద్దేశించి ఏమన్నాడు?

జ: _____

తెలుసుకుందాం



ప్రపంచంలో అతి పెద్ద సామ్రాజ్యాలలో విజయనగర సామ్రాజ్యం ముఖ్యమయినది. ఈ సామ్రాజ్యాన్ని పాలించిన రాజులలో శ్రీకృష్ణదేవరాయలు గొప్ప చక్రవర్తి. ఈయన ఆస్థానంలో ఉన్న మంత్రి తిమ్మరుసును అప్పాజీ అని కూడా పిలుస్తారు. ఈయన చాలా తెలివైనవాడు. ఈయన సలహాలతో శ్రీకృష్ణదేవరాయలు దక్షిణ భారతదేశాన్ని పూర్తిగా జయించి కీర్తి గడించాడు. ఎన్నో దేవాలయాలు, చెరువులు త్రవ్వించాడు.



4th Telugu Reader Combined Book.indd 129 7/15/2019 8:32:12 PM

చదువు - ఆనందించు

24 వింతలోకం

అనగనగా ఒక రాజు. ఆ రాజుగారి రాజ్యంలో ఒక తోట ఉంది. ఆ తోటకు కాపలాదారు రామయ్య. అతని భార్య కాంతమ్మ. వాళ్ళు తోటలోనే కాపురం ఉండేవాళ్ళు.

ఒకరోజు ఉదయం రామయ్య తోటలో తిరుగుతున్నాడు. ఒక వైపున చెట్లు విరిగి ఉండటం గమనించాడు. రాజుగారికి ఇది తెలిస్తే శిక్ష తప్పదేమోనని భయపడ్డాడు. తోటంతా తిరిగాడు. కంచె అంతా బాగానే ఉంది. మరి జంతువులు లోపలికి ఎలా వచ్చాయో! రామయ్యకు అర్థం కాలేదు.

ఆ రోజు నుండి ప్రతిరాత్రీ రామయ్య మాటువేసి కాశాడు. పున్నమి రాత్రి కాపలా పిండి వచ్చింది. వెన్నెల ఆరబోసినట్లుంది. రామయ్య జాగ్రత్తగా చూస్తున్నాడు. ఇంతలో ఒక అద్భుతం జరిగింది. ఆకాశం నుంచి ఒక కాంతి నెమ్మదిగా తోటలోకి దిగింది. అది ఒక అందమైన రెక్కల ఏనుగు. అది మిలమిలా మెరుస్తున్నది. రామయ్య ఆశ్చర్యానికి అంతులేదు.

ఆ ఏనుగు తోటంతా తిరిగింది. తనకు ఇష్టమైన చెట్ల కొమ్మలను పట్టి విరిచింది. ఆకులన్నీ మేసింది. రామయ్య ఏనుగును నెమ్మదిగా వెంటాడాడు. ఉదయం కావస్తోంది. ఏనుగు ఒక్కసారిగా ఘీంకరించింది. వెంటనే పైకి ఎగిరింది.

4th Telugu Reader Combined Book.indd 130 7/15/2019 8:32:14 PM

రామయ్య గబుక్కున దాని తోక పట్టుకున్నాడు. ఆకాశంలోకి ఎగిరిపోయాడు. ఏనుగుతో పాటు ఓ వింతలోకానికి చేరాడు. జంతువులు ఆకాశంలో ఎగురుతున్నాయి. పక్షులు మాట్లాడుతున్నాయి. చేపలు నేల మీద తిరుగాడుతున్నాయి. పాములు తోకల మీద లేచి పడగలు విప్పి నాట్యం చేస్తున్నాయి. చెట్లు నడుస్తున్నాయి. గుట్టలు, కొండలు గాలిలో తేలుతున్నాయి. రామయ్యకు ఆకలయింది.

రామయ్య ఏది తలుచుకుంటే అది ప్రత్యక్షమవుతోంది. బూరెలు, గారెలు, లడ్లు, పరమాన్నం వంటివి కోరుకున్నాడు. కోరుకున్నది కోరిందే తడువుగా దగ్గరకు వచ్చింది. వాటిని తనివితీరా తిన్నాడు. బోలెడు బంగారం కావాలనుకున్నాడు. ఆశ్చర్యంగా వెంటనే బోలెడు బంగారం అతని దగ్గరికి వచ్చేసింది. రత్నరాశులు కావాలని కోరాడు. అవి కూడా వెంటనే వచ్చేశాయి. తనకు కావసలినవన్నీ మూట కట్టుకున్నాడు. మళ్ళీ నెల రోజులకు పున్నమి రోజు వచ్చింది. ఏనుగు తోక పట్టుకొని రామయ్య భూలోకం చేరాడు.

తాను చూసిన వింతలన్నీ రామయ్య ఊరంతా చెప్పాడు. వింత వస్తువులన్నీ చూపాడు. కొంతమంది ఇతని మాటలు నమ్మలేదు. వారందరినీ వింతలోకం తీసుకుపోతానన్నాడు. పున్నమిరోజు రాత్రి వారందరినీ తోటకు రమ్మన్నాడు.

పున్నమిరోజు రానే వచ్చింది. అందరూ చూస్తుండగా రెక్కల ఏనుగు తోటలో దిగింది. తనకు కావలసినంత మేత మేసింది. ఉదయం కాబోతుండగా ఘీంకరించి పైకి ఎగిరింది. రామయ్య దాని తోక పట్టుకున్నాడు. అతని కాలిని కాంతమ్మ, ఆమె కాలిని మరొకరు ..... ఇలా ఒకరి కాలు పట్టుకొని మరొకరు వేలాడుతూ అందరూ ఆకాశంలో ప్రయాణించారు.

చివరిలో పూర్ణమ్మ వేలాడుతున్నది. ఆమెకు ఒక సందేహం వచ్చింది. ఓపిక పట్టలేకపోయింది. "వింత లోకంలో గుమ్మడికాయలు ఎంత పెద్దవిగా ఉంటాయి?" అని తన పైనున్న వ్యక్తిని అడిగింది. అతను తన పైనున్న వారిని అడిగాడు. అలా ఒకరిని ఒకరు అడిగారు. అందరికంటే పైనున్న రామయ్య వరకు చేరింది. రామయ్య ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయాడు. గుమ్మడికాయలు ఇంత పెద్దగా ఉంటాయని చూపుతూ రెండు చేతులను పక్కలకు చాచాడు. తర్వాత ఏమైందో కథను ఊహించండి.

4th Telugu Reader Combined Book.indd 131 7/15/2019 8:32:15 PM

IV Standard

Telugu Reader

Academic Advisor

Dr. P. Kumar,
Joint Director (Syllabus)
SCERT, Chennai-6

Domain&Reviewer

Dr. T. Rajeswari,
H.O.D. of Telugu,
Bharathi Women's College
Chennai - 108

Co-ordinator

K. Chandrasekaran,
Lecturer, DIET, Chennai

Art and Design Team

Art Team

B. Ravikumar, Nalan Nancy Rajan,
R. Shalini, V.M. Frank Duff

Layout

Selvakumar Manickam
V. Sridhar
Sandiyagu Stephen
S. Porsellvan
R. Sagaya Arasu
Poornachandaran

In-House QC

Rajesh Thangappan
Prasanth C

Wrapper Design

Kathir Arumugam

Co-ordinator

Ramesh Munisamy

Authors

V.Revathibala, B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School, Chennai.

Dr. A.Venkatesulu, B.T.Asst.Telugu,
Govt. High School, Keechalam, Pallipat Taluk,
Thiruvallur Dist. 631208

P.Babu, B.T.Asst.Telugu,
S.K.D.T Higher Secondary School,
Villivakkam Chennai - 600 049

G.Poornima, B.T.Asst. Telugu,
K.T.C.T. Girls' Higher Secondary School,
Chennai.

M. Balaiah S.G Asst.
P.U.P School, Doddabeluru
Kelamangalam Block, Krishnagiri Dist

B.C.Subramanyam S.G Asst.
P.U.P School, Choodagondapally
Hosur, Krishnagiri Dist

K.Venkatesulu, B.T.Asst.,
P.U.M School, Ulibanda,
Thally Block, Krishnagiri Dist

This book has been printed on 80 GSM Elegant Maplitho paper. Printed by offset at:

4th Telugu Reader Combined Book.indd 132 7/15/2019 8:32:15 PM

Notes

4th Telugu Reader Combined Book.indd 133 7/15/2019 8:32:15 PM

Notes

4th Telugu Reader Combined Book.indd 134 7/15/2019 8:32:15 PM

Notes

4th Telugu Reader Combined Book.indd 135 7/15/2019 8:32:15 PM

Notes

4th Telugu Reader Combined Book.indd 136 7/15/2019 8:32:15 PM